2-6Pg1exHMNWJQE.qxd:2-6Pg1exHMNWJQE.qxd 01/01/01 9:47 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

fb.com/vaartha Digital

100 మంది మహిళల కిడ్నాప్, ఎగుమతి!
గాజాపై అర నిముషంలో 50 బాంబులు
9లో

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-6-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 121 పేజీలు: 12 వెల: 6.50

## పోలవరం-బనకచర్లతో రాయలసీమ సస్యశ్యామలం

### శరవేగంగా అమరావతి నిర్మాణం

### 2027కు పోలవరం ప్రాజెక్టు పూర్తి

### గృహనిర్మాణ మంత్రి పార్థసారథి



ఆదివారం నెల్లూరులో మీడియాతో మంత్రి పార్థసారథి

**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త :** విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్ర పథంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆదివారం యాదవ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి నెల్లూరుకు విచ్చేసిన మంత్రి పార్థసారథి పాత్రికేయులతో మాట్లాడారు. అన్నిరకాలుగా విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ సరికొత్త విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని, విజన్ 2047 ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచంలో ఉన్నతస్థానాల్లో నిలిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయన్నారు. విద్యార్థులు, యువత అందరూ 2047 విజన్ లక్ష్యాలను అందుకునేందుకు భాగస్వాములు కావాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7లక్షల కోట్లతో పెట్టుబడులు వచ్చాయని, పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటవుతున్నట్లు చెప్పారు. రాబోయే ఐదేళ్లలో సుమారు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రధాన లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి చెప్పారు. టెక్నాలజీపరంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న సిఎం, ఐటి, సాఫ్ట్‌వేర్ కంటే కూడా మెరుగైన ఫలితాలు అందిస్తున్న క్వాంటమ్‌వ్యాలీ టెక్నాలజీనికూడా దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ అడ్వాన్స్ టెక్నాలజీతో లక్షలాదిగా ఉద్యోగాలు వస్తాయని, ఆధునిక టెక్నాలజీ >>2

# భారీగా 'ఆరోగ్య' బదిలీలు

### వైద్యులు, పారామెడికల్, ఇతర విభాగాల ఉద్యోగుల బదిలీలపై ఉత్తర్వులు

### 19లోగా ప్రక్రియ పూర్తికి ఆదేశాలు

### ఒకేచోట ఐదేళ్లు పనిచేస్తే బదిలీ ఖాయం

### పరిపాలనా సిబ్బందికి మూడేళ్లు



**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్య శాఖలో వివిధ కేడర్లలో వైద్యులు, పారా మెడికల్,ఇతర విభాగాల ఉద్యోగుల బదిలీలపై ఉత్త ర్వులు వెలువడ్డాయి.బదిలీలు కోరుకునే వారు సంబంధిత పోస్టులో మే25నాటికి రెండేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలి. ఐదేళ్ళ నుండి పనిచేస్తున్న వైద్యులకు బదలీ తప్పనిసరి. ఎసిబి, విజిలెన్స్ కేసులు ఉంటే అప్రాధాన్య స్థానాల్లో పోస్టింగ్ ఇస్తారు. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పరిపాలనా కార్యాలయాల్లో పనిచేసే మినిస్టీరియల్ ఉద్యోగులకూ బదలీలు జరుగుతాయి. ఒకే చోట మూడేళ్ల నుండి ఐదేళ్ళ లోపు పనిచేస్తున్నట్లయితే వారిని స్థానికంగా ఉన్న మరో ఆఫీసుకు బదిలీ చేస్తారు. ఐదేళ్లు దాటితే పోస్టు స్థాయిని అనుసరించి వేరే ప్రాంతానికి బదలీ కావచ్చు. బదలీలు కోరుకునే వారు ఐదుఐచ్ఛికాలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. బదలీ ప్రక్రియ మే 31తో పూర్తి కావాల్సి ఉండగా ఉత్తర్వులు ఆలస్యమయ్యాయి. అందుకనుగుణంగా జూన్ 19 వరకు ఈ ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చింది. ఆ తర్వాతి రోజు నుండి బదిలీలపై నిషేధ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయి. ఆదివారం నుంచి బదలీ ప్రక్రియను ప్రారంభించారు. ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పలువురు అధికారులతో కీలక చర్చలు తరువాత బదలీ మార్గదర్శకాలు జారీ అయ్యాయి, మొదలైన వైద్య సిబ్బంది బదలీల ప్రక్రియ వైద్య,ఆరోగ్యశాఖలో 15,000 మందికి పైగా వైద్య సిబ్బంది బదలీ అయ్యే అవకాశం రెండేళ్ల తర్వాత జరుగుతున్న సాధారణ బదిలీలతో సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ నెలకుంది.

జిల్లా స్థాయి అధికారులు తీసుకునే బదిలీ నిర్ణయాలపై శాఖాధిపతులను మంత్రి బాధ్యులుగా చేసారు. వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ సాధారణ బదిలీల ప్రక్రియను ఆదివారం ప్రారంభించింది. బదిలీలవిషయంలో ఈశాఖకు సంబంధించి అనుసరించాల్సిన ప్రత్యేక విధివిధానాల్ని శనివారం(మే 31న) ప్రకటించడంతో ఈ ప్రక్రియ మొదలైంది. నేటినుంచి 20రోజుల్లో బదిలీలను పూర్తి చేయాల్సి ఉంటుంది. లక్షకు పైగా సిబ్బందికలిగిన ఈ మంత్రిత్వశాఖలో15,000 మందికి పైగా రెగ్యులర్ సిబ్బంది బదిలీ అయ్యేఅవకాశముందని ఉన్నతాధికారుల అంచనా. రెండేళ్ల తర్వాత వైద్యారోగ్య శాఖలో సాధారణ బదిలీలు చేపడుతున్నందున అన్నివర్గాల ఉద్యోగుల్లో ఆసక్తి, ఉత్కంఠ నెలకొంది.

**విస్తృత చర్చల అనంతరం ప్రత్యేక నిబంధనలు**

మే 15న ఆర్థిక శాఖ జారీ చేసిన సాధారణ బదిలీల మార్గదర్శకాలలో ప్రత్యేక అవసరాల దృష్ట్యా ఆయా మంత్రిత్వ శాఖలు కొన్ని ప్రత్యేక నియమాల్ని రూపొందించుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించి కొన్ని ప్రతిపాదనల్ని ముఖ్యమంత్రి ఆమోదం కోసం ప్రతిపాదించారు. తదనంతరం క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాలపై గత నెలాఖరులో చర్చించిన తరువాత నిన్న దాదాపు అర్ధరాత్రి సమయంలో బదలీ ఉత్తర్వులు విడుదల చేశారు. >>2



ఆదివారం పిఠాపురంలో రేషన్ సరకుల పంపిణీని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల

## ఎక్కడి నుంచైనా ఇక రేషన్

### దుకాణాల ద్వారా 1.46 కోట్ల కుటుంబాలకు అందజేత

### వృద్ధులకు, దివ్యాంగులకు ఇళ్లవద్దకే పంపిణీ

### రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 1, ప్రభాత వార్త:** ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.రాష్ట్రంలో 1.46 కోట్ల కుటుంబాలకు 29,761 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.లబ్ధిదారులు రైస్ కార్డు నమోదైన డీలర్ దగ్గరే కాకుండా... తమ నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు.ఇంటింటికీ రేషన్ పేరిట గత ప్రభుత్వం దాదాపు రూ.17 వందల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం చేస్తే... రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీతో దాదాపు రూ.385 కోట్ల ప్రజాధనం ఆదా అవుతుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పని చేయాలని ఆయన సూచించారు.ఆదివారం ఉదయం పిఠాపురం పట్టణంలోని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నూకాలమ్మ గుడి వీధిలో చౌకధరల దుకాణం వద్ద రేషన్ సరకుల పంపిణీని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో రేషన్ షాపులను పునః ప్రారంభించడం ఆనందంగా ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా 29,761 రేషన్ షాపులకు గానూ 24,795 షాపులు ఈ రోజు ఉదయం నుంచి సరుకుల పంపిణీని ప్రారంభించాయన్నారు.

**ఆదివారం కూడా సరుకుల పంపిణీ**

ప్రతి నెలా 1 నుంచి 15 తేదీ లోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయన్నారు. ఆ సమయంలో ఎప్పుడైనా లబ్ధిదారులు రేషన్ తీసుకునే వీలుంటుందన్నారు.గతంలో మాదిరి వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదు. వీలున్న సమయంలో రేషన్ దుకాణాల దగ్గరకు వెళ్లి సరకులు తెచ్చుకోవచ్చన్నారు. దివ్యాంగులకు, 65 ఏళ్లు నిండిన వృద్ధులకి ప్రతి నెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిచేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15.6 లక్షల మంది ఉన్నట్లు గుర్తించామని, వారికి రేషన్ అందించే బాధ్యత రేషన్ దుకాణదారులపై ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశామని, రేషన్ డెలివరీ అయిన వెంటనే అందులో ఫోటో అప్ లోడ్ చేసేలా డీలర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. తూనికలో వ్యత్యాసం ఉన్నా, సరుకులు లేవని తిప్పి పంపినా డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు ఈపోస్, వేయింగ్ మెషీన్ల పని తీరును ముందుగానే పరిశీలించుకోవాలన్నారు.సాంకేతిక సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయ మార్గాల్లో సరుకుల పంపిణీ చేయాలన్నారు. సరుకుల పంపిణీ సమాచార కోసం కొత్తగా ఒక యాప్‌ను డిజైన్ చేశామని, ఏరోజు ఎంత రేషన్ పంపిణీ చేశాం?, ఎంతమందికి అందించాం?, వంటి విషయాలు >>2



డిజిపిగా పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించిన హరీష్‌కుమార్ గుప్తా

## పూర్తిస్థాయి డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా బాధ్యతల స్వీకరణ

**విజయవాడ,జూన్ 1,ప్రభాతవార్త ప్రతినిధి:** చట్టాన్ని అతిక్రమించి విధులను నిర్వహించే దిశలో పోలీసు వ్యవస్థ ఉండదనే విషయం ప్రతి ఒక్కరు గ్రహించాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేసారు.ఒక నేరానికి ఎవ్వరు బాధ్యులైనా వారిని చట్ట ప్రకారం శిక్షించడానికి పోలీసులు వెనుకంజ వేయరన్నారు. పోలీసులను ఎవ్వరుప్రభావితం చేయరన్నారు.రాజ్యాంగం నిర్దేశించిన చట్ట నిబంధనలు పోలీసు త్రికరణశుద్ధిగా అమలు చేస్తోందన్నారు. మానవ హక్కులకు ఎన్నడు భంగం కలిగించదన్నారు. రాజధాని ప్రాంతంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీసు దళాధిపతి(డిజిపి)గా హరీష్ కుమార్ గుప్తా పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు అభినందించారు.1992 >>2



రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అందజేస్తున్న మంత్రి దుర్గేష్ తదితరులు

## తెలుగు జాతి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్

### నటుడు రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అందజేసిన మంత్రి

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త:** భారతీయ చిత్ర పరిశ్రమకు విశిష్ట సేవలు అందించిన మహా నటులు, తెలుగు జాతి స్ఫూర్తి, కీర్తి కీ.శే ఎన్టీఆర్ అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సామాజిక స్పృహతో ఆయన నిర్మించిన అనేక చిత్రాలు ప్రజల్లో జాగృతాన్ని నింపాయన్నారు.శ్రమ విలువ తెలిసినందునే ఆయన నటుడిగా.ప్రజానాయకుడిగా ఎదిగారన్నారు. దేశం అంతా ఎపి వైపు దృష్టి సారించే విధంగా ఆయన సంస్కరణలు.సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసారన్నారు. విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో గత రాత్రి బాగా పొద్దుపోయే వరకు ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహించిన "పద్మశ్రీ డా.ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ప్రఖ్యాత రచయిత, ఎక్స్ రే వ్యవస్థాపకుడు కొల్లూరి అధ్యక్షతన జరిగిన సభలో ఈ సందర్భంగా విలక్షణ నటుడు రాజేంద్ర ప్రసాద్‌తో సహా ప్రతిభావంతులైన 35 మంది కళాకారులకు ఎన్టీఆర్ స్మారక పురస్కారాలు ప్రదానం చేశారు. సినిమా రంగంలో ఆల్ రౌండర్‌గా పేరొంది నటకిరీటిగా ప్రేక్షకులచే మన్ననలు పొంది 48 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకున్న రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అవార్డు అందజేయడం గొప్ప విషయమన్నారు.ఈ సందర్భంగా పురస్కారాలు పొందిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కీ.శే ఎన్టీఆర్ కేవలం సినిమా రంగానికే పరిమితం అవకుండా ప్రజా జీవితం కోసం పాటుపడ్డ >>2



## రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడులు

### 40 విమానాలను ధ్వసంచేసిన ఉక్రెయిన్

### మాస్కో దాడులను విజయవంతంగా తిప్పికొట్టామన్న జెలెన్‌స్కీ

### నేడు ఇస్తాంబుల్‌లో శాంతి-చర్చలు

**మాస్కో, జూన్ 1:** రష్యాపై ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్‌దాడినిర్వహించింది. తూర్పు సైబీరియాలో ఆదివారం కేవలం మిలిటరీ బేస్‌పైనే ఫోకస్‌పెట్టి ఈ డ్రోన్‌దాడులుచేసింది. రష్యాలోని ఇర్కుట్స్క ప్రాంత గవర్నర్ ఈ దాడులను ధృవీకరించారు. శ్రీద్ని గ్రామంలో ఉన్న మిలిటరీ యూనిట్ లక్ష్యంగా దాడులుచేసిందని సైబీరియాలో ఈ తరహా దాడి మొదటిసారి జరిగిందన్నారు. సెక్యూరిటీసర్వీస్ ఆఫ్ ఉక్రెయిన్ భారీ ఎత్తున స్పెషల్ ఆపరేషన్‌చేపట్టిందని, 40 రష్యా విమానాలను ధ్వంసంచేసినట్లు ప్రకటించింది. రష్యా భూభాగంలోకి చొచ్చుకువెళ్లి మరీదాడులు చేసామని, ఏకకాలంలో ఎస్‌బియు రష్యా మిలిటరీ ఎయిర్ ఫీల్డ్‌లన్నింటిపైనా దాడులుచేసినట్లుతెలిపింది. వాటిలో >>2

## జెన్‌కోకు రూ.1973 కోట్లు నష్టం!

### సీలేరు పిఎస్‌పికి అటవీ అనుమతుల జాప్యం ఫలితం

### విద్యుత్ ఉత్పత్తికి నష్టం, ఐడిసి భారం

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి జెన్‌కోకు రూ.1973 కోట్లు నష్టం వచ్చినట్లు సంబంధిత శాఖా వర్గాల కీలక సమాచారం. ఎగువ సీలేరు పంప్ స్టోరేజి ప్రాజెక్ట్ (పిఎస్‌పి) పనులకు అటవీశాఖ అనుమతులు ఇబ్బందిగా మారుతున్నందున ఈ పరిస్థితి ఏర్పడిందంటున్నారు. దీంతో ప్రాజెక్ట్ పనుల్లో జాప్యం చేసుకోనుంది. ఫలితంగా నిర్మాణ సమయంలో వడ్డీ (ఇంట్రస్ట్ డ్యూరింగ్ కన్‌స్ట్రక్షన్-ఐడీసి),విద్యుత్ ఉత్పత్తి నష్టంకలిపి ఏడాదికి సుమారు రూ.1619 కోట్ల చొప్పున,ఇప్పటికే జాప్యం జరిగిన 15 నెలలకు రూ.1,973.75 కోట్లను జెన్‌కో నష్టపోవాల్సి వస్తుందని అధికారుల అంచనా.ఇంకా ఆలస్యమయ్యే కొద్దీ నష్టం పెరుగనుంది. రూ.12,264 కోట్లతో సీలేరులో 1350 మెగావాట్ల పిఎస్‌పి ప్రాజెక్ట్ ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వం నిర్ణయించింది. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి...నిరుడు ఫిబ్రవరిలో గుత్తేదారు సంస్థకు లెటర్ ఆఫ్ అవార్డ్(ఎల్‌వోఏ) ఇచ్చారు.

అప్పటి నుంచి 60 నెలల్లో ప్రాజెక్ట్ పనుల పూర్తి చేయాలి. అనుమతుల జాప్యంతో ఇప్పటికీ పనులు మొదలుపెట్టలేదు. దీంతో 2028 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చెయ్యడం సాధ్యమయ్యేలా లేదు. పిఎస్‌పి ప్రాజెక్ట్ ఏర్పాటుకు అనుమతులు రాకుండానే వైఎస్సార్సీ ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. సాధారణ ఎన్నికలకు ముందుకు హడావుడిగా గుత్తేదారును ఎంపిక చేసి,ఎల్‌వోఏ ఇచ్చింది. ఆ తర్వాత కేంద్రం కీలకమైన పర్యావరణ అనుమతులు మంజూరు చేసింది. అయితే స్టేజ్-1 అటవీ శాఖ అనమతులు వచ్చిన తర్వాతే పనులు మొదలుపెట్టాలని నిబంధన విధించింది. కేంద్ర అటవీశాఖతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నా ఆ అనుమతులు రాక ప్రాజెక్ట్ పనుల్లో ముందడుగు వేయలేదు.'1350 మెగావాట్ల ప్రాజెక్టు నుండి రోజుకు సుమారు కోటి (10 మిలియన్) యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి వస్తుందని అంచనా.ఆ విద్యుత్ యూనిట్ సగటు ధర రూ.4.30 చొప్పున భావిస్తే...రోజుకు రూ.43 కోట్లు ఉత్పత్తి నష్టాన్ని జెన్‌కో భరించాల్సి వస్తుంది.

ప్రాజెక్ట్ నుండి ఏడాదిలో 330 రోజుల పాటు ఉత్పత్తి వస్తుందని భావిస్తున్నారు.ప్రాజెక్ట్ నిర్మాణ వ్యవధి(ఐదేళ్ళ)లో రూ.వెయ్యి కోట్లు ఐడిసి భారం పడుతుందని అంచనా. అంటే ఏడాదికి సగటున రూ.200 కోట్ల అదనపు భారం.ఎల్‌వోఏ ఇచ్చి 15 నెలలు గడిచినా ప్రాజెక్ట్ పనులు మొదలే కాలేదు. ఆ మేరకు గుత్తేదారుకు గడువు పొడిగించాల్సి వస్తుంది. ఈ వ్యవధిలో ఉత్పత్తి, ఐడీసీ కలిపి రూ.1,973.75 కోట్లు జెన్‌కో నష్టపోక తప్పని పరిస్థితి. ఇప్పటికప్పుడు అటవీశాఖ అనుమతులు వచ్చినా...వర్షాకాలంలో ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో ప్రతికూల పరిస్థితుల వల్ల పనులు ప్రారంభించడం కష్టమేనని అధికారులు చెబుతున్నారు.

## ఎసిబి వలలో పోలీసు ఇన్‌స్పెక్టర్

### పాత కేసులో రూ 80వేలు లంచం డిమాండ్

### సహకరించిన హెడ్ కానిస్టేబుల్ కూడా అరెస్ట్

**కర్నూలు జూన్ 1 ప్రభాతవార్త :** బ్లాక్ మెయిలర్లను పట్టుకోవాల్సిన పోలీసులే... బ్లాక్ మెయిలర్లుగా మారి.. పాత విషయాలను అడ్డుపెట్టుకొని లంచం ఇవ్వాలంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో గత సంవత్సరంలో దాదాపుగా క్లోజ్ అయిన ఒక కేసును రీ ఓపన్ చేస్తానంటూ బెదిరించి లంచం అడిగారు. ఆ వ్యవహారంలో ఎసిబి అధికారులు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మధుసూదనగౌడ్, అతనికి సహకరించిన హెడ్ కానిస్టేబుల్ రవిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి అధికారులు చెప్పిన వివరాలు... బాధితుని కథనం మేరకు... వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు నగరంలోని షరీఫ్ నగర్ ప్రాంతానికి చెందిన బెస్త రఘు అతని సోదరుడు రవికుమార్‌లు 2024 సంవత్సరంలో ఇతరులతో గొడవపడ్డారు. ఆ గొడవలో ఇరు వర్గాలకు గాయాలయ్యాయి. దీంతో అప్పటి ఫోర్త్ టౌన్ ఇన్స్పెక్టర్ శంక రయ్య ఇరువురిపై కేసు కట్టారు. దీంతో ఆ కేసులో ఇద్దరు ఒక >>2



ఆదివారం చిత్తూరులో ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజా దండయాత్ర కార్యక్రమంలో సంతకాలు చేస్తున్న ప్రజలు


## ఆసుపత్రిపై ప్రజా దండయాత్ర

**చిత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త:** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందించడానికి ప్రారంభమైన ప్రజా దండయాత్ర కొనసాగుతున్నది. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో సంస్థకు ఇచ్చిన లీజు అగ్రిమెంట్‌ను సత్వరం రద్దు చేసి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని మళ్లీ ప్రభుత్వ నిర్వహణలో వుండేలా చేయాలనే డిమాండ్‌తో పోరాట కమిటీ కన్వీనర్ శోభారాణి, కో-ఆర్డినేటర్, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ పి.షణ్ముగం ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరు జానకారపల్లిలో ప్రజా దండయాత్ర కార్యక్రమంను నిర్వహించి ప్రజల నుండి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి సుమారు 2 వేల మందికి పైగా ప్రజలు హాజరై యాజమాన్యంకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు.

చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిపేలా చర్యలు తీసుకుని నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా వ్యతిరేక కమిటీ కో-ఆర్డినేటర్,టౌన్‌బ్యాంకు మాజీఛైర్మన్ పి.షణ్ముగం, కన్వీనర్ శోభారాణిలు మాట్లాడుతూ చిత్తూరు నగర పరిధిలో ఇప్పటి వరకు >>2

2-6pg2exHMNWJQE.qxd:2-6pg2exHMNWJQE.qxd 01/01/01 9:45 AM Page 1






ఆదివారం జమ్ము శివార్లలోని నగ్రోటాలో కాశ్మీరి పండిట్లకు భద్రతకోసం ఏర్పాటైన దళాలు

# బాధ్యతల స్వీకరణ

>> బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన హరీష్‌కుమార్ గుప్తా విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ పోస్టులో కొనసాగుతూ ఇన్‌ఛార్జి డిజిపిగా అదనపు భాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఆయనను ఇటీవల డిజిపిగా పూర్తి స్దాయి పదోన్నతి ప్రభుత్వం కల్పించింది. డిజిపి పదవీ భాధ్యతలు స్వీకరించిన హరీష్‌కుమార్ గుప్తా పదవీ విరమణ తేదీతో సంబంధం లేకుండా ఈ పదవిలో రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. గత నాలుగు నెలలుగా ఇన్‌ఛార్జ్ డిజిపిగా భాధ్యతలను నిర్వహిస్తున్న ఆయన పోలీసు శాఖలో తనదైన ముద్ర వేశారు.

ఈ ఏడాది జనవరిలో ద్వారకా తిరుమలరావు డిజిపిగా పదవీ విరమణ చేసిన తర్వాత మళ్లీ హరీష్‌కుమార్ గుప్తాకే ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇన్‌ఛార్జ్‌గా ప్రభుత్వం భాధ్యతలు అప్పగించింది. ఇప్పటి నుండి హరీష్‌కుమార్ గుప్తా పూర్తి స్థాయి డిజిపిగా వ్యవహరించనున్నారు డిజిపిగా భాధ్యతలు స్వీకరించిన హరీష్‌కుమార్ గుప్తాను పలువురు సీనియర్ పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టపరిధిలోనే తాము బాధ్యతలను స్వీకరిస్తామన్నారు.రాష్ట్రంలో నేరాలను అరికట్టడంతో పాటు,ఆయా నేరాల్లో నిందితులకు కచ్చితంగా శిక్షపడే విధంగా చేస్తామన్నారు.



అగర్తలాలో ఆదివారం కురిసిన భారీ వర్షాలకు యేరుల్లా మారిన రహదారులు

# భారీగా 'ఆరోగ్య' బదలీలు

>> **ఈ విడత బదలీల్లో ప్రత్యేకాంశాలు**

దీర్ఘ కాలంగా ఒకే చోట పనిచేస్తున్న పరిపాలనా సిబ్బంది పలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకే చోట మూడేళ్ల కంటే ఎక్కువకాలం పనిచేస్తున్న పాలనా సిబ్బందిని వేరే ప్రదేశాలకు బదిలీ చేయడం ఈవిడత నిబంధనల్లో ప్రధానాంశం. ఇలా చేయడం ఇదే మొదటిసారి. అదే విధంగా...ఒకే చోట మూడు నుండి తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్న గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధుల్ని అదేస్టేషన్లో వేరే కార్యాలయాలకుబదిలీ చేస్తారు. ఖాళీలు లేనిపక్షంలో ఇతర ప్రదేశాలకు మారుస్తారు. ఈబదలీల్లో వివిధ కారణాలతో వేరే పోస్టుల్లో(మిస్‌మ్యాచ్) పనిచేస్తున్న వారిని సరైన పదవుల్లో నియమించడానికి ప్రాధాన్యతనిస్తారు. ఒకే చోట ఐదేళ్లకుపైగా పనిచేస్తున్న ఇతర సిబ్బందిని తప్పనిసరిగా బదలీచేస్తారు. అడిషన్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ స్థాయి వైద్యుల్ని పరిపాలనా అవసరాలకనుగుణంగా మారుస్తారు.

**స్పష్టత కోసంస్పెషల్ మెమో**

స్పష్టత కోసం స్పెషల్ మెమో విడుదల చేసిన మార్గదర్శకాల్లో జిల్లా కేంద్రాల్లోని అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లలో పనిచేస్తున్న పాలనా సిబ్బందిని బదలీ చేయాలనే సాధారణ ప్రస్తావన ఉంది. ఈ ప్రతిపాదన దురుపయోగమయ్యే అవకాశముందని మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికొచ్చింది. ఈ నేపథ్యంలో పాలనా సిబ్బంది బదిలీ కోసం పరిగణలోకి తీసుకోవాల్సిన కార్యాలయాలు (అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లు), మరియు బదిలే చేయవలసిన పాలనా సిబ్బంది స్థాయి వివరాలపై స్పష్టతనివ్వాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ వివరణాత్మక మెమోని విడుదల చేస్తుంది.

**ఇటీవల జరిగిన బదలీలు**

2023 నుండి సాధారణ బదలీలపై నిషేధం అమలులో ఉంది. ఈ కారణంగా జూన్ 2024 నుండి వివిధ చోట్ల పనిచేస్తున్న దంపతుల్ని ఒక చోటకు చేర్చడం, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూసిబ్బంది పనిచేసే చోట సరైన చికిత్స అందుబాటులో లేనిపక్షంలో తగిన చికిత్స లభించే చోటకు మార్చేందుకు మాత్రమే వీలుగా ముఖ్యమంత్రి ఆమోదంతో బదిలీలు జరిగాయి. అదే స్ఫూర్తితో సాధారణ బదిలీలపై మే15న ఆర్థిక శాఖ నిషేధాన్ని ఎత్తివేసినప్పటి నుండి ఆరోగ్య మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ దాదాపు 30 బదిలీ అభ్యర్థనల్ని ఆమోదించారు. ఇవి మొత్తం చేపట్టనున్న బదిలీల్లో కేవలం 0.20 శాతం.

**ఆరోగ్య మంత్రి ఆమోదించిన కొన్ని బదలీల వివరాలు**

కడప జిల్లాలోని ఒక ప్రాథమిక చికిత్సా కేంద్రంలో పనిచేస్తూ మార్చ్ నెలలో వివాహమైన 12 రోజుల్లోనే భర్తను కోల్పోయిన ఒక డాక్టర్ ఈ క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబానికి దగ్గరగా ఉండేలా బదిలిచేయాలని చేసుకున్న విన్నపం, రాయ చోటిలో పనిచేస్తూ తీవ్ర కిడ్నీవ్యాధితో బాధపడుతూ డయాలసిస్ సదుపాయ మున్న చోటకు బదలీచేయాలన్న ఒక సీనియర్ అసిస్టెంట్ అభ్యర్థన, ముదిరిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ బదలీ కోసం చేసిన మరో డాక్టర్ విన్నపం, శ్రీకాకుళం జిల్లాలోని ఒక ప్రాథమిక చికిత్సా కేంద్రంలో డాక్టర్‌గా పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న భర్తకు దగ్గరగా ఉండేందుకు నెల్లూరు జిల్లాకు బదిలీ చేయాలన్న ఒక మహిళా డాక్టర్ వేడుకోలు.

# గ్రామీణ రహదారుల ప్రాజెక్టుకు ఎఐఐబి నిధులు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ రహదారుల ప్రాజెక్ట్ ఏషియన్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఎఐఐబి) వాటా నిధులు ముందుగా (అడ్వాన్స్ సిస్టం) ఇచ్చేలా ఒప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించింది. ఢిల్లీలో రెండు రోజుల క్రితం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో బ్యాంకు వాటా నిధులు గతంలోలా అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ఏఐబీ అంగీకరించింది. దీంతో వైఎస్సార్సీ ప్రభుత్వంలో పూర్తిగా పడకేసిన రహదారుల పనులు తిరిగి ప్రారంభించి పూర్తిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రహదారుల నిర్మాణం కోసం 2019లో ఎఐఐబి,అప్పటి టిడిపి ప్రభుత్వం సంయుక్తంగా రూ.4,500 కోట్ల అంచనాలతో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాయి. ఇందులో బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వం 70-30 నిష్పత్తిలో నిధులు సమకూర్చాలన్నది ఒప్పందం. తర్వాత వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకుండా ప్రాజెక్ట్‌ను భ్రష్టుపట్టించింది. బ్యాంకు అడ్వాన్స్‌గా ఇచ్చిన నిధులనూ ఇతర అవసరాలకు వాడేసుకుంది. దీంతో అడ్వాన్స్ విధానానికి బ్యాంకు స్వస్థి పలికింది. మొత్తంనిధులు ప్రభుత్వమే ఖర్చు చేసి లెక్క చూపాకే బ్యాంకు వాటా విడుదల చేయాలని నిర్ణయించింది. దీంతో రహదారుల పనులు పూర్తిగా పడకేశాయి. ఈలోగా ప్రాజెక్ట్ గడువు కూడ ముగిసింది.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఏఐబీ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిపై ఇప్పటికే ముగిసిన ప్రాజెక్ట్ గడువును 2028 ఫిబ్రవరి వరకు కేంద్రం పొడిగించింది. పెండింగ్ రహదారుల పనుల పూర్తికి ఈ ఏడాది రూ.700 కోట్లు అడ్వాన్స్‌గా ఇవ్వాలని బ్యాంకును రాష్ట్ర ప్రభుత్వం కోర నుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.300 కోట్లు సమకూర్చాలి. మొత్తం రూ.1000 కోట్లతో పెండింగ్ బిల్లులు చెల్లించి అసంపూర్తిగా నిల్చిపోయిన 600 రహదారులపనులు 2026 మార్చి లోగా పూర్తిచేయించా లని ప్రభుత్వం యోచిస్తోంది. వచ్చే ఏడాది మరో 600 పనులు చేపట్టాలని యోచిస్తోంది. దీనివ ల్ల గడువులోగా రోడ్లపనులు పూర్తి చేయచ్చని అధికారుల అంచనా.మొదలవ్వని 1,300పనులు 'ఉపాధి'లో పూర్తి చేయాలనుకుంటు న్నారు. గడువు లోగా పనులు పూర్తి చేసే ఉద్దేశ్యంతో ప్రాజెక్ట్ అంచనాలను కూటమి ప్రభుత్వం రూ.4,500 కోట్ల నుంచి రూ.3,500 కోట్లకు తగ్గించింది.ప్రాజెక్ట్‌లో ఇప్పటికీ మొదలవ్వని 1,200 రహదారుల పనులు తాత్కాలికంగా పక్కన పెట్టి అసంపూర్తిగా నిల్చినవి మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ఏఐబీ ప్రతినిధులు సమ్మతించారు. పక్కన పెట్టిన పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో దశల వారీగా పూర్తి చేస్తామని ఎఐఐబికి

# భారీగా పెరుగుతున్న కరోనా కేసులు

**న్యూఢిల్లీ, జూన్ 1 :** దేశంలో కొవిడ్ కేసులు క్రమంగా పుంజుకున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం దేశంలో 3,758 యాక్టివ్ కోవిడ్ కేసులు నమోద య్యాయి. గత వారంతో పోలిస్తే ఇవి దాదాపు 1,200 శాతం పెరగడం విశేషం. మే 22న 257 యాక్టివ్ కేసులు ఉండగా, మే 26 నాటికి అవి 1,010కి చేరాయి. కానీ ఇవి శనివారం అమాంతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఎక్కువగా ప్రభావితమైన రాష్ట్రాల్లో కేరళ ఉంది. ఇక్కడ కొవిడ్ కేసులు అత్యధికంగా ఉన్నాయి. రెండురోజులక్రితం 189 కొత్త కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 1400 యాక్టివ్ కేసులు ఉన్నాయి. మహారాష్ట్రలో 485, ఢిల్లీలో 436, గుజరాత్‌లో 320, కర్ణాటకలో 238, పశ్చిమ బెంగాల్‌లో 287, తమిళనాడులో 185, ఉత్తరప్రదేశ్‌లో 117 కేసులు ఉన్నాయి. రాజస్థాన్ (60), పుదుచ్చేరి (41), హర్యానా (26), ఆంధ్రప్రదేశ్ (17), మధ్యప్రదేశ్ (16) కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం దేశంలో 26 మరణాలు నమోదయ్యాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) ప్రకారం పశ్చిమ, దక్షిణ భారత దేశంలో నమూనాల జన్యు విశ్లేషణలో కొత్త వేరియంట్లైన ఒమిక్రాన్ ఉప వేరియంట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ వేరియంట్లు 2022లో భారతదేశంలో పెద్ద కరోనా వేవ్‌కు కారణమైన ఒమిక్రాన్ రకానికి చెందినవి. ఈ కొత్త వేరియంట్లలో ఎల్ఎఫ్.7,ఎక్స్ఎఫ్‌జి, జెఎన్.1,ఎన్‌బి.1.8.1 ఉన్నాయని ఐసిఎంఆర్ చీఫ్ డాక్టర్ రాజీవ్ బెహల్ తెలిపారు. వీటిలో మొదటి మూడు వేరియంట్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దక్షిణ భారతదేశం నుంచి మొదలై, పశ్చిమ భారతదేశం ద్వారా ఇప్పుడు ఉత్తర భారతదేశంలో కూడా కేసులు క్రమంగా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కేసులన్నీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడిఎస్‌పి) ద్వారా పర్యవేక్షించబడుతున్నాయి. డాక్టర్ బెహ్ల్ ప్రకారం, ప్రస్తుతం కరోనా సోకినవారిలో లక్షణాలు స్వల్పంగా ఉన్నాయన్నారు. కొత్త వేరియంట్లు వచ్చినప్పుడు అవి సహజంగా లేదా వ్యాక్సిన్ ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తిని దాటుతాయని, అయినప్పటికీ, ప్రస్తుతం ఆందోళన అవసరం లేదని డాక్టర్ బెహ్ల్ అంటున్నారు.

# రాయలసీమ సస్యశ్యామలం

>> కొత్తపుంతలు తొక్కుతుందన్నారు. అమరావతి రాజధానిని అత్యద్భుతంగా తీర్చిదిద్దే పనులు మొదలయ్యాయని, ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి నుంచి 2027 డిసెంబరులోగా పూర్తిచేసేలా పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించారని, 80వేల కోట్లతో పోలవరంబనకచర్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలవకుండా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు సిఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరుజిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు జాతీయరహదారులతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఎక్కడా లేనివిధంగా సమాజంలో పేదల అభివృద్ధికి సిఎం చంద్రబాబు చేపట్టిన పి 4 కార్యక్రమం ఒక విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలుకుతుందని మంత్రి చెప్పారు. సంపన్నవర్గాల వారు అట్టడుగున్న వున్న నిరుపేదలకు చేయూతనిచ్చి ఆ కుటుంబాలను పేదరికం నుంచి బయటపడేసే గొప్ప కార్యక్రమం పి 4 అని మంత్రి చెప్పారు. ఈ వినూత్న కార్యక్రమాలతో రాష్ట్ర జిడిపి కూడా బాగా పెరిగి అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని మంత్రి ఆకాంక్షించారు. ప్రతిపక్షాలు కూడా తాము చేసిన తప్పులను సరిదిద్దుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

**త్వరలోనే అర్హులైన జర్నలిస్టుందరికీ అక్రిడిటేషన్ కార్డులు**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందిస్తామని మంత్రి పార్థసారధి చెప్పారు. 2014లో సిఎం చంద్రబాబు హయంలో 21వేల అక్రిడిటేషన్ కార్డులు అందిస్తే, గత ప్రభుత్వం కేవలం 12 వేలు మాత్రమే ఇచ్చిందని మంత్రి చెప్పారు. అర్హులైన అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ప్రభుత్వం నియమించిందని, పూర్తిగా అధ్యాయనం చేసిన తరువాత ఈ క్యాబినేట్‌లో గానీ, వచ్చే క్యాబినేట్‌లోని చర్చించి వీలైనంత త్వరగా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో పోలీసు ఇన్‌స్పెక్టర్

>> నిర్ణయానికి వచ్చారు. దీంతో కేసు దాదాపుగా ముగిసిపోయిందని అప్పటి ఇన్స్పెక్టర్ శంకరయ్య రఘుకు తెలిపాడు. ఆ మేరకు వారు కేసు వ్యవహారం తెగిపోయిందని ప్రశాంతంగా ఉన్నారు. అయితే తాజాగా నెల రోజుల క్రితం కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి రఘుకు ఫోన్ చేశారు. 2024లో మీ పై ఉన్న కేసు ఇంకా పూర్తికాలేదు... ఆ కేసు విషయమై మాట్లాడాలని స్టేషన్‌కు రమ్మన్నారు. స్టేషన్‌కు వెళ్లిన రఘు అతని సోదరుడు రవిలను ఇన్స్పెక్టర్ మధుసూదన గౌడ్ బెదిరించారు. ఆ కేసు ఇంకా క్లోజ్ కాలేదు.. నేను అనుకుంటే ఆ కేసులో మీకు 20 ఏళ్ల శిక్ష వేస్తానని బెదిరించారు. అలా జరగకూడదు అంటే లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బెస్త రవి తెలిపారు. అయితే మొదట్లో రూ.10,000 లంచంగా ఇచ్చి తర్వాత చూస్తామంటూ బయటకు వచ్చారు. అయితే ఒప్పుకున్న మొత్తం కట్టాల్సిం దేనట్టు పోలీసులు బాధితులను వేధించసాగారు. దీంతో వారు ఎసిబి అధికారు లను ఆశ్రయించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎసిబి అధికారులు కేసు నమోదు చేశారు. అనంతరం సాక్ష్యాల కోసం లంచం మొత్తంపై ఫోర్త్ టౌన్ పోలీసులతో బేరసారాలు జరిపించారు. ఆ బేరసారాలలో పోలీసులు దయ తలచి పదివేలు తగ్గించారు. దీంతో 80 వేల రూపాయలు లంచంగా ఇవ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ మేరకు ఆదివారం లంచం ఇస్తానని బాధితుడు పోలీసులకు చెప్పారు. ఆ విషయాలను ఎసిబి అధికారులు సాక్ష్యాలుగా రికార్డు చేసుకున్నారు. అదే క్రమంలో ఎసిబి అధికారులు నిఘా పెట్టి లంచం ఇచ్చేం దుకు రంగంలోకి దిగారు. ఆ మేరకు హెడ్ కానిస్టేబుల్ రవి లంచం సొమ్ము తీసుకునేందుకు స్థానికంగా ఉన్న హోటల్‌కు రమ్మన్నాడు. అక్కడకు రాగానే బాధితుని నుంచి లంచంమొత్తం రూ. 80వేలు తీసుకున్నాడు. అప్పటికే కాపు గాసి ఉన్న ఎసిబి అధికారులు అతనిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అతని చేతులకు కెమికల్‌టెస్ట్ చేసి, నగదు సీజ్‌చేశారు. ఆమేరకు ఆకేసులో ఏ1 ముద్దాయిగా ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్‌ను, ఏ2 ముద్దాయిగా హెడ్ కానిస్టేబుల్ రవి నుచేర్చి లంచం తీసుకున్నట్లు కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారు.

# దండయాత్ర

>>నిర్వహించిన ప్రజా దండయాత్ర కార్యక్రమంలో 26 వేల మందికి పైగా ప్రజలు హాజరై అపోలో యాజమాన్యంకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి లీజును రద్దు చేయాలని మద్దతు పలికి సంతకాలు చేశారన్నారు. సంతకాలు చేయడానికి వచ్చిన ప్రజల్లో తాము వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పడిన కష్టాలను కమిటీ సభ్యులకు వివరించారు. ప్రజా దండయాత్ర కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛంధంగా హాజరై అపోలో సంస్థకు ఇచ్చినలీజును రద్దుచేయాలని స్పష్టంగా పేర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సైతం ముందుకు వచ్చి ఈ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

# నైజీరియాలో ఘోరప్రమాదం

## 21 మంది క్రీడాకారులు మృతి, 15 మందికి గాయాలు

**బగోటా, జూన్ 1:** నైజీరియాలో జరిగిన ఘోర ప్రమాదంలో 21 మంది క్రీడాకారులు, అధికారులు ప్రాణాలు కోల్పోయారు. ఒగున్ రాష్ట్రంలోని జాతీయ క్రీడలను ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కానో పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉనన దకాసోయే పట్టణంలో జరిగిందని పోలీసులు తెలిపారు. ఒగున్ రాష్ట్రరాజధాని అబే ఒకుటా నుంచి ప్రయాణిస్తున్న కోస్టల్‌బస్సు రాత్రంతా ప్రయాణించి ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఒక వంతెనపైనుంచి అదుపు తప్పి కిందపడిపోయింది. ఈ ఘటన సమయంలో బస్సులో మొత్తం 36 మంది ప్రయాణీకులు ఉన్నారు. వీరిలో 21 మంది ప్రాణాలుకోల్పోయారు. మిగిలిన 15 మంది తీవ్రగాయాల పాలయ్యారు. వారిని కురా జనరల్ ఆసుపత్రి, ముర్తాలా మహ్మద్ స్పెషలిస్ట్ ఆసుపత్రి, కానోలకు తరలించారు. మరణించినవారిలోయువ క్రీడాకారులు,సీనియర్ జర్నలిస్టులు, వైద్యసిబ్బంది, ప్రజాసంబంధాల అదికారి, క్రీడా నిర్వాహకులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 02-06-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
సప్తమి రా.8.40
మఖ రా.10.59
వర్జ్యం ఉ.7.40-9.24, 2) 3.09-4.41
దు.ము.12.33-1.25, 2)ము.3.09-4.41
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** అన్ని విషయాలలో మౌనంగా వుండటం అన్నివిధాల శ్రేయస్కరం. ప్రయాణాలు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలుపొందుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** తొందరపాటు మాటలతో సన్నిహితులను దూరం చేసుకుంటారు. వివాహ ప్రయత్నాలు సాగిస్తారు.

**కర్కాటకం:**కుటుంబ సమస్యలుతీరి ఊరటచెందుతారు. వృత్తి- వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** ఉద్యోగ సమస్యలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కన్య :** అనుకున్న పనులు నిదానంగా పూర్తిచేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా వుండవు.

**తుల :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు కొంతవరకు పరిష్కరించుకుంటారు

**ధనుస్సు:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడతాయి..

**మకరం:** రుణబాధలు ఎక్కువై చికాకులుపెడతాయి. ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం తగదు.

**కుంభం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన

- శ్రీమతి [illegible] శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎక్కడి నుంచైనా ఇక రేషన్

>> ఎప్పటికప్పుడు నమోదయ్యేలా చూస్తున్నామన్నారు.లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేలా రేషన్ షాపుల్లో వద్ద భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకొస్తామని , సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. లబ్ధిదారులకు ఏదైనా సమస్య తలెత్తితే సులువుగా ఫిర్యాదు చేసేలా షాపు వద్దే క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ మాఫియాకు చెక్ పెట్టామని,ఎక్కడికక్కడ మాఫియా కోరలు పీకేశామన్నారు.కాకినాడ, విశాఖ పోర్టుల నుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి కాకుండా పటిష్టభద్రత ఏర్పాటు చేశామన్నారు.రైస్ స్మగ్లింగ్ చేసిన వారిపై పిడి యాక్ట్ తీసుకొచ్చామని,కాకినాడ పోర్టు దగ్గర ఏర్పాటు చేసినట్లే, నెల్లూరు జిల్లా తడ వద్ద, కృష్ణపట్నం పోర్టు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఎక్కడా పక్కదారిపట్టకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**శ్రీ సకిలేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన**

అంతకుముందు పిఠాపురం పట్టణంలో సకిలేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు నాదెండ్ల మనోహర్ శంకుస్థాపన చేశారు.వేదపండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, సివిల్ సప్లైస్ శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో లైంగిక దాడులపట్ల హోంమంత్రి సీరియస్

**విజయవాడ,జూన్1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో లైంగిక దాడుల ఘటనలపట్ల హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో బాలికపై లైంగిక వేధింపుల ఘటనపై ఆమె స్పందించారు. ఎస్పితో శనివారం మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రిటైర్డు టీచర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీఇచ్చారు. చిత్తూరు జిల్లా, రేణిగుంట మండలం, చెంగా రెడ్డిలో జరిగిన దారుణంపై హోంమంత్రి సీరియస్‌అయ్యారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ ప్రసన్నకుమార్ అనే యువకుడిని వెంటనే పట్టుకుని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. బాలిక తల్లి ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు హోంమంత్రికి పోలీసులు వివరించారు. ఆడపిల్లల జోలికివస్తే వారికి అదే చివరిరోజు అవుతుందన్నారు. స్త్రీశక్తి యాప్‌ను ఆడపిల్లలు వినియోగించుకోవాలన్నారు.ఈ సేవలు వాట్సప్‌లోను ఉంటాయన్నారు.

# తెలుగు జాతి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్

>> మనిషి అని కీర్తించారు. తెలుగు చిత్రసీమలో కామెడీ హీరో అనే పదాన్ని తీసుకొచ్చిన వ్యక్తి రాజేంద్ర ప్రసాద్ అని, అతను సంపూర్ణనటుడని ప్రశంసించారు. ముత్యమంతా ముగ్గు, ఆ నలుగురు, ఆహనా పెళ్లంట, రాంబంటు, చెట్టుకింద ప్లీడర్ తదితర చిత్రాల్లో రాజేంద్రప్రసాద్ అద్భుతమైన పాత్రను పోషించారని గుర్తుచేశారు. మాజీ ప్రధాని పివి నర్సింహరావు సైతం తనకు ఇష్టమైన నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారంటే ఆయన నటనను ఎంత పొగిడినాతక్కువే అవుతుందన్నారు. ఎన్టీఆర్ స్మారక అవార్డును రాజేంద్ర ప్రసాద్‌కు ఇవ్వడం కళామతల్లికి అందిస్తున్న గౌరవంగా భావిస్తున్నామన్నారు. నిడదవోలు నియోజకవర్గానికి చెందిన సూర్యకాంతంకు ఎన్టీఆర్ స్మారక పురస్కారం లభించడంపై మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా ప్రశంసించి అభినందించారు. నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఇంట్లో జన్మించి,ఆయన మార్గదర్శనంలో ఆయన స్ఫూర్తితో తాను నటుడిగా ఎదిగానన్నారు. ఎపిలో ఎటువంటి హాస్యనటుడైన తనతో సరిపోరని.తన కన్నా ఏ మాత్రం గొప్పకాదని సంచలన వ్యాఖ్యలు చేసారు.

# ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడులు

>>ఒలేన్యా, బెలాయా ఎయిర్‌ఫీల్డ్‌బేస్‌లు కూడా ఉన్నాయి. ఈ దాడిలో టియు 95, టియు 22ఎం3 బాండర్లు ఎ-50 ఎయిర్‌క్రాఫ్ట్‌లను ధ్వంసంచేసినట్లు ప్రకటించింది. శతృదేశం బాంబర్లను ధ్వంసంచేసేందుకు మరిన్ని దాడులు తప్పవని ప్రకటించింది. ప్రస్తుత దాడిలో 40కిపైగా రష్యా యుద్ధవిమానాలు ధ్వంసం అయినట్లు ఎస్‌బియు వెల్లడించింది.ఒలెన్యా ఎయిర్‌బేస్‌నుంచి అణ్వాయుధాలు మోసుకెళ్లేవ ఇమానాలుకూడా ఉన్నాయి. అయితే పూర్తిస్పష్టత ధృవీకరణ రష్యావైపునుంచి రాలేదు. అదే నిజమైతే రష్యాపై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఇది కూడా ఒకటి అని రుజువవుతుంది. ఉక్రెయిన్‌డ్రోన్‌దాడులకు ముందు రష్యా ఎయిర్‌ఫోర్స్ అధిపతి మాట్లాడుతూ రష్యా ఏకకాలంలో 109 డ్రోన్లు, ఐదు క్షిపణులను ఉక్రెయిన్‌లోకి ప్రయోగించిందన్నారు. ఉక్రెయిన్‌రాజధాని క్యీవ్‌తోసహా పలు నగరాలపై ఈ డ్రోన్లదాడులుజరిగాయి. ఈ దాడిలోజైటోమిర్‌లో ముగ్గురుపిల్లలుసహా 13 మంది చనిపో యారు. డజన్లకొద్దీగాయపడ్డారు. క్యీవ్, ఖర్కివ్, మైకోలైవ్, టెర్నోపిల్, ఖ్మెల్నిట్స్కీలపై దాడులుజరిగాయి. సరకు రవాణా ట్రక్కులపై అమర్చిన మొబైల్ చెక్క షెడ్లలో డ్రోన్‌లను దాచిపెట్టి, నిర్ణీత సమయాల్లో ట్రక్కుల పైకప్పులను రిమోట్‌గా తెరిచి, డ్రోన్‌లను ప్రయోగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, రేపు ఇస్తాంబుల్‌లో ఇరు దేశాల మధ్య కీలక చర్చలు జరగాల్సి ఉంది.

# నామినేటెడ్ సభ్యులను ప్రభుత్వం తొలగించలేదు: హైకోర్టు

## వివిధ జిల్లాల డిఎల్‌డిఎ సభ్యుల తొలగింపు ఉత్తర్వుల కొట్టివేత

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్త ప్రతినిధి:** చట్టం,సొసైటీ బైలా నిబంధనలు అనుమతిస్తున్న సందర్భంలో మాత్రమే నామినేటెడ్ సభ్యులను పదవుల నుండి తొలగించేందుకు ప్రభుత్వానికి అధికారం ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. వారిని రాజీనామా చేయాలని కోరడం లేదా తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉండదని పేర్కొంది. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం (డిఎల్‌డిఎ) పాలకవర్గంలో నామినేటెడ్ సభ్యుల పదవీకాలం ముగియకముందే రాజీనామా చేయాలని కోరడం,పదవుల నుండి తొలగించడాన్ని ఆక్షేపించింది. సభ్యులను తొలగిస్తూ ప్రకాశం జిల్లా కలెక్టర్,విజయనగరం,చిత్తూరు,పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేసింది. రాజకీయ కారణాలతో నామినేటెడ్ సభ్యులుగా నియమితులైన వారిని పదవుల నుంచి తొలగించే విచక్షణాధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ప్రకాశం జిల్లా పశుగణాభివృద్ధి సంఘ (డిఎల్‌డిఎ) పాలకవర్గంలో ఉన్న తనను తొలగిస్తూ జిల్లా కలెక్టర్ గత ఏడాది జూన్ 15న ఉత్తర్వులిచ్చారని కోసూరి రాధ అనే మహిళ వ్యాజ్యం వేశారు. తన పదవీ కాలం 2028 సెప్టెంబరు వరకు ఉందన్నారు. ఇదే తరహాలో తమనూ రాజీనామా చేయాలంటూ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయనగరం జిల్లాకు చెందిన బంగారునాయుడు,చిత్తూరు జిల్లాకు చెందిన సంతోష్‌కుమార్, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన సుందరరావు వేర్వేరుగా వ్యాజ్యాలు వేశారు. భాధ్యతలు చేపట్టినప్పటి నునండి ఐదేళ్ళ వరకు తమకు సభ్యులుగా/చైర్మన్‌గా కొనసాగే హక్కుందన్నారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి,నామినేటెడ్ సభ్యులను నియమించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కాబట్టి తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని తేల్చిచెబుతూ వ్యాజ్యాలను కొట్టేశారు.

# రేషన్ దుకాణాల్లో సరకు పంపిణీ

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన మంత్రులు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీ ప్రారంభమైంది. 29,796 రేషన్ దుకాణాల్లో సరుకులు పంపిణీ చేస్తున్నారు.కూటమి ప్రభుత్వ నిర్ణయం మేరకు చౌకధరల దుకాణాల్లో వీటిని అందచేస్తున్నారు. దివ్యాంగులు,65 ఏళ్ల పైబడిన వృధ్ధులకు ఇంటి వద్దే పంపిణీ చేస్తున్నారు. పిఠాపురంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పంపిణీని ప్రారంభించారు. సత్యసాయి జిల్లా పెనకొండలో మంత్రి సవిత ప్రారంభించారు. వృద్దులు,దివ్యాంగుల ఇంటివద్దకే వెళ్లి ఆమె సరుకులు అంద చేశారు. కర్నూలులో మంత్రి టిజి భరత్,పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో మంత్రి సంధ్యారాణి రేషన్ పంపిణీని ప్రారంభించారు.దాదపు ప్రతి జిల్లాలో ఆయా ఇన్‌చార్జిమంత్రులు,నియోజకవర్గాల కేంద్రాల్లో, మండలాల్లో ఎంఎల్‌ఏలు రేషన్ పంపిణీ కేంద్రాలను పంపిణీ చేసారు.

2-6Pg3exHMNWJQER.qxd:2-6Pg3exHMNWJQER.qxd 01/01/01 9:19 AM Page 1



# శ్రీవారి అన్నప్రసాదం మెనూలో 'మామిడిజ్యూస్'

## సిఎం చంద్రబాబు ఆలోచన కార్యరూపం దిశగా అడుగులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులకు రుచిగాశుచిగా అన్నప్రసాదం వడ్డిస్తున్న మెనూలో అదనంగా మరో ద్రవపదార్థం చేర్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తారా?ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా సానుకూలంగా స్పందిస్తారా!అనేది ఇప్పుడు ఆయన సొంతజిల్లాలో భారీ సంఖ్యలో మామిడిపండ్ల రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే భక్తులకు తిరుమలలోని అన్నదానభవనంలో అన్నప్రసాదాలతోబాటు ఉల్లి,వెల్లుల్లిలేని మసాలవడ వడ్డిస్తున్న విషయం విదితమే. మరొకటి అదనంగా భక్తులకు మామిడిపండ్ల రసం కూడా అందించాలనేది చిత్తూరు,తిరుపతిజిల్లాలోని రైతుల కోరిక. మరీ ఇదీ నెరవేరేందుకు చిత్తూరుజిల్లాలోని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ కూడా గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో విజ్ఞప్తి చేశారు. తాజాగా సిఎం చంద్రబాబు ఇదే అంశంపై టిటిడి బోర్డు కూడా సానుకూలంగా ఆలోచన చేయాలని సూచించారు. ఇప్పటికే ఉమ్మడి చిత్తూరుజిల్లాలో మామిడిరైతులు పండించిన మామిడిపండ్లను ప్రాసెసింగ్‌చేసి రసం(జ్యూస్)గా ,గుజ్జుగా తయారు చేస్తున్నారు. అమెరికా దేశానికి కూడా గత ఏడాది వరకు మామిడిపండ్లను భారీగా ఎగుమతిచేశారు. దీంతో కొంతవరకు లాభాలు ఆర్జించిన రైతులకు ఈ ఏడాది అమెరికా దేశంలో ఎదురైన పన్నులభారంతో మన దేశంనుండి ముఖ్యంగా చిత్తూరుజిల్లాల రైతులు ఎగుమతి చేసిన మామిడిపండ్లను తిప్పిపంపారనే ఆవేదన రైతులు వ్యక్తం చేస్తున్నారు. అసలే గిట్టుబాటు దరలేక మామిడిపండించిన రైతులు అసహనంతో ఉంటే ఇప్పుడు వారిని ఆదుకుంటే తప్ప కొంతవరకు పండించిన పంటకు ఆదాయం లేదనేది సిఎం వరకు తీసుకెళ్ళారు. దీంతో చంద్రబాబుకూడా రైతుల కష్టాలు తెలిసిన నేతకావడంతో టిటిడిపైనే ఆధారపడటం తప్పని సరిగా మారింది. కలియుగప్రత్యక్షదైవం ఏడుకొం డల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరిలో సరాసరి 80వేలమంది వరకు భక్తులు దేవదేవుని దర్శనం చేసుకుంటున్నారు.కాగా సాధారణ రోజుల్లోనే తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదాలను 1.20లక్షల మంది భక్తులు స్వీకరిస్తున్నారనేది టిటిడి సమాచారం. వారాంతం, రద్దీపెరిగిన రోజుల్లో సరాసరి 1.50లక్షలమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఇలా వీరందరికీ టిటిడి మెనూలో మామిడిపండ్ల రసం అదనంగా చేర్చితే భక్తులు కూడా సంతోషం చెందుతారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చిత్తూరుజిల్లాలోనే మామిడి మార్కెట్లు, వ్యవసాయ మార్కెట్‌లు, మండీలు .ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీల్లో ప్రతి ఏడాది మార్చినెలనుండి మామిడికాయలను భారీగా రైతులు తరలిస్తారు. ఇక్కడ అన్ని రకాల మామిడికాయలు తోతాపురి,బేనీసా, మల్లిక, ఆల్ఫాన్సా, ధరకూడా అంతంతమాత్రంగానే ఉంది. కిలో 12రూపాయల నుండి 25రూపాయల వరకు ఉంటుంది.

ఉమ్మడిచిత్తూరుజిల్లాలో చిత్తూరు రూరల్, పూతలపట్టు, పాకాల, చంద్ర గిరి, జిడినెల్లూరు, పాలసముద్రం, పెనుమూరు. పుత్తూరు, నగరి, వడమాలపేట, పలమనేరు, కుప్పం ప్రాంతాల్లో విరివిగా మామిడితోటలు హెక్టార్లకొద్దీ విస్తరించాయి. ప్రతి ఏడాది ఐదు లక్షల మెట్రిక్ టన్నుల మామిడి దిగుబడి ఉం టుంది. రైతులుపండించిన పంటకు గిట్టుబాటు ధర ఉండటం లేదు. ఉద్యానవనశాఖ కూడా మామిడిరైతులను ప్రోత్సహించి పంటలను వేసేలా చూసింది. జిల్లాలో 31వరకు మామిడి ఫ్యాక్టరీలు ఉన్నాయి. మామిడిరైతులను ఆదుకునేందుకు టిటిడి సానుకూలంగా స్పందిస్తే తప్ప నష్టాలతో ఉన్న రైతులకు ఉపశమనం కలగదని జిల్లాలోని ప్రజాప్రతినిదులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరీ సిఎం ఆలోచనలో పూతలపట్టు ఎమ్మెల్యే విజ్ఞప్తి ఎంత వరకు సఫలీకృతమవుతుందనేది చూడాల్సిందే.

# నేటి నుంచి కదిరిదేవరపల్లి పాసింజర్ పునఃపారంభం

**గుంతకల్లు రైల్వే,జూన్ 1,ప్రభాతవార్త:** రైల్వే భద్రతా పనుల కారణంగా గుంతకల్లు-కదిరి దేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసిన రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 57405/06పాసింజర్ రైలు సర్వీసు లను ఈ నెల 2(నేటి) నుంచి పున:ప్రారం భిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి- కదిరిదేవంపల్లి వెళ్లే నెంబర్ 57405 పాసింజర్ నేటి నుండి ప్రతిరోజు ఉదయం గుంతకల్లు నుంచి 7.55/8.00గంటలకు బయలుదేరి బళ్లారి 9.48/50,రాయదుర్గం 11.03/05, కళ్యాణదుర్గం 11-45/46,కదిరిదేవరపల్లికి మధ్యాహ్నం 12-35గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 057406 పాసింజర్ నేటి నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం 2..45గంటలకు కదిరిదేవరపల్లి నుంచి బయలుదేరి కళ్యాణదుర్గం 3.05/06,రాయదుర్గం 3.45/50, బళ్లారి సాయంత్రం 5.13/15,గుంతకల్లు 6.20/30కి బయలుదేరి తిరుపతి వెళుతుంది. ఇదిలా ఉండగా తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య రాకపోకలలో ఎలాంటి మార్పు లేదు. ఈరైళ్లు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య బంటనహాళ్లు,శంకర గుమ్మనూరు,బేవినహాళ్లు, సాకిబండ,వీరాపూర్, హగరి,బళ్లారి, ఓబుళాపురం, సోమలాపురం,ఆవులదట్ల స్టేషన్లలో నిర్ణీత వేళల్లో నిలుస్తుంది.

# మేలో రూ.వందకోట్లు దాటిన శ్రీవారి హుండీ ఆదాయం




**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వేసవిసెలవుల్లో దేశవిదేశాల నుండి భారీగా భక్తులు తరలివస్తున్నారు. గత మేనెలకు సంబంధించి 31రోజులకు గాను 23,77,076మంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకున్నారు. కానుకల రూపంలో హుండీకి 106.20కోట్లు రూపాయలు ఆదాయం రాబడిలభించింది.ప్రతినెలా 110కోట్లు రూపాయల నుండి 120కోట్లు రూపాయల మధ్య ఉండే ఆదాయం మేనెలలో 106కోట్ల రూపాయలకే పరిమితమైంది. అయితే వరుసగా ఐదవనెలకూడా గత 31రోజుల హుండీ ఆదాయం వందకోట్లుదాటడం విశేషం. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకొన్న తరువాత కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం పరిపాటి. ఇందుకు నిదర్శనంగా గతనెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే మేనెల 26వతేదీ సోమవారం హుండీ ద్వారా 5.09కోట్లు రూపాయలు, 21వతేదీ 4.24కోట్లు రూపాయలు, 20న 4.07కోట్లు, మేనెల 3వతేదీన 4.12కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 3కోట్ల రూపాయల పైగానే రోజువారీగాఆదాయం చేకూరడంతో 31రోజులకు సంబంధించి 106.20కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. రానున్న రెండునెలలు కూడా కీలకమే. స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. ఇక మేనెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 23.77లక్షల మంది వరకు చేరింది. మే 31న అనూహ్యంగా 95,080 మంది భక్తులకు రికార్డుస్థాయిలో వెంకన్న దర్శనం చేయించారు. 25న 91,538మందికి, 24న 90,211మందికి, మేనెల 17న 87,347మంది, 18వతేదీ 84,571మంది,3న 84,113మంది, 4న 83,380మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేసుకునేలా టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు.

# వైఎస్సార్సీ వైఖరి మారే అవకాశం కన్పించడం లేదు: మంత్రి లోకేష్ ఆగ్రహం



**విజయవాడ,జూన్ 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎప్పటికి వైకాంగ్రెస్‌పార్టీ వైఖరి మారే అవకాశం కన్పించడం లేదని మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యాఖ్యానించారు.ప్రజల మధ్య సామరస్య వాతావరణాన్ని భంగపరిచి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో జగన్ వ్యవహరిస్తున్నారు.ఇబ్రహీంపట్నంలో వైకాపా కార్యకర్తల పైశాచికత్వంపైవ్యక్తం చేశారు. ప్రజలు తిరస్కరించినా వాళ్ళ తీరు మారట్లేదన్నారు. మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యానికి వచ్చి..వాళ్ళు చేసిన పిచ్చి చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట శుభకార్యానికి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు వీరంగం సృష్ఠి ంచారు. ఆ మార్గంలో వెళ్తున్న ఓ బాలుడి సైకిలు లాక్కుని దారుణంగా ప్రవర్తించారు. సైకిల్‌ను గాల్లో తిప్పి,నేలకేసి కొట్టి కాళ్ళతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందారు. ఓ పక్క ఆ పిల్లాడు ఏడుస్తున్నా పట్టించుకోకుండా దుశ్చర్యకు పాల్పడ్డారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన షేర్ చేశారు. 'అబ్బే...వాళ్ళేమీ మారలేదు.. మారరు కూడ.. ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో.. ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పనిచేస్తూనే ఉంటారు. అందుకే నాటికీ..నేటివకీ..ఎప్పటికీ అదో సైకో పార్టీ.. వాళ్ళకి సైకో నాయకుడు!ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ళ ఆలోచనలను,చిన్న పిల్లాడ చేతి నుండి సైకిలు లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను అని లోకేష్ పేర్కొన్నారు.

# శిథిలావస్థలో రైల్వే భవనాలు



## క్షణ క్షణం భయంతో రైల్వే కుటుంబాలు

**గుంతకల్లు రైల్వే,జూన్ 1,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని రైల్వే భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ఆయా కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది, రైల్వే క్వార్టర్స్ లలో నివసించే కుటుంబాలు క్షణ క్షణం భయం భయంతో బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. ఇటీవల కాలంలో గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో పైకప్పు పెచ్చులు విరిగిపడి ఓ బాలుడు మృతిచెందిన సంఘటన మరువకముందే గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్‌లో సీనియర్ డిఎంఇ అధికారి చాంబర్ బయట ఆఫీస్ అసిస్టెంట్ కూర్చొనే చోట పైకప్పు పెచ్చులు విరిగిపడిన సంఘటన చోటుచేసు కుంది. అదృష్టవశాత్తు భోజన విరామం కావడంతో ప్రమాదం తప్పింది. కేవలం ఈ రెండు సంఘటనలే కాకుండ వెలుగులోకి రాని సంఘటనలు ఎన్నోఎన్నెన్నో. ఈ పరిస్థితి అనేక రైల్వే కార్యాలయాల్లో, రైల్వే సిబ్బంది నివాసాల(రైల్వే క్వార్టర్స్)తో పాటు అనేక రైల్వే భవనాలులోను ఇదే నెలకొని ఉంది. ఆంగ్లేయుల కాలంలో భవనాలు పెంకులతో నిర్మించారు. వాటిలో లీకేజీలు, ఈ తరహా సమస్యలు వంటివి లేకపోయిన, కాలవ్యవధి దాటినందున రైల్వే యాజమాన్యం వాటిని కూల్చివేసి వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మిస్తుంది. అయితేఏ కొత్త భవనాలు నిర్మించిన కొన్నేళ్లకే మరమత్తులకు సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. డివిజనల్ కేంద్రంలో ప్రభాత్‌నగర్, వివి నగర్,హనుమాన్ నగర్,ట్విన్ లైన్,అరవింద్ నగర్‌లలో రైల్వే భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.

ఇక కాలనీలలో పరిశుభ్రత సరే సరి..వీటికి తోడు సిబ్బంది కొరత,కాలనీలలో రైల్వే భవనాల మరమత్తులను చేపట్టేందుకు ఇంజనీరింగ్, విద్యుత్,నీటి సరఫరా,కాలనీలలో పరిశుభ్రత పనులు చేపట్టేందుకు ఆయా విభా గాలలో రైల్వే సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. దీంతో సంబంధిత ఉన్నతాధికారులు తమ తమ విభాగాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన కార్మికులను ఎంపిక చేసుకొని, పనులు చేపట్టి ఎలాగోలా నెట్టుకొస్తున్నారు.

# అక్రమ పనిష్మెంట్లపై పరిశీలన: ఉన్నతాధికారుల హామీ

**విజయవాడ, జూన్ 2 ప్రభాతవార్త:** జిల్లాల్లో అధికారుల కక్ష సాధింపుతో ఏకపక్షంగా ఉద్యోగులకు ఇచ్చిన ఛార్జిషీట్లు,పనిష్మెంట్లను పరిశీలిస్తామని, ఇవి పునరావృతం కాకుండా చూస్తామని,ఆర్టీసి ఉన్నతాధికారులు హామినిచ్చినట్లు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన (ఎన్‌ఎంయూఏ) తెలిపింది. విజయవాడలో ఏన్‌ఎంయూఏ నేతలతో ఆర్టీసి ఈడీ(ఇంజనీరింగ్) చంగల్‌రెడ్డి,పలువురు ఉన్నతాధికారులు శనివారం చర్చలు జరిపారు. అన్ని గ్యారేజీల్లో ఉన్న ఖాళీలను ట్రేడ్ పరీక్షలు నిర్వహించి పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తామని,మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, బస్సుల బాడీ మార్పులను జోనల్ వర్క్‌షాపుల్లోనే చేస్తామని, అన్ని డిపోల్లో ఒకే రకమైన నిర్ధేశిత నిర్వహణ విధానం అమలు చేస్తామని హామీనిచ్చినట్లు సంఘ నేతలు తెలిపారు. గ్యారేజీ సిబ్బందికి కూడ ఏటా ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు వెల్లడించారు.ఈ చర్చల్లో ఎన్‌ఎంయూఏ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పీవీ రమణారెడ్డి, వై.శ్రీని వాసరావు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యానికే వాహనాల రద్దు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా పంపిణీ వ్యవస్థని నిర్వీర్యం చేయాలనే కుట్రలో భాగమే వాహనాల రద్దు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. వ్యూహాత్మక ప్రతి ప్రజా ప్రయోజన వ్యవస్థలను ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.ఆదివారం హనుమాన్ జంక్షన్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నేటి నుండి మూడు రోజులు జరిగే రాజకీయ శిక్షణా తరగతుల్లో పాల్గన్న శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ అవినీతి జరుగుతుంది అనే పేరుతో రేషన్ సరఫరా చేసే వాహనాలను రద్దు చేసి నగదు బదిలీ పథకాన్ని అమలు చేస్తామని చెప్పడం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడమే అని అన్నారు. బియ్యం ప్రజలు అమ్ముకుంటున్నారు కనుక పెద్ద అవినీతి జరుగుతుంది అని ప్రభుత్వం సాకులు చెబుతుంది అని అన్నారు. అవినీతి జరిగితే అవినీతిని అరికట్టడానికి అనేక మార్గాలు ఉన్నాయని దానికి ఉదాహరణ తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. ఆ ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ ద్వారా ప్రజలకు సరఫరా చేయడం ద్వారా అందరూ ఆ బియ్యాన్నే వినియోగించుకుంటున్నారని అనేది గమనించాలి అని అదే పద్ధతుల్లో మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని శ్రీనివాసరావు సూచించారు. నగదు బదిలీ అంటే ధరలు స్థిరంగా ఉండబోవని స్థిరత్వం లేని ధరల కారణంగా ప్రజలకు మరింత నష్టం జరుగుతుందని చెప్పారు. అనేక రకాల కుంటి సాకులు చెప్పి పౌర సరఫరా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుంది అని విమర్శించారు. ప్రభుత్వం చెప్పే సాకులు ఎలా ఉన్నాయంటే ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగలబెట్టుకున్న సామెతగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిపక్షాలతో, ప్రజలతో చర్చించి దానికి అనుగుణంగా దీని మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 11 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నారని, వీటిని పీపీపీ పద్ధతిలో నిర్వహిం చడానికి కార్పొరేట్లకు 33 సంవత్సరాలు లీజుకి ఇవ్వడం అంటేనే పేదలకు ఉన్నత చదువులు దూరంచేయడమేనని అన్నారు. పాడేరులో ప్రారంభం కాబోతున్న మెడి కల్ కళాశాలలో ప్రభుత్వమే బాధ్యత తీసుకుని అర్హత కలిగిన పేద విద్యార్థులకు ఉచితంగా సీట్లు ఇప్పించాలి అని ప్రభుత్వమే కళాశాలలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో తెలుగు మీడి యం అమలు జరిపి తెలుగులో పాఠాలు చెప్పా లని అంటే అది సాధ్యం కాదని చెప్పడం దుర్మా ర్గపు చర్య అని విమర్శించారు. ఈ విధానాల మీద మీరు పోరాటాలు చేస్తున్నారా? అని విలే కరులు శ్రీనివాసరావును అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ పోరాటం చేయాల్సింది తాము కాదని నష్టం జరిగే ప్రజలే పోరాటం చేస్తారని, దానికి తాము అండగా ఉంటామని దానిలో భాగంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ఇప్పటికే పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి వై నరసింహారావు, బాపులపాడు మండలపార్టీ కార్యదర్శి బేత శ్రీనివాసరావు,రాజనాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయలో ఆరో తరగతి ప్రవేశాల కోసం నోటిఫికేషన్

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్ష ద్వారా 653 నవోదయ విద్యాలయాల్లో సీట్లను భర్తీ చేయనున్నారు. దరఖాస్తు ఫీజు లేకుండా లేదా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. అర్హతలో భాగంగా విద్యార్థులు 2025-26 సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలని, వయస్సు మే 1, 2014 నుంచి ఏప్రిల్ 30, 2016 మధ్య ఉండాలని తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో 2025 డిసెంబర్ 13 న ఉదయం 11.30 గంటలకు, జమ్మూ కశ్మీర్ సహా పలు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో 2026 ఏప్రిల్ 11న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు అధికారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆలయంమీదుగా మళ్లీ విమానం



**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయంమీదుగా ఆదివారం ఉదయం ఓ విమానం ప్రయాణించింది. ఉదయం 9గంటల ప్రాంతంలో తక్కువ ఎత్తులో విమానం వెళ్ళడాన్ని భక్తులు ఆందోళన చెందారు. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా విమానాలు వెళ్ళడాన్ని తప్పుపడుతున్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా తిరుమలపై విమానాలు ప్రయాణించకుండా చూడాలని అటు భక్తులు ఇటు అర్చకులు కోరుతున్నారు. ఆదివారం ఉదయం తక్కువ ఎత్తులో విమానం వెళ్ళడాన్ని భక్తులు నిశితంగా గమనించారు. ఆలయం మీదూగా ప్రయాణించిన విమానం ఎక్కడ నుండి వచ్చింది, ఎక్కడకు వెళుతోంది అనే వివరాలు టిటిడి విజిలెన్స్ సేకరిస్తున్నారు.

## వెంకన్న దర్శనానికి 23గంటలు



**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపుదశకు చేరుకోవడం, వారాంతం సెలవులు కావడంతో సెలవుల్లో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు దేశం నలుమూలల నుండి తరలిరావడంతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడుకిలోమీటర్లు శిలాతోరణం వరకు చేరాయి.శ్రీవారి సాధారణ సర్వదర్శనానికి ఆదివారం ఉదయానికి (ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికి)23గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఏడు గంటలు సమయం కేటాయిస్తున్నారు. పెరిగిన విపరీత రద్దీతో తిరుమలలో టిటిడి అధి కారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 49వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇదిలా ఉండగా శనివారం ఒక్కరోజే రికార్డుస్థాయిలో 95,080మంది భక్తులకు శ్రీవారి దర్శనం చేయించారు. సామాన్యభక్తులకు సకాలంలో దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులను సమన్వయం చేసుకుని భక్తులకు అసౌకర్యం లేకుండా చూస్తున్నారు.

## ఉత్సవమూర్తుల పరిరక్షణకే 12 నుంచి జ్యేష్టాభిషేకాలు



**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడు రోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు ఈనెల 12వతేదీ గురువారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు 14వతేదీ శనివారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## శ్రీవారిమెట్టుమార్గంలో.. దారిమరల్చిన చిరుత



**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద నామంతో తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులను చిరుతపులి భయపెడుతోంది. గత వారం రోజుల్లో అలిపిరి కాలినడక మార్గంలో, మొదటిఘాట్‌లో వినాయకుడి గుడివద్ద భక్తుల కంటపడిన చిరుతను బంధించడానికి టిటిడి అధికారులు యాక్షన్ తీసుకుంటుండగా చిరుత దారిమరల్చి ఆదివారం ఉదయం ఏకంగా శ్రీవారిమెట్టుమార్గంలో నక్కిఉండటాన్ని భక్తులు కనుగొన్నారు. ఒంటరిచిరుతను బందించడానికి అలిపిరినడక మార్గంలో ట్రాఫ్‌కెమెరాలు, హైఫ్లాష్‌లైట్లు అధునాతన పరికరరాలు ఏర్పాటుచేసి నిఘా ఉంచారు. చిరుతలు అధిక వెలుతురుకు రాకపోగా ఏకంగా శ్రీవారిమెట్టు మార్గంవైపు సంచరిస్తోంది. మెట్టుమార్గంలో ఆదివారం ఉదయం కొందరు భక్తులు 350వ మెట్టుకు సమీపంలోని పొదల్లో ఉండటాన్ని గుర్తించి వెంటనే సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. భక్తులు తీసిన వీడియోలను టిటిడి వాట్సాప్‌కు పంపారు. భక్తులు భయంతో పరుగులుతీశారు. చిరుతను తరిమివేయడానికి అటవీశాఖ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. కాగా నాలుగురోజుల క్రిందట తిరుమల దిగువఘాట్‌లో (మొదటి)వినాయకుడి గుడి వద్ద రక్షణగోడపై కూర్చుని ఉండటం, వాహనాల రాకతో వెలుతురుఫోకస్‌కు గోడపై వెళ్ళడం జరిగింది. మొదటిఘాట్‌రోడ్డు దాటడాన్ని వాహనదారులు గమనించారు. తిరుమల కొండల్లో చిరుతల సంచారం మళ్ళీ భయం గొల్పిస్తోంది. వేసవిలో వర్షాభావ పరిస్థితులతో కుంటల్లో నీరులేక, ఆహారం దొరక్క జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. చిరుతపులి సంచారంతో భక్తులు భయపడుతున్నారు.



## సహస్ర శీర్షపురుషునికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని పంచబేరాలలో ఒకటైన భోగశ్రీనివాసమూర్తిని పల్లవరాణి సామవై ప్రతిష్టించిన రోజు గుర్తుగా ఆదివారం ఉదయం ఆలయంలో భోగశ్రీనివాసమూర్తికి ప్రత్యేక సహస్రకళశాభిషేకం నిర్వహించారు. ఆలయం లోపల గరుడాళ్వార్‌సన్నిధిలో శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి, భోగశ్రీనివాస మూర్తిని, విశ్వక్సేనులను కొలువుదీర్చారు. శ్రీనివాసమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో అబిముఖంగా కౌతుకమూర్తి భోగశ్రీనివాస మూర్తిని ,ఆయనకు అభిముఖంగా విశ్వక్సేనుల వారిని ఉంచారు. అనంతరం మూలమూర్తిని భోగశ్రీనివాసమూర్తికి కలుపుతూ దారంకట్టి అనుసంధానం చేశారు. భోగశ్రీనివాసమూర్తికి నిర్వహించే అభిషేకాది క్రతువులు మూలమూర్తికి నిర్వహించినట్లు అవుతుంది. అనంతరం వేదపండితులు వేదపారాయణం చేయగా, అర్చకులు ప్రత్యేక సహస్రకళశాభిషేకం ఏకాంతంగా వైభవంగా జరిపించారు. ఆర్జితసేవలన్నీ యధావిధిగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్‌దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ లోకనాథం, విఎస్‌ఒలు ఎన్టీవి రామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ ఏవిఎస్‌ఒ రాజశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

చాతుర్యం వల్ల కష్టాలను అధిగమించొచ్చు.
సోమరితనం కష్టాలను కొనితెస్తుంది.

-ఐ.జాన్సన్

# 'హార్వర్డ్'కి గ్రహణం!

ప్రపంచానికే మహోన్నత విద్యా వటవృక్షంగా పేరొందిన హార్వర్డ్ యూనివర్సిటీ మూలాలు ఒక్కసారిగా కూకటివేళ్లతో పీకేసేందుకు ప్రయత్నం జరుగుతోంది. 'అమెరికా ఫస్ట్' అన్నిటా అమెరికాయే, అమెరికన్లే ముందుండాలన్న సంకల్పంగొప్పదే. కానీ ఏదో కక్ష కట్టినట్లు, 'ట్రంప్' గురి చూసి కొట్టడాన్ని విద్యాలోకం హర్షించడం లేదు. ఒక సంస్థను నిలబెట్టడం ఎంతో కష్టం. కూల్చడం ఎంతో తేలిక అన్న అనుభవాలు ప్రపంచంలోనే ఎన్నిటినో చూస్తున్నాం. అందుకే ఇప్పుడు 'హార్వర్డ్' యూనివర్సిటీ విషయంలో జరుగుతున్న హానికర సందర్భాలు ఏవీ ప్రపంచ మేధావులకు రుచించడం లేదు.అసలిలా జరుగుతుందని ఎవరూ ఎప్పుడూ ఊహించరు. ఎవరికి ఎవరిపైనైనా, ఏసంస్థపైనైనా ఏ సందర్భంలోనైనా ఆగ్రహం కలుగవచ్చు. కాదనలేం. ఎంతో మంది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేశాధినేతలు విద్యాప్రముఖులు విద్యనభ్యసించిన హార్వర్డ్ విశ్వవిద్యాలయాన్ని కూల్చడమంటే క్షమించలేం. ఆ విద్యావ్యవస్థను నిర్మూలించడమే లక్ష్యంగా అమెరికా దేశాధినేత చేస్తున్న ప్రయత్నాలపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ట్రంప్ నిర్ణయంలో దుస్సాహసముంది. ప్రపంచదేశాల్లో ఏ దేశంపైనైనా ఈర్ష్యా ద్వేషాలను వెళ్లగక్కడం ఆయనకు తగునేమో! కానీ స్వదేశంలో అందనంత ఎత్తు ఎదిగిన విద్యా వృక్షాన్ని సైతం కూల్చాలనుకునే టెంపరి తనమేమిటో ఆయనకు కూడని పనిఅని సర్వే సర్వత్రా వినవస్తున్న మాట. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక 'జన్మభూమిపై చూపిన ప్రేమను ఎవరూ విమర్శించలేదు.కానీ నిర్ణయాలను జీర్ణించుకోలేకపోతున్నారు. తాజాగా ఆ 'వర్సిటీలో ప్రవేశాలపై ఆంక్షలు పెట్టారు. కానీ ఎందుకో మరో 30రోజులు గడువు ఇచ్చారు. తీరా ప్రవేశాలయ్యాక సదరు యూనివర్సిటీ డిగ్రీలు, పరిశోధనా పత్రాలు చెల్లవని ఆదేశం తరపున తీర్మానం చెబితే ఇంకేముంది. దేశ విదేశాల్లో అభాసుపాలయ్యేది అమెరికన్ హార్వర్డ్ యూనివర్సిటీయే. చదువుల్లో విద్యాసోపానాలుగా ఉండే విశ్వవిద్యాలయాల్లో రాజకీయ కలాపాలుండవని కానీ, ఔత్సాహిక విద్యార్థుల్లో సామాజిక స్పృహ ఉండదని కీర్తించలేము. అక్కడ కూడా ఓ చిన్న సైజు మానవాళి స్వరూప స్వభావాలు, వైషమ్యాలు ఉండనే ఉంటాయని చరిత్ర చెప్పేసత్యాలు. ఎన్నో కీలక ఉద్యమాలకు విశ్వవిద్యాలయాలు వేదికలైన సందర్భాలు, వాటిపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడమూ సర్వసామాన్యమే. గాజాలో జరుగుతున్న మారణహోమంపై అమెరికా ప్రభుత్వ పాత్రను నిలదీసే క్రమంలో ఆ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన సదస్సులు, నిరసనలు 'ట్రంప్'కు నచ్చనందునే హార్వర్డ్‌పై కన్నెరకు కారణమని బయటకు తెలుస్తున్న అంశం. 'హార్వర్డ్'ను లొంగదీసుకునేందుకు ఈ మధ్యనే కొన్ని నిధులను కూడా అమెరికా ప్రభుత్వంనిలిపివేసింది.

అంటే ఇవేవో ప్రచ్ఛన్న విషయాలేమీ కావు. హార్వర్డ్ వర్సిటీపై ట్రంప్ నేరుగానే యుద్ధం ప్రకటించారు. ఆ విజయంలో తాము విజయం సాధిస్తామనే ఆనందాన్ని వ్యక్తపరుస్తూ సామాజిక మధ్యమాల్లో అమెరికా అధ్యక్షుడి పోస్ట్ ఒకటివైరల్ అవుతోంది. 'యూదు వ్యతిరేక హార్వర్డ్‌కు ఇచ్చే గ్రాంట్లలో మూడు బిలియన్ డాలర్ల నిధులకు కోత విధించాలని అనుకుంటున్నట్లు ఆ పోస్టులో ఉంది. ఆ నిధులను ట్రేడ్‌స్కూళ్లకు మళ్లించే ఏర్పాటున్నట్లుఆయన వెల్లడించారు. విదేశీ విద్యార్థుల నుంచి ఫీజుల మూలకంగా సేకరించే మొత్తాలు విరాళాలు 'హార్వర్డ్'కు పెద్ద ఆదాయవనరు. ఆ యూనివర్సిటీ కేంద్రంగా రాడికల్ ఉద్యమాలు జరుగుతున్నాయని, అవే అమెరికాను బలహీనపరుస్తాయని సాకు చెప్పడాన్ని బట్టి ఓ ప్రఖ్యాత ఆంగ్ల రచయిత వాక్కు గుర్తుస్తోంది. 'పిచ్చికుక్కను చంపాలన్నా దానికి పిచ్చిదని పేరుపెట్టి చంపితేనే జనం హర్షిస్తారన్నది దాని సారాంశం. తాజాగా విశ్వవిద్యాలయాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థల జోక్యాన్ని హార్వర్డ్ యూనివర్సిటీ పాలకులు తిరస్కరించారు. అకడమిక్ స్వేచ్ఛకు ఇలాంటి నిర్ణయాలు ఆటంకాలని అటువైపు నుంచి జవాబురావడంతో ట్రంప్ ప్రభుత్వానికి మరీ మంటెక్కిపోయింది. కాగా ఈ ఒక్క యూనివర్సిటీ తప్ప మిగిలిన యూనివర్సిటీలన్నీ 'దర్యాప్తు' షరతులకు లొంగాయి.అందుచేత ఒకవేళట్రంప్ నిర్ణయాలపై హార్వర్డ్ చేయగలిగేది ఒంటరి పోరాటమే. పురాతన యూనివర్సిటీగా పొందిన అన్ని మినహాయింపులనూ రద్దు చేసే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉంది. దాదాపు ఆర్థిక దిగ్బంధనం చేసి పద్మవ్యూహం పన్నుతున్నట్లు అర్థమవుతోంది. ఇప్పుడు సదరు విశ్వవిద్యాలయాలో ఎంతమంది విదేశీ విద్యార్థులు ఉన్నారో వివరాలు అడిగింది. చైనా అధ్యక్షుడు జి-జిన్‌పింగ్ కుమార్తె జి. మింగ్జి తనఉనికి తెలియకుండా హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆమె ఇక్కడ చదువుకొనసాగిస్తున్నదీ లేనిదీ తేల్చేందుకే 'హార్వర్డ్'వారని విదేశీ విద్యార్థుల వివరాలు అడిగి ఉండొచ్చునని చర్చ జరుగుతోంది. చైనా వీసాలను రద్దు చేయడం వెనుక ట్రంప్ ఉద్దేశమేమిటో తెలియాల్సి ఉంది. దీని విషయమై హార్వర్డ్ పాలకుల వైఖరితెలిస్తే ట్రంప్ ఏమంటారో చూడాలి. ప్రస్తుతానికైతే హార్వర్డ్‌లో ప్రవేశాలు లేకుండా నిలువరించిన ఆదేశాలపై న్యాయస్థానం సస్పెండ్ చేసింది.ఈ వర్సిటీ యూదు విద్యార్థుల ప్రవేశానికి హార్వర్డ్ సానుకూలంగా లేదని హమాస్ అనుకూల సానుభూతిని ప్రోత్సహిస్తోందని, హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం నివేదికను సిద్ధం చేసింది. హార్వర్డ్ క్యాంపస్‌లో చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ కార్యకలాపాలకు సమన్వయం చేసుకుంటోందని హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టినోయెమ్ వివరిస్తున్నారు. హార్వర్డ్‌లో ఏడువేల మంది స్వదేశీ విదేశీ విద్యార్థుల భవితవ్యం ఏమిటో కాలమే చెబుతుంది.

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనబడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.



కె.స్టాన్‌స్లావిస్కి

# ప్రజావాక్కు



## బస్సులకు ఫిట్ నెస్ తప్పనిసరి

జూన్ రెండోవారం పాఠశాలలు తెరచుకోనున్నాయి. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఎంత ఖర్చుకైనా వెనకాడడం లేదు. మంచి విద్యాసంస్థ ఎంపికతో పాటు తమ పిల్లలసురక్షిత ప్రయాణం కోసం ప్రైవేట్ సంస్థల వ్యాన్లు, బస్సుల ఫిట్నెస్, అనుభవజ్ఞులైన డ్రైవర్లు, నిబంధనల మేరకు వాహనం ఉన్నదాలేదా కూడా తప్పక ఆరా తీయాలి.విద్యార్థులుకూర్చునేందుకు అనువైనసీట్లు, ప్రథమ చికిత్స పెట్టె, అత్యవసర ద్వారం,అద్దాలు, కిటికీలకు ఇనుప జాలీలు, పిల్లలు బస్సు ఎక్కడం, దిగే సందర్భాల్లో బస్సు క్లీనర్ అందుబాటులో ఉండాలి. అన్ని జాగ్రత్తలు ఉంటేనే తమ పిల్లలు క్షేమంగా ఇంటికి చేరుతారు.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## విద్యావిధానాల్లో సమూల మార్పులు రావాలి

ప్రతి గ్రామంలోనూ ఈరోజుల్లో పదవ తరగతి పాసైన యువతులు ఉన్నారు. అంగన్వాడివ్యవస్థ ఒక కుళ్ళిపోయిన వ్యవస్థ. అవినీతి వ్యవస్థ. ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు ప్రతిపాఠశాలలో ఎలిమెంటరీస్కూల్‌ను ఆ గ్రామంలో పెళ్లి కాని యువతుల చేత రన్ చేయించాలి. ఆరవ తరగతినుండి ప్లస్‌టు వరకు (ఇంటర్మీడియట్ విద్య లేకుండా)హైస్కూల్ విద్యగానే మార్పులుచేసే ప్రతిసబ్జెక్టు వంద మార్కులుండేలాగా చూడాలి. అవసరంలేని ఆర్ట్స్ కామర్స్ సబ్జెక్టులు మూసివేయాలి.కాలంచెల్లిపోయిన డ్రిల్లు డ్రాయింగ్ క్రాఫ్ట్ పోస్టులను తీసివేయాలి. డ్రిల్ మాస్టర్లు లేదా ఫిజికల్ఎడ్యుకేషన్ టీచర్లుఎగరలేనివాళ్లు నడవలేని వాళ్లుఈఆటచేతకాని వాళ్లని ఉద్యోగంనుంచి తీసివేయాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## టీచర్ల అభిప్రాయంతోనే నిర్ణయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక చర్చల్లో భాగంగా ఎస్జీటి ఉపాధ్యాయులకు టీచర్ల బదలీలను మాన్యువల్ కౌన్సిలింగ్లో మిగతా వారికి వెబ్ కౌన్సిలింగ్ద్వారా జరుపుతామని హామీ ఇచ్చారు. అయితే వివిధ ఉపాధ్యాయసంఘాలు,ఉపాధ్యాయులలో కొందరు మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలని, మరికొందరు వెబ్ కౌన్సిలింగ్ కావాలని భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.ప్రభుత్వం ఈ అంశాన్ని ఉపాధ్యాయుల అభిప్రాయంతోనే నిర్ణయించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## సబ్ జైలు ఏర్పాటు చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సబ్ లేకపోవడం వల్ల ఇక్కడ నేరం చేసిన ఖైదీలు సమీపంలోని పరకాల ఖమ్మం జైలుకు వెళ్లాల్సి వస్తుంది గతంలో వరంగల్ జిల్లా కేంద్రంగా కారాగారం ఉండేది. దాన్ని కూల్చివేసి ఆ ప్రదేశంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది.నిత్యం భూపాలపల్లి జిల్లాలో నేరగాళ్ల వివిధ కేసుల్లో సంబంధం ఉన్నవాళ్ల జైలుకు వెళ్లాలంటే దూర ప్రదేశంలో ఉన్న జైలుకు వెళ్లాల్సి వస్తుంది. ప్రజల సౌకర్యార్థం ఇక్కడనే సబ్ జైల్ నిర్మించాలి. సింగరేణి పరిధిలో నిత్యం అనేక ప్రమాదాలు ఆస్తి భూతగాథాలు గొడవలు జరుగుతాయి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

## జిల్లాల పేర్లు మార్పు

ఇటీవల కొన్ని జిల్లాల పేర్లు మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. జిల్లా పేరు అంటే అది అక్కడి ప్రజల గుర్తింపు, చరిత్ర, సంస్కృతి ప్రతిబింబం. అలాంటి విషయాల్లో మార్పులు చేయడాన్ని ప్రజలు తేలికగా తీసుకోలేరు.ప్రభుత్వాలు పరిపాలనాసౌలభ్యం,ప్రజల అభిమతం,చారిత్రక నేపథ్యాలనుపరిగణనలోకి తీసుకునిపేరు మార్పులు చేస్తే, అవి సమర్థించదగినవే. కానీ ప్రజలతో సంపూర్ణ సంప్రదింపులు లేకుండా, రాజకీయ నిర్ణయాల నేపథ్యంలో మార్పులు చేయడమంటే ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం. పేరు మార్పులపై నిర్ణయాలు తీసుకోవడం ముందు ప్రజాభిప్రాయం,చరిత్ర,స్థానిక సంస్కృతిని గౌరవించాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## సంప్రదాయాన్ని పాటించాలి

ఈ కాలంలో ఆడపిల్లలు బాగాచదువుకోవడం,ఉద్యోగాలు చేయడం మొదలైన తరువాత వారికి వంటచేయడం చేత కావట్లేదు. వివాహమయిన తరువాత చాలా శ్రమపడవలసి వస్తోంది. ఏ కూర ఎలా చేయాలనేది తెలియక చరవాణిలో వంటలు యాప్‌లను చూసిచేస్తున్నారు.లేదా బయట నుంచిఆర్డర్లు ఇచ్చి తెప్పించుకుంటున్నారు. కొంతకాలానికి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. తల్లులందరికి మనవి చేసే దేమంటే ఆడపిల్లలకు అన్ని రకాల వంటలను చిన్నప్పటి నుండే నేర్పడం మొదలు పెట్టాలి. అన్నీ కృత్రిమమయితే జీవితం కూడాఅంతే కృత్రిమమవుతుంది. జీవితం రుచిమయంతో ఆత్మీయంగా అందరితో పాలుపంచుకోవాలంటే ఉన్నతమైన మన సంప్రదాయాన్ని పాటించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సింధునది జలాలు సంధికి వారధి కాగలవా?

**పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతుంది. అనివార్యంగా పాకిస్థాన్ భారత్ దేశాన్ని సంధికొరకు ప్రాధేయపడవలసిన అవసరం వస్తుంది. పాక్ ఆక్రమిత కాశ్మీరును భారత్‌లో శాంతియుతంగా కలపటం లేదా పాకిస్థాన్ భారత్‌లో విలీననానికి అంగీకరించడం. ముఖ్యమైన టెర్రరిస్టులను భారత్‌కు అప్పగించడం, పాకిస్థాన్‌లోని అణ్వస్త్రాలను అంతర్జాతీయ అణుసంస్థకు అప్పగించడం లేదా పాకిస్థాన్ దుస్సాహసం చేస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిస్థాయిలో అమలు చేయడం వలన కచ్చితంగా సింధునది జలాలు సంధికి లేదా పాకిస్థాన్ అనే శిశుపాల సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుంది.**



డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

జలం జీవనం, జలం సర్వ ప్రాణినాం ఉద్భవితే! జలమే సర్వస్య ములం, జలమే సర్వమయంచ!! అని నీటి ప్రాముఖ్యత తెలియచేస్తుంది ఈ శ్లోకం. మానవాళి మొత్తం నదుల వెంటనే నాగరికత, నగరాలు వెలసి, ఒక నూతన ప్రపంచానికి పునాది వేసింది నదులు మాత్రమే. భారత దేశానికి పేరు ఇచ్చింది కూడా సింధు (ఇండస్) నది మాత్రమే. ఇండియాకు గుర్తింపుకూడా ఇండస్ నదుల ద్వారా మాత్రమే అని అర్థం అవుతుంది. మన జాతీయ గీతంలో కూడా స్పష్టంగా 'పంజాబ్, సింధు, గుజరాత మరాఠా, వింధ్య, హిమాచల, యమునా గంగా' అని స్పష్టంగా మనం పాడుతాం. ఒక విధంగా మన జాతీయ గీతం,మన కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది. పూర్వ కాలంలో సింధు నది పరాయి ఆక్రమణ దారులకు ఒక జల రక్షణ కవచంలాగా ఉండేది. సింధునది భారత్, పాక్ మధ్య సంధికి లేదా పాకిస్థాన్ భారత్లో విలీనానికి ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషిద్దాం. సింధు నదికి ప్రధానంగా ఆరు ఉపనదులు (ఇండస్, చీనాబ్, ఝులుమ్, రవి, బియాస్, సట్లెజ్) భారత్ హిమాలయాలలో మొదలై, భారత్‌లోని లడక్, జమ్మూ, కాశ్మీర్, హిమాచల్, పంజాబ్ మీదుగా, పాక్ ఆక్రమిత కాశ్మీర్, గిల్గిట్, పాకిస్థాన్‌లోని పంజాబ్, తర్వాత సింధ్ ప్రాంతంలో ప్రవహించి, అరేబియాన్ సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రాంతమే ఇండస్ వాలీ నాగరికతకు, భారత దేశ పునాదికి మూలం. ప్రతి ఏడాది హిమాలయాల నుండి సింధునది ద్వారా దాదాపు 6700-7700 (టీఎంసీ)జలాలు ప్రవహిస్తాయి. అందులో దాదాపు 75 శాతం -80శాతం భారత్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుండి ఉత్పత్తి అవుతుంటే, పాకిస్థాన్‌లో కేవలం 20-25శాతం, అది కూడా కేవలం రుతుపవనాల ఆధారిత వర్షాధారిత నీరుమాత్రమే. ఉదాహరణకు మొత్తం గోదావరి, కృష్ణ నదుల నీటి ప్రవాహం కేవలం 6000 టీఎంసీ నీళ్ల మాత్రమే. 1960 ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వంతో భారత్ ప్రధాని నెహ్రూ పాకిస్థాన్ అధ్యక్షుడు ఫెయిల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్ కరాచీలో ఒప్పందం చేసుకోవటం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం భారత దేశానికి 15శాతం, పాకిస్థాన్‌కు 85శాతం నీళ్ల వాటా, తూర్పు నదులు అయిన రవి, బయాస్, సట్లెజ్ భారత్‌కు, పడమర ఉన్న ఇండస్, చీనా బ్, ఝిలుమ్ పాకిస్థాన్ దేశానికి. భారత పడమర నదుల మీద కేవలం ఎలెక్ట్రిసిటీకి మాత్రమే ఉపయోగించాలి. భారత్‌దేశం తూర్పు నదులను వాడుకోకుండా 10 సంవత్సరాలు పాకిస్థాన్‌కు ఆటంకం లేకుండా నీళ్ల ఇవ్వాలి. పాకిస్థాన్‌లో ఇండస్ నది మీద ప్రాజెక్టులు, బ్యారేజీలు, కాల్వలు కట్టుకోవడానికి భారతదేశం 62 మిలియన్ పౌండ్స్ విరాళంగా ఇవ్వాలి. ఈ ఒప్పందం రెండు దేశాల మీద ఎలాంటి సమస్యలు ఉన్నా కొనసాగాలి. అలాగే పాకిస్థాన్ అనుమతి లేకుండా ఇండియా ఇండస్ మీద ఎలాంటి ప్రాజెక్టు కట్టగూడదు.

ఇంకో విస్మయం కల్గించే విషయం ఏమిటంటే, అప్పటికీ 1948లో పాకిస్థాన్ ప్రేరేపిత ట్రైబల్ ఆర్మీ కొంత జమ్మూ కాశ్మీరు, గిల్గిట్ బాల్తిస్థాన్ ఆక్రమించుకున్నాయి. సమస్య యునైటెడ్ నేషన్స్‌లో జటిలం అయింది. ఇండియా ఇండస్ పరివాహక ప్రాంతంలోని పైభాగానే ఉన్నాంకనుక,పాకిస్థాన్ భారత్ మీద ఆధారపడి ఉంది. అవసరం పాకిస్థాన్‌ది. ఇండియాది కాదు. ముందుచూపు లేకుండా 75శాతం పరివాహక ప్రాంతం భారత్‌లో ఉన్నా, 85శాతం హక్కు పాకిస్థాన్‌కు కల్పించడం హాస్యాస్పదం. అప్పుడు భారత దేశమే చిప్పపట్టుకొని అనేక దేశాల దగ్గర 'భవతి భిక్షాన్ దేహి' అని అడుక్కునే రోజులలో 62 మిలియన్ పౌండులు పాకిస్థాన్‌కు ఇండస్ నది మీద (పాకిస్థాన్‌లో) ప్రాజెక్టులు కట్టుకోవడానికి విరాళంగా ఇచ్చిన ఘనత మన జనహర్‌లాల్ నెహ్రూగారిది.



ఉదారణకు 62 మిలియన్ పౌండులకు 1960లో 154.42 మెట్రిక్ టన్నుల బంగారం వచ్చేది. (అప్పుడు ప్రభుత్వం దగ్గర ఉన్న మొత్తం బంగారం నిల్వ కేవలం 200-300 మెట్రిక్ టన్నులు మాత్రమే). ఇప్పుడు ఉన్న రేట్ ప్రకారం గ్రాముకు రూ.9606, అంటే రూ.1,46,899.75 కోట్లు (1.46లక్షల కోట్లు).మన నెహ్రూ పాకిస్థాన్‌కు విరాళం ఇచ్చారు. ఇది మొత్తం 10 విడతలలో ఇవ్వడం జరిగింది. నెహ్రూ గారిది ఎంత మంచి దాతృత్వం అంటే 1965లో పాకిస్థాన్ ఆపరేషన్ గిబ్బట్లర్ ద్వారా జమ్మూకాశ్మీర్ ప్రాంతంలోభారత దేశంపై యుద్ధానికి దిగినా కూడా నెహ్రూ గారు పాకిస్థాన్‌కు ఇచ్చేవిరాళం ఆపలేదు. సింధునది ద్వారా 90శాతంవ్యవసాయం, 5.2 కోట్ల ఎకరాలకు సాగు నీరు, (గోధుమ, వరి, పత్తి,చెరుకు),టెక్స్టైల్ పరిశ్రమ (60శాతంఎగుమతులవాటా), సిమెంట్, ఎరువుల తయారీ, 7000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, జీడీపీలో 30శాతం వాటా, మత్స్య సంపద, 15 కోట్ల మందికి తాగు నీరు సరఫరా, భూగర్భ జలాలపెంపు జరిగింది. ఒకవిధంగా చెప్పాలంటే మాయల ఫకీరు ప్రాణం చిలకలో ఉన్నట్లు, పాకిస్థాన్‌ఆయు పట్టు సింధునదిలో ఉంది అంటే అతిశయోక్తి కాదు. ఇండస్ నదిజలాల ద్వారా భారతదేశంలో 2.3 కోట్ల ఎకరాలకు,పంజాబ్, హిమాచల్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్‌కు నీటిసరఫరా,4300మెగావాట్ల హైడ్రోపవర్ ఉత్పత్తి.ఇది కేవలం ఇండస్ నదిపైన 15-20 శాతం మాత్రమే భారత్ తమ హక్కులను వాడుకుంటుంది. సింధు జలాలు చాలా శక్తివంతమైనవి. అందులో దాదాపు 50,000 మెగావాట్ల పవర్ దాగి ఉంది. అందుకే సింధు నది గురించి రుగ్వేదంలో నదీనాం శ్రేష్ఠా సింధురే గర్జతే

ఇంద్రవత్ శుభా సరస్వతీ మపిత్యజ్య సింధుం వందే మహా జలమ్..అంటే సింధునది అత్యంత శ్రేష్ఠమైనది, ఇంద్రుడిలా యుద్ధంలో గర్జిస్తోం ది, సరస్వతి కంటే తేజోవంతమైనది, ఈ మహత్తరమైన నదిని నేను నమస్కరిస్తున్నాను.అందుకే సింధునది జలాలు సంధికి శ్రీకృష్ణ రాయబారానికి మించిన జలఖడ్గం కాగలదు. సింధునదిపై భారత్ 'భారత్ సింధు అభియాన్' మొదలు పెట్టాలి. భారత్ సింధుజలాలుపూర్తిగా వినియోగానికి యుద్ధప్రాతిపదికన సన్నాహాలు మొదలుపెట్టాలి. వియన్నా కన్వెన్షన్ ఆన్ ట్రీటీస్ (ఆర్టికల్ 60) ప్రకారం ఇండస్ రద్దు లేదా పునఃపరిశీలన చేసే అధికారం భారత్‌కు ఉంది. ఇరిగేషన్, జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణం, వెంటనే చీనాబ్, ఇండస్, ఝెలుమ్ నదులపై భుర్సార్ డ్యామ్, ఉల్ట్ మల్టీ పర్పస్ డాం, వాల్కోట్,జిస్పా, పాకాల కేట్, రాఫీ, కిరు శ్యాములు నిర్మాణం, ఇండస్ మీద శయోక్, సుబ్బాగ్లాసి యల్ కాంట్రల్ డ్యామ్ నిర్మాణం చేసి, నూతనంగా జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో 2.5కోట్ల ఎకరాల సాగునీటికి శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా ఇంటర్ బేసిన్ లింక్ క్యానల్స్,టన్నెల్స్ అవసరం.అంతేకాకుండా అత్యల్ప ఖర్చుతో, సింధు జలాల నుండి దాదాపు 20,000అదనపు మెగావాట్ల ఉత్పత్తి చేయవచ్చు. దానికి రాట్ల, పాకుల్, కిరు, కీర్తయి, బూర్సర్, క్వార్, నవాల్ కేట్, దుంకర్, తమాషా ప్రాజెక్టులను పూర్తిచేయాలి. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయటానికి దాదాపు 2.5-3.5 లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. భారత్ పాకిస్థాన్‌తో ఒక నెల యుద్ధం చేస్తే ప్రత్యేక్ష పరోక్ష ఖర్చు దాదాపు 58 లక్షల కోట్లు అయ్యేది. 90 శాతం పాకిస్థాన్ వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, తాగు నీరు ఇండస్ నది మీద ఆధారపడి ఉన్నందున తీవ్రమైన సాగు, తాగు నీటి సమస్య ఉత్పన్నమైయ్యేవి. పాకిస్థాన్‌లోని పంజాబ్, సింధు ప్రాంతం నీటి ఎద్దడితో ప్రాంతాల మధ్య పోరాటాలు మొదలవుతాయి. 90శాతం పాకిస్థాన్ సైన్యం పంజాబ్ ప్రాంతం వారు కాబట్టి, సైన్యంమీద పూర్తి వ్యతిరేకత మొదలు అవుతుంది. పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతుంది. అనివార్యంగా పాకిస్థాన్ భారత్ దేశాన్ని సంధికొరకు ప్రాధేయపడవలసిన అవసరం వస్తుంది. పాక్ ఆక్రమిత కాశ్మీరును భారత్‌లో శాంతియుతంగా కలపటం లేదా పాకిస్థాన్ భారత్‌లో విలీననానికి అంగీకరించడం. ముఖ్యమైన టెర్రరిస్టులను భారత్‌కు అప్పగించడం, పాకిస్థాన్‌లోని అణ్వస్త్రాలను అంతర్జాతీయ అణుసంస్థకు అప్పగించడం లేదా పాకిస్థాన్ దుస్సాహసం చేస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిస్థాయిలో అమలు చేయడం వలన కచ్చితంగా సింధునది జలాలు సంధికి లేదా పాకిస్థాన్ అనే శిశుపాల సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుంది. అది అమ్రిత్ కాల్, 2047. భారత దేశానికి స్వతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలకు లేదా అంతకు ముందు జరిగే అవకాశం ఉంది. దానికి ప్రధానంగా భారత్ ఆర్థికంగా ఇంకా బలపడాలి. అందుకు 140 కోట్ల భారత ప్రజలు 'అఖండ భారత్' స్థాపనకు సింధునది 'జలశక్తిని' సద్వినియోగం చేసుకోవాలి. ●

(రచయిత: మాజీ ఎంపి)

# మెడికల్ టూరిజం హబ్‌గా హైదరాబాద్!

పుల్లూరు వేణుగోపాల్

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మెడికల్ టూరిజానికి గమ్యస్థానంగా మారుతున్నది. ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలు,అత్యాధునిక వైద్య పరికరాలు,నిపుణులైన వైద్యులు,నాణ్యమైన చికిత్స అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నది. ప్రతి సంవత్సరం వేలాది మంది విదేశీయులు, వివిధ రాష్ట్రాలకు చెందిన వారు హైదరాబాద్ వచ్చి నాణ్యమైన చికిత్సలు పొందుతున్నారు. విదేశాల్లో సాధ్యం కానీ ఎన్నో కష్టమైన సర్జరీలు హైదరాబాదులోని ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో విజయవంతంగా చేసి చూపిస్తున్నారు. అమెరికా,యూరప్ వంటి దేశాలతో పోలిస్తే హైదరాబాద్‌లో చికిత్సఖర్చులు అరవైశాతం తక్కువ. కార్డియాలజీ, ఆర్థోపెడిక్, డెంటల్, క్యాన్సర్ చికిత్స,కాస్మెటిక్ ప్లాస్టిక్ సర్జరీ, ఫెర్టిలిటీ చికిత్సలు, అవయవ మార్పిడి లాంటి ఎన్నో సంక్లిష్టమైన సర్జరీలను నిపుణులైన వైద్యులు,హెల్త్‌కేర్ సిబ్బంది హైదరాబాదులోని ప్రభుత్వ,కార్పొరేట్ ఆసుపత్రుల్లో సమర్థవంతంగా చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో నైపుణ్యం గల డాక్టర్లతో పాటు విదేశీయులతో ఇబ్బంది లేకుండా ఇంగ్లీష్ మాట్లాడే డాక్టర్లు,హెల్త్‌కేర్ సిబ్బంది, అనువాదకులు ఉండడం, కాస్మోపాలిటన్ సంస్కృతి, సురక్షితమైన భద్రత,అనువైన వసతి ప్రయాణసౌకర్యాలు వంటివి అనుకూలంగా ఉండటంతో అనేకదేశాల నుంచి రోగులు నాణ్యమైన, విలువలతో కూడిన వైద్యం అందుతుందనే నమ్మకంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు రావడానికి ఆసక్తి చూపుతున్నారు.వైద్య సదుపాయాల నాణ్యత, నైపుణ్యాలు మొదలగు అన్ని అంశాలు మెడికల్ టూరిజం అభివృద్ధికిదోహదపడుచున్నవి. కార్పొరేట్ ఆసుపత్రులు విదేశీయుల కొరకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటుచేసి సిబ్బందిని, అనువాదకులను అందుబాటులో ఉంచి విదేశీయులను ఆకర్షిస్తున్నాయి. హైదరాబాదులో నాణ్యమైన చికిత్సలు అతిచౌకగా లభించడంతో విదేశీయులు ఇతర రాష్ట్రాలవారు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ప్రతి సంవత్సరం లక్షకుపైగా విదేశీయులు చికిత్స కొరకు హైదరాబాద్‌కు వస్తున్నారని అంచనా! 2024లో వైద్యసేవల కోసం భారతదేశానికి వచ్చిన విదేశీయులు 4.64 లక్షలు అయితే అందులో 1.51 లక్షల మంది హైదరాబాదులోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. దేశంలోని మెడికల్ టూరిజంలో హైదరాబాద్ వాటా 30 శాతం పైనే అని చెప్పవచ్చు. 120దేశాల ప్రతినిధులు హాజరయ్యే 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యేమిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్ మెడికల్ టూరిజంనుప్రమోట్ చేయడం జరుగుతున్నది. హైదరాబాదులో తక్కువ ఖర్చుతో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలను మెడికల్ టూరిజంలో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని తెలియజేసేలా మిస్‌వరల్డ్ పోటీలకు వచ్చిన పోటీదారులందరితో గచ్చి బౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో వైద్య పర్యాటకంపై ప్రత్యేక సదస్సును నిర్వహించారు. మెడికల్ టూరిజం అభివృద్ధికి హైదరాబాదులో విస్తృతమైన అవకాశాలుండడంతో దీని ఆలంబనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. మెడికల్ టూరిజం అభివృద్ధికొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తూ విదేశీ పేషెంట్లకు అవసరమైన అనువాదకులను ప్రోత్సహించడం,వారు ఏవిధంగాను దోపిడికి గురికాకుండా చూడడం,వారి భద్రతకు అధికప్రాధాన్యత ఇవ్వడం,వారిసంస్కృతికి తగ్గట్టుగా ఆహారం అందేలా చూడడం,వారు ఖర్చు పెట్టే ప్రతి పైసకు తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తూ ఆచరణలో పెడుతున్నది. మెడికల్ టూరిజంలో అగ్రస్థానంలో ఉండడానికి కావలసిన అన్నిచర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నది. ప్రపంచంలోనే అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్న హైదరాబాద్ మెడికల్ టూరిజంరంగంలో సురక్షితమైన ఆదర్శవంతమైన వనరులతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నది. మెడికల్‌టూరిజం వలన మన ఆరోగ్య ఆర్థికరంగాలు బలోపేతమవుతున్నవి.హైదరాబాద్ మెడికల్ టూరిజం హబ్‌గా రూపుదిద్దుకోవడం ఆహ్వానించదగిన పరిణామం. ●

# సాగులో కృత్రిమ మేధస్సు రైతుకు సహాయపడేనా?

జి. అజయ్ కుమార్

మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం మూల స్తంభం. ఇది కోట్లాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా మారింది. అయినప్పటికీ, వ్యవసాయం ఇప్పటికీ ఆశలతో నిండిన జూదంలా మిగిలిపోయింది. అతివృష్టి, అనావృష్టి, మారిన వాతావరణ పరిస్థితులు, ధరల అస్థిరత, నాణ్యమైన విత్తనాలు లేకపోవడం, మార్కెట్ సమాచారం కొరత వంటి అనేక సమస్యలు రైతు భవితవ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్- ఏ ఐ) రూపంలో కొత్త ఆశాకిరణం వ్యవసాయ రంగంలో కనిపిస్తోంది. ఇది రైతుకు, అనుభవజ్ఞానం, ఆధునిక విజ్ఞానం సమన్వయంతో ముందడుగు వేయడానికిదోహదపడుతోంది. వాతావరణ మార్పుల వల్ల పంట నష్టాలు అధిక పెట్టుబడి, ఖర్చు, అనిశ్చితమైన మార్కెట్ పరిస్థితులు, పంటలపై ముందస్తు సమాచారం, సలహాల లేమి వంటి ప్రధాన సమస్యలు రైతులు సాగులో ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనే ప్రయత్నంలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు రైతుకు ఎంతో దోహదపడుతాయి. భవిష్యత్తు వాతావరణ అంచనాలు, మట్టిలో పోషకాల విశ్లేషణ,తెగుళ్ల, వ్యాధుల గుర్తింపు, పంటల ఆరోగ్యం పర్యవేక్షణ, నీటి యాజమాన్యం, మార్కెట్ ధరల విశ్లేషణ ఇవన్నీ కచ్చితత్వంతో రైతుకు ముందస్తుగానే సులభంగా, చేరవేసే పరిస్థితిని ఏఐ కల్పిస్తుంది. ఏఐ వ్యవసాయానికి తోడ్పడుతున్న ముఖ్య రంగాలలో వాతావరణ విశ్లేషణ ఒకటి. ఏఐ ఆధారిత పరికరాలు వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణంలోని తేమ, లాంటి ఎన్నో అంశాలను శాస్త్రీయంగా అంచనా వేస్తాయి. దీని ద్వారా సాగు కాలాన్ని నిర్ణయించటం, నీటి నిర్వహణలో ముందస్తు చర్యలు విపత్కర వాతావరణానికి ముందుగానే తగినఏర్పాట్లు వంటివి ఉన్నాయి. అంతే కాకుండా మట్టిలో పోషకాలను కూడా తెలుపుతుంది. స్మార్ట్ సెన్సార్లు, ఏఐ పద్ధతుల ద్వారా మట్టిలో పోషకాల స్థాయిని గుర్తించి, దానికి అనుగుణంగా పంట ఎంపిక చేయడం ద్వారా దిగుబడిని పెంచుకోవచ్చు, పెట్టుబడులు తగ్గించుకోవచ్చు. ఏ ఐ ఆధారిత మొబైల్ యాప్‌లు (ఉదా: ప్లాంటెక్స్) మొక్కల ఫోటోను విశ్లేషించి తెగుళ్ల, వ్యాధులపై తక్షణ సమాచారాన్ని అందిస్తాయి, తద్వారా త్వరితగతిన నివారణ చర్యలు చేపట్టవచ్చు. అలాగే డ్రోన్ల ద్వారా తీసిన చిత్రాలను ఏఐ విశ్లేషించి మొక్కల నీటి



అవసరం, పోషక లోపాలు గుర్తించి, సరైన పరిష్కారాలు అందిస్తుంది. అలాగే గత ధరల డేటా ఆధారంగా ఏ ఐ భవిష్యత్తులో వచ్చే ధరలపై అంచనాలను చూపిస్తుంది. ఇది రైతుకు ముందస్తుగా మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించడంలో తోడ్పడుతుంది. అలాగే ఏ పంట వేస్తే మంచి ధరలు పొందవచ్చో ముందుగానే తెలుసుకోవచ్చు.భారత దేశంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఏఐ సేవలు క్రాపిన్, ఫసల్, దేహత్, అగ్రి నెక్స్ లాంటి కొన్ని దేశీయ సంస్థలు ఏఐ ఆధారిత వ్యవసాయ సేవలును ఇప్పటికే రైతులకు అందిస్తున్నాయి. ఇస్రో ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పంటల పర్యవేక్షణ, గూగుల్ ఎర్త్ ఇంజన్, ఐబియం వాట్సన్ లాంటి అంతర్జాతీయ టెక్నాలజీలు వ్యవసాయ రంగంలో వినియోగంలో ఉన్నాయి. బెంగళూరులోని సంస్థ అభివృద్ధి చేసిన 'కిసాన్ జిపిటీ' దేశీయ భాషల్లో కేంద్ర, రాష్ట్ర పథకాలపై పూర్తి సమాచారం అందిస్తోంది.దిగుబడుల పెరుగుదల - సరైన సమాచారం ద్వారా ముందస్తు జాగ్రత్తలతో సాగులో అధిక దిగుబడులు పొందవచ్చు. రసాయన వినియోగం తగ్గింపు - అవసరమైన సమయంలో అవసరమైన చోట మాత్రమే ఆగ్రి ఇన్పుట్స్ ఉపయోగించడంవలన పెట్టుబడి తగ్గించుకోవచ్చు. పంట నష్ట నివారణ - వాతావరణ హెచ్చరికలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ముందుగానే పంట నష్టనివారణ చర్యలు చేపట్టవచ్చు. ఆర్థిక భద్రత - మార్కెట్ ధరల అవగాహన పరిసరాల రక్షణ - మట్టి, నీరు, జీవ వైవిధ్యం పరిరక్షణ చేపట్టవచ్చు. కొత్త వంగడాల సృష్టిలో కూడా ఏ ఐ తన పాత్ర పోషిస్తుంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువు, వరదలు పెరుగుతున్నాయి. వీటిని తట్టుకోగల బలమైన వంగడాల అవసరం పెరిగింది. జనరేటివ్ ఏఐ సాయంతో కొత్త వంగడాల డిజైన్ వేగంగా చేయడం అధిక దిగుబడులు, వ్యాధుల నిరోధకత కలిగిన రకాలను అభివృద్ధి చేయడం జన్యు సమాచారం ఆధారంగా తగిన మార్పులు సూచించడం జరుగుతుంది.ఏఐ ద్వారా కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. గ్రామీణ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం లోపం ఏఐ సేవల ఖర్చు ఎక్కువగా ఉండడం, గ్రామాల్లో ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్ లాంటి మౌలిక వసతుల కొరత స్థానిక భాషల్లో ఏఐ సేవలు అందుబాటులో లేకపోవడం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)అనేది కేవలం సాంకేతిక సాధనం మాత్రమే కాదు, రైతు కష్టానికి విలువను చేకూర్చే మార్గం. ఇది మట్టిని చూడగలిగే మెదడు, పంటను అంచనా వేయగలిగే దృష్టిమార్గం.కృత్రిమ మేధస్సు అనేది రైతుకు ప్రత్యామ్నాయం కాదు అది కేవలం రైతు కష్టాన్ని సులభ తరం చేయడానికి తోడుగా నిలిచే ఒక సాధనం. ఏఐని భవిష్యత్తు ధాన్యాగారంగా భావించి రైతుకు చెరువులో ఉంచాలి.అప్పుడే రైతు ఆర్థికంగా ఉన్నత స్థితిలోకి చేరుకోగలడు. ●

## ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ చైర్మన్‌గా ఎంపి శ్రీకృష్ణదేవరాయలు



**పెదకూరపాడు, జూన్ 1 ప్రభాతవార్త :** రాష్ట్రానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ చైర్మన్‌గా నరసరావుపేట ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలును నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఎం.పి.శ్రీకృష్ణదేవరాయలు నియమించడం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కమిటీ చైర్మన్‌గా పర్యటించి ఆహార, ధాన్యం సేకరణ, కొనుగోళ్ళు, పంటల ఉత్పత్తులు, ఆహార పదార్థాల నాణ్యతతో సహా పలు అంశాలపై వారు అధ్యయనం చేయనున్నారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు తన నియామకానికి సహకారం అందించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతి వార్త

## లబ్ధిదారులకు గౌరవంగా సరుకులందిస్తాం

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్

**గుంటూరుతూర్పు,జూన్1,ప్రభాతవార్త:** సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా లబ్ధిదారులకు గౌరంగా రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకులు పంపిణీకి



శ్రీకారం చుట్టామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 9, 10,12, 56వ డివిజన్ ల్లోని రేషన్ దుకాణాల్లో నిత్యావసరాల పంపిణీని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 65 ఏళ్ల పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 29,760 రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. ప్రతి రేషన్ దుకాణం వద్ద సరుకుల వివరాలు మరియు ధరలతో కూడిన బోర్డులు ప్రదర్శించాలని సూచించారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన మొబైల్ డెలివరీ ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వాహనాలు వచ్చిన సమయానికి పనులు మానుకుని వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని వివరించారు. ఇకపై లబ్ధిదారులకు వీలున్న సమయంలో దుకాణాల వద్ద రేషన్ సరుకులు తీసుకోవచ్చని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా సరుకులు పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, మీరావలి, ఖాజా మొయినుద్దీన్ చిష్టి, జాగర్లమూడి శ్రీనివాస్, అల్లం బాజీ, గాలి సతీష్ , అబ్దుల్ సలీం, గుడిపల్లి వాణి, హఫీజ్, ఇర్రి సాయి, కందుకూరి వెంకట్, ఐలా శ్రీనివాస్, మాదాసు శేఖర్, వేములకొండ శ్రీను, వంగర ఏడుకొండలు, కొండేపి శేఖర్, పాటిబండ్ల బలరాం, నాగేశ్వరరావు, గుడిపల్లి నవీన్, బద్రి, అర్వపల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకుల పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :** రేషన్ సరుకుల పంపిణీని కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం ప్రారంభించారు. నకరికల్లు మండలంలోని పెదనెమలిపురి గ్రామంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో



పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ప్రజలు రేషన్ పంపిణీకి చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రజలు ఎండలో నిలబెట్టి సరుకులను ఇచ్చేవారన్నారు. రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక ఇబ్బందిపడ్డారని తెలియజేశారు. ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా సరుకులను పంపిణీ చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలియజేశారు. ప్రతి నెల 1వతేదీ నుండి 15వతేదీ వరకు సరుకులను రేషన్ షాపులలో తీసుకోవచ్చని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలొచ్చాయ్!

**రెంటచింతల, జూన్ 1 ప్రభాతవార్త:** గత వైకాపా ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో విద్యావ్యవస్థ నిర్వీర్యమైంది. వైకాపా ప్రభుత్వ హయాంలో



పాఠశాలల పున:ప్రారంభమైన రెండు, మూడు నెలలకుగానీ పుస్తకాలు విద్యార్థులకు అందేవి కావు. పాఠ్యపుస్తకాల ముద్రణలో జాప్యం, తదితర లోటుపాట్లను గమనించిన కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందించాలని సంకల్పించి పాఠశాలలు పున: ప్రారంభానికి ముందుగానే ఇవ్వాలని సంసిద్ధం చేసింది.గత వైకాపా హయాంలో జగనన్న విద్యాకానుక వంటి రాజకీయ నాయకుని పేరిట విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తే అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను గౌరవిస్తూ ఆయన పేరుతో విద్యార్థులకు విద్యాకిట్లు పంపిణీ చేయనుంది. రానున్న 2025-26 విద్యాసంవత్సరంలో పాఠశాలలు తెరిచే రోజునే విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పేరిట కిట్లు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక అమలు చేసింది. మండలంలోని స్టాక్ పాయింట్‌కు జిల్లా కమిటీ పర్యవేక్షణలో కొత్త పుస్తకాలు ఇప్పటికే సరఫరా చేశారు. దీంతో మండల విద్యాశాఖకు చెందిన సిబ్బంది వీటిని పాఠశాలలకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసుత్తున్నారు. ప్రత్యేక కమిటీల నేతృత్వంలో పంపిణీ కార్యక్రమంలో సజావుగా సాగి పాఠశాలలకు కొత్త పుస్తకాలు అందజేసేందుకు సర్వం సిద్ధం చేశారు. మండలంలో 20 ప్రాథమిక పాఠశాలలు, నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలు, 14 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో విద్యను అభ్యసిస్తున్న 3,332 మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేయాల్సి ఉంది. అయితే మొదటి విడత కింద ఇప్పటికే మండల స్టాక్ పాయింట్‌కు 16,200 పాఠ్యపుస్తకాలు వచ్చాయి. ఒకటో తరగతి మినహా మిగిలిన తరగతుల నుంచి ప్రమోషన్ పొందిన విద్యార్థులు పై తరగతికి వెళ్లనున్నారు. ఇందులో ప్రతి ఒక్కరికి మిత్ర కిట్లు అందజేయనున్నారు. ఇందులో పాఠ్యపుస్తకాలు, దుస్తులు, బెల్తు, బూట్లు ఉన్నాయి. ప్రస్తుతం మండల స్టాక్ పాయింట్‌కు వచ్చిన పుస్తకాలను సిబ్బంది సరిచూస్తున్నారు. వారంలోగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పేరిట అందించే కిట్లలో మిగిలినవి వస్తాయి. పాఠశాల పున:ప్రారంభమైన తొలిరోజే వాటిని విద్యార్థులకు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రజల ఆరోగ్యంతో

# పండ్ల వ్యాపారుల చెలగాటం

- -ఉలవపాడు పేరుతో కల్తీ మామిడి విక్రయాలు
- -యథేచ్ఛగా కార్బైడ్ వినియోగం
- -రోగాల బారిన పడుతున్న జనం
- -పట్టించుకోని అధికార యంత్రాంగం

**వినుకొండ, జూన్1,ప్రభాతవార్త:** వేసవిలో మాత్రమే దొరికే మామిడి పండ్లను చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా తింటారన్నదీ అందరికీ తెలిసిందే. పండ్లలో రారాజుగా పేరొందిన మామిడి కేవలం వేసవిలో మాత్రమే మార్కెట్‌లో లభ్యమవుతాయి. మామిడి పండ్ల కోసం ఏడాది మొత్తం కూడా ఎదురు చూసే వారు ఉన్నారంటే అతిశయోక్తి కాదోమో. సహజసిద్ధంగా పండించిన మామిడి పండ్ల రుచేవేరు.ప్రస్తుతం మార్కెట్‌లో ఉలవలపాడు మామిడి పండ్లు అంటూ కల్తీ మామిడి పండ్లు దర్శన మిస్తున్నారు. చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనబడుతున్న ఈ మామిడి పండ్ల లోపల ఎంతో విషం దాగి ఉంది. మిలమిలలాడే రంగు చూసి కొన్నారంటే అనారోగ్య సమస్యలు కొనితెచు ్చకున్నట్లే. ప్రస్తుతం పట్టణంలో మామిడి పండ్ల వ్యాపారం జోరుగా సాగుతుంది. ఆర్టిసి బస్టాండ్ సెంటర్, శివయ్యస్థూపం సెంటర్, ముండ్లమూరు సెంటర్, ఏనుగుపాలెం రోడ్డు తదితర ప్రధాన కూడళ్ళ వద్ద మామిడి పండ్ల స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయాలు చేస్తున్నారు. కొందరు తోడుపు బండ్లపై వ్యాపారాలు చేస్తున్నారు. ఆటోల్లో గ్రామాలు, పట్టణంలో తిరుగుతూ వ్యాపా రాలు సాగిస్తు న్నారు. సీజనబుల్‌గా జరిగే వ్యాపారం కావ డంతో కొందరు వ్యాపారులు అడ్డ దారి తొక్కు తున్నారు. పండ్లను సహజసిద్ధ పద్ధతిలో కాకుండా కృత్రిమ పద్ధతిలో మాగబెడుతున్నా రు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు తదితర జిల్లాల నుంచి రైతుల వద్ద మామిడి లోడ్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి త్వరితగతిన మాగబెట్టేందుకు యథేచ్ఛగా నిషేధిత కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలు వినియోగిస్తున్నారు.



మామిడితో పాటు అరటి, సపోట తదితర పండ్లను పండించేందుకు కూడా కార్బైడ్‌ను పెద్ద మొత్తంలోనే వాడుతున్నట్లు సమాచారం. సహజసిద్ధంగా పండ్లను పండించాలంటే ఎక్కువ సమయం పట్టడం, అమ్మకాలు చేసేందుకు వీలుగా ఉండటకపోవడంతో వ్యాపారులు ఈ మార్గంను ఎంచుకుం టున్నారు. పండ్లను సహజసిద్ధంగా మాత్రమే పండించాలని కృత్రిమంగా పండించేం దుకు రసాయనాలు, కాల్షియం కార్బైడ్ వంటి వాటిని వినియోగించవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ వ్యాపా రులు యధేచ్ఛగా పండ్లను మగ్గబెట్టేందుకు కార్బైడ్‌ను వినియోగిస్తూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. కాల్షియం కార్బైడ్‌తో పండించిన పండ్లను తింటే క్యాన్సర్, ఊపిరితిత్తుల సమస్య, నాడీవ్యవస్థ పనితీరుపై తీవ్రంగా ప్రభావం ఉంటుందని వైద్యులు చెబుతున్నప్పటికీ ఇదేమీ తమకు పట్టదన్నట్లుగా పండ్ల వ్యాపారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ జేబులు నింపుకుంటున్నారు.

## అవకతవకలు నిరోధించడానికే చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జూన్1,ప్రభాతవార్త:** రేషన్ పంపిణీలో అవకతవకలకు అవకాశం లేకుండా రేషన్ దుకాణాల ద్వారానే ప్రతినెల 1వ తేదినుంచి 15వ తేదివరకు రేషన్ కార్డులపై రేషన్ బియ్యం, పంచదార పంపిణీ చేపట్టటం జరుగుతుందని



మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని 18వ వార్డు పరిధిలో చౌకధరల దుకాణం-19లో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటినుంచి కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ప్రారంభించిన పంపిణీ విధానం ప్రజలకు ఖచ్చితంగా ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం రేషన్ సరుకులను దుకాణాల ద్వారానే ప్రజలకు అందించిందని, జగన్ హయంలో ఆ పద్ధతి తీసేసి వాహనాలను ప్రవేశపెట్టారని అన్నారు. వృద్ధులు, వికలాంగులకు మాత్రమే ఇళ్లకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరిగినప్పుడు అందుబాటులో ఉన్న కార్డుదారులకు మాత్రమే రేషన్ ఇచ్చేవారని, వాహనం వచ్చే సమయానికి ఇంట్లో లేకపోతే, మరలా రేషన్ దుకాణం వద్దకే వెళ్లేవారని అన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ పంపిణీలో జరిగిన అవకతవకలు, తప్పిదాలను నివారించడానికే కూటమి ప్రభుత్వం మరలా పాత విధానాన్ని పునరుద్ధరించిందని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా కార్డుదారులందరికి నిర్ణీత సమయానికి రేషన్ అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, దుకాణాలకు రాలేని వారికి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ప్రత్తిపాటి ఆదేశించారు. సర్వర్ పనిచేయకపోయినా, సాంకేతిక సమస్యలు ఎదురైనా కార్డుదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ పంపిణీ జరగాలని ప్రభుత్వం చెప్పిందన్నారు. రాష్ట్రంలో కోటి40లక్షలకు పైగా రేషన్ కార్డులు ఉంటే, వాటిలో 90లక్షల కార్డులకే కేంద్రం రేషన్ అందిస్తుందని, మిగిలిన కార్డులకు రాష్ట్ర ప్రభుత్వమే స్వంత ఖర్చులతో రేషన్ అందిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. రేషన్ పంపిణీకి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలతో ప్రత్తిపాటి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్డుదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ పంపిణీ జరగాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు దుకాణాలకు రాలేని వారికి ఇళ్లకు వెళ్లి డీలర్లే స్వయంగా రేషన్ అందించాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ మహ్మద్‌హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, ఆరికట్ల కోటేశ్వరరావు, జాలాది సుబ్బారావు, ఎ శ్రీనివాసరావు, 18వ వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం ధర్నా పోస్టర్లను ఆవిష్కరించిన మాజీమంత్రి విడదల రజిని


**చిలకలూరిపేట,జూన్1,ప్రభాతవార్త:** జూన్ 4వ తేదిన పట్టణంలో నిర్వహించే వెన్నుపోటు దినం ధర్నాకు సంబందించిన పోస్టర్లను ఆదివారం మాజీమంత్రి విడదల రజిని తన నివాసంలో పార్టీ కార్యకర్తల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం నిండుతున్నా ఇచ్చిన హామీలను అమలు పరచనందుకు 4వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రజిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలు, పట్టణంలోని అన్నివార్డుల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**నూజెండ్ల,జూన్1,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే



జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని రవ్వారం గ్రామంలో రేషన్ దుకాణ పున: ప్రారంభ కార్యక్రమానికి జీ.వీ, డిసిసిబి చైర్మన్ మక్కెనతో కలసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ అవకతవకలకు తావులేకుండా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పని చేయాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందజేయడం జరుగుతుందని చెప్పారు. గత వైకాపా హయాంలో పేదలకు రేషన్ సరుకులు పంపిణీ చేయడంలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంపై వైకాపా నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు నమ ్మవద్దన్నారు.

## చౌకధరల దుకాణాల నుండి నిత్యావసర సరుకులు అందిస్తాం : ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రేషన్ దుకాణాల ద్వారా



నిత్యావసర సరుకుల పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో, పట్టణంలోని వివిధ వార్డుల్లో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 1వతేదీ నుండి 15వతేదీ వరకు 15 రోజుల పాటు రెండు పూటలా రేషన్ దుకాణాల ద్వారా రేషన్ అందిస్తామన్నారు. చౌకధరల దుకాణాలను గత ప్రభుత్వం మూసివేసిందన్నారు. ఇంటింటికి రేషన్ అందిస్తామని వాహనాలను కొనుగోలు చేసి డబ్బులను దుర్వినియోగం చేసిందన్నారు. అయితే ఇంటింటికి రేషన్ ఇవ్వడం మానేసి ఒకటి రెండు రోజుల మాత్రమే వీధి చివరన వాహనాలను నిలిపి ఇవ్వడంతో పేదలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో రాదో తెలియక రోజుల తరబడి పనులు మానుకొని ఇంటిలో కూర్చునే పరిస్థితి ఉండేదన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార క్రమాలను ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను సత్వరం పరిష్కరించాలి

### విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 1,ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడ నిర్వహిస్తున్నట్లు కమీషనర్ ద్యానచంద్ర పేర్కొన్నారు. చిట్టినగర్ లోని సర్కిల్-1 కార్యాలయంలో తానే స్వయంగా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తానన్నారు. నగరపాలక సంస్థకు చెందిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గర లోని కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని




అధికారులందరూ జోనల్ కార్యాలయంతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడ అందుబాటులో ఉంటారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గ్రామ గ్రామాన ప్రచారం చేయండి

### -వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు

**పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన జరిగే వెన్నుపోటు దినోత్సవ పోస్టర్లను గ్రామ గ్రామాన అంటించి విస్తృతమైన ప్రచారం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు రోడ్డుపైకి రావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందన్నారు. ప్రతి కార్యకర్త ధైర్యాన్ని పుంజుకొని ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధపడాలన్నారు. భయపడాల్సిన




పిలుపునిచ్చారు. వెన్నుపోటు దినోత్సవానికి సంబంధించి నాయకులకు పోస్టర్లను అందజేశారు. వెన్నుపోటు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రజలను చైతన్య వంతం చేసి విజయవంతం అయ్యేవిధంగా చూడాలన్నారు. కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజల్లో ఎండగట్టాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భయాన్ని వదిలేసి పనేలేదన్నారు. కూటమి ప్రభుత్వం యొక్క చేష్టలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. రానున్న కాలంలో ఇచ్చిన మాటను నెరవేర్చే జగన్మోహనరెడ్డికి పట్టం గడతారన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్, సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, డైమండ్‌బాబు తదితరులున్నారు.

## యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి : పల్నాడుజిల్లా కలెక్టర్

**నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త :** యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని పల్నాడు బస్టాండ్‌లో జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. డైరెక్టర్ ఝాన్సీరాణి అధ్యక్షత వహించారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు డిఎస్పీ కె.నాగేశ్వరరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. యోగాసనాలు వేశారు. యోగాసనాల వలన కలిగే ప్రయోజనాలను యోగాచార్యులు ఈ సందర్భంగా తెలియజేశారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ మే 1వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. యోగా అనేది ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని తెలియజేశారు. రోజు 30 నిమిషాల నుండి గంట పాటు యోగాసనాలు చేయాలన్నారు. యోగా చాలా ప్రాచీనమైందని, వందల సంవత్సరాల నుండి గుర్తింపు పొందిందని తెలియజేశారు. కలెక్టర్ అరుణ్‌బాబుతో పాటు ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.



## రేషన్ షాపులను బలోపేతం చేస్తాం

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: పట్టణంలోని ఎండి సాహెబ్ రేషన్ షాపులో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ రేషన్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఎండియు వాహనాల ద్వారా రేషన్‌ను పక్కదారి పట్టించిం దన్నారు. ప్రతి కార్డుదారునికి రేషన్ సక్రమంగా అందించాలన్న ఉద్దేశం తోనే ప్రభుత్వం ఎండియు వాహనాలను రద్దు చేసిందన్నారు. పాత పద్ధతిలో రేషన్ ఇవ్వడం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్‌ను పంపించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో రేషన్ షాపులను బలోపేతం చేస్తామన్నారు. పారదర్శకంగా సరుకులు కార్డుదారులకు చేరేవిధంగా నూతన టెక్నాలజీని కూడా ఉపయోగించేందుకు ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయంతో రేషన్ డీలర్ల వ్యవస్థ నిర్వీర్యం అయిందన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రతి ఒక్కరూ రేషన్ తీసుకొని జీవితాలను బాగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ రామారావు, నాయకులు మాదల వెంకటేశ్వంరావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, లక్ష్మీనారాయణచౌదరి, ఆకుల సాంబశివరావు, ఆరె ప్రసాద్, షేక్ బాజ్జి, చలమశెట్టి సీతా రామయ్య, తదితరులున్నారు.



## కొత్తపల్లిలో రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన తహశీల్దారు

**మాచర్ల, జూన్ 1 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరు (పౌర సరఫరాలు) ఆదేశాల మేరకు మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్ మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. దుకాణంలో లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు, దివ్యాంగులకు ఇళ్ల వద్దనే రేషన్ సరకులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దుకాణ నిర్వాహకులే ఇళ్ల వద్ద అందజేస్తారన్నారు. మాచర్ల పట్టణంలోని 12, 20 నంబర్ల దుకాణాల్లో రేషన్ పంపిణీని తహశీల్దారు పరిశీలించారు.



# దుర్మార్గమైన రాక్షసపాలన కూటమిదే

**-హామీలు అమలులో ప్రజలను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు**
**-ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం హేయమైన చర్య**
**-వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు**

**పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో దుర్మార్గమైన రాక్షసపాలన సాగుతోందని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు దుయ్యబట్టారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఈ నెల నాలుగో తేదీన నిర్వహించే వెన్నుపోటు దినోత్సవానికి సంబంధించిన జరిగిన సన్నాహ కార్యక్రమ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వెన్నుపోటు దినోత్సవం ఎందుకు జరపాల్సి వస్తుందంటే ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు



చేయకుండా నాడు మామ ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచినట్లు ప్రజలను కూడా వెన్నుపోటు పొడిచారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకే రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో ఈ వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సంఘటనలను ప్రజలు గుర్తిస్తూనే ఉన్నారన్నారు. అదేదో సినిమాలో నేను ఒక్కసారి చెబితే వందసార్లు చెప్పినట్లుగా ఒక్క హామీని అమలు చేస్తే వంద హామీలు అమలు చేసిన చందంగా చంద్రబాబు తీరు ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బలోపేతం చేసి ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమైందన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, నాడు-నేడు, ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత జగన్‌దేనన్నారు. అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రి అయితే జగన్ కన్నా ఎక్కువ పథకాలు ఇస్తారని ప్రజానీకం నమ్మారని, అయితే నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన ఘనత చంద్రబాబుదన్నారు. ఇప్పుడు ప్రజలు చంద్రబాబుకు ఎందుకు ఓట్లు వేశామా..?అని తమలో తాము ప్రశ్నించుకొంటున్నారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంలో కూడా కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వైకాపా గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు పోతిన మహేష్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. అందుకే నాయకులు, కార్యకర్తల అభీష్టం మేరకే నాయకుల ఎంపిక జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో పెదకాకాని, చేబ్రోలు, పొన్నూరు రూరల్ అధ్యక్షుల ఎన్నికే నిదర్శనమన్నారు. అన్ని విభాగాల్లో పూర్తిస్థాయిలో కమిటీల నియామకం చేపట్టి బలోపేతం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 18లక్షల మందికి క్రియాశీలక సభ్యత్వాలు ఇచ్చేందుకు జగన్మోహనరెడ్డి సిద్ధం చేస్తున్నారన్నారు. వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి గెలుపొందుతుందంటే అది వారి గొప్పతనం కాదని, మొదటి నుంచి ఇక్కడ ఓటమి చెందిన నాయకుడు ఊరు వదిలిపెట్టడమేకారణమన్నారు. ప్రతిపక్షంలో పార్టీని నడిపే నాయకుడు లేకపోవడమే టిడిపి పొన్నూరు కంచుకోట అయిందే తప్ప టిడిపికి ప్రజాబలం ఉండి కాదన్నారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేద్దామని, కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సభలో గుంటూరు పార్లమెంట్ సమన్వయకర్త మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, మంగళగిరి, తాడికొండ,ప్రత్తిపాడు, గుంటూరు తూర్పు సమన్వయకర్తలు దొంతిరెడ్డి వేమారెడ్డి, డైమండ్‌బాబు, బాలసాని కిరణ్‌కుమార్, నూరి ఫాతిమా ప్రసంగించారు. కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, ఎంపిపి భవనం పద్మలీల, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, ఎఎంసి మాజీ ఛైర్మను బొనిగల వేణుప్రసాద్, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ మహమ్మద్(మాము), లంకపోత పిచ్చిరెడ్డి, వట్టిప్రోలు రంగారావు, చింతలపూడి మురళీకృష్ణ, బొనిగల నాగమల్లేశ్వరరావు, యందేటి వెంకట సుబ్బయ్య, బోయిన నాగరాజు, ఆకుల రామమోహన్, భీమిరెడ్డి విజయలక్ష్మి, బోయిన శివశంకర పద్మారావు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్‌విఆర్ జేసిలో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంచే విపత్తు నిర్వహణపై శిక్షణ

**గుంటూరు విద్య,జూన్ 1,ప్రభాతవార్త :** విపత్తు సమయాల్లో ధైర్య సాహసాలతో ప్రజలను రక్షించే విధంగా ఎన్‌సిసి విద్యార్థులు తయారవ్వాలని లెఫ్టినెంట్ కల్నల్ ఎస్‌విఎస్ సుదర్శన్



పేర్కొన్నారు. స్థానిక చోడవరంలోని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో 10ఆంధ్రా గర్ల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులు నుండి జరుగుతున్న కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-1 శిక్షణా తరగతుల్లో భాగంగా రెండు రోజులపాటు ఎన్‌సిసి క్యాడెట్లకు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం చే విపత్తు నిర్వహణపై ప్రత్యేక శిక్షణను అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ మేజర్ అవినాశ్ పట్వాల్, క్యాంపు సీనియర్ జేసిఓ ఇమాం సాహెబ్ షేక్, క్యాంపు ట్రైనింగ్ జేసిఓ ఆర్.ఎస్.రాజు, క్యాంపు క్వార్టర్ మాస్టర్ జేసిఓ సూర్యకాంత్, క్యాంపు సూపరింటెండెంట్ కొల్లా రాజశేఖర్‌బాబు, కళాశాల ఎన్‌సిసి అధికారులు డాక్టర్ తారాచంద్, డాక్టర్ ఉషాక్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రేషన్ షాపులు
### పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

**యడ్లపాడు, జూన్ 1, ప్రభాతవార్త :** ప్రభుత్వం జూన్ ఒకటవ తేది నుండి ఇంటి వద్ద కాకుండా రేషన్ షాపుల వద్ద నుండే రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని, తెలపటంతో ఒకటవ తేది



అదివారం అయినా మండల పరిధిలోని 39రేషన్ దుకాణాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రారంభించారు. ప్రతి రేషన్ దారుడు జూన్ ఒకటి నుండి 15వ తేది వరకు పంపిణీ చేయు దుకాణానికి వెళ్లి తమ రేషన్ సరుకులు తీసుకోవల్సి ఉంటుంది. అంతేకాకుండా 65సంవత్సరాలు నిండి ఒంటరిగా ఉండే వృద్దులు, వికలాంగులను గుర్తించి రేషన్ దారుడు స్వయంగా సరుకులును వారి ఇంటికే చేరుస్తారు. మండల పరిధిలోని మొత్తం 17974 రేషన్ కార్డు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవల్సి ఉంటుంది. యడ్లపాడు గ్రామంలోని రేషన్ షాపు 32 ప్రారంభోత్సవ కార్యక్రమంలో తహశీల్దార్ విజయశ్రీ, డిప్యూటి తహశీల్దార్ అనురాధ, అర్ఐ సుబ్బారావు, విఆర్‌వో చారీ, సాగునీటి సంఘాల ఛైర్మన్ పోపూరి రాఘవయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలో రేషన్ పంపిణీ చేసిన సర్పంచ్ కె లలిత, టిడిపి నాయకులు గుర్రం నాగపూర్ణచంద్రరావు

**నాదెండ్ల, జూన్1,ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతనంగా చౌకధరల దుకాణాల వద్దనే బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆదివారం గ్రామ సర్పంచ్



కామినేని లలితా నాగేశ్వరరావు, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావులు ప్రారంబించారు. రేషన్ డీలర్ పూనాటి శ్రీదేవి ఇంటిదగ్గర ఈ కార్యక్రమాన్ని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుర్రం ఉపేంద్ర, కొండ్రగుంట సురేష్, గుర్రం రామారావు, పూనాటి రంగారావు, గుర్రం సింగారావు, పూనాటి కోటేశ్వరరావు, బోడి వెంకటేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తండ్రిని కోల్పోయిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన రాంబాబునాయక్

**-తక్షణ సాయంగా రూ.5వేలు, బియ్యం,నిత్యవసర సరుకులు అందజేత**
**-పిల్లల చదువు కొనసాగింపుకు పూర్తి బాధ్యతలు**

**వినుకొండ, జూన్1,ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదంలో తండ్రిని కోల్పోయి అనాధగా మిగిలిన నిరుపేద కుటుంబానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు డాక్టర్ జటావత్ రాంబాబునాయక్ దాతృ హృదయంతో అండగా నిలిచారు. ఇటీవల బొల్లాపల్లి మండలం సరికొండపాలెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మేరాజ్యోత్ కృష్ణానాయక్ కుటుంబాన్ని



ఆయన ఆదివారం పరామర్శించారు. ఆయనతో పాటు ప్రణవి గ్రూప్స్ ఆఫ్ ఛైర్మన్ విష్ణుమూర్తి నాయక్ (చౌహాన్) కూడా కార్యక్రమంలో పాల్గొని మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చి ధైర్యం చెప్పారు. రాంబాబునాయక్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదం జరిగి తండ్రిని కోల్పోవడం వల్ల మృతుడు (కృష్ణానాయక్) ఐదు మంది సంతానం అనాధులుగా మిగిలారని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. తక్షణ సాయంగా రూ. 5వేలు నగదు, బియ్యం, వంటసామాన్లు, నిత్యవసర సరుకులు మృతుని కుటుంబానికి రాంబాబునాయక్ అందజేశారు. అలాగే పిల్లల చదువులు కొనసాగించేందుకు కూడా పూర్తి బాధ్యతలు తీసుకుంటామని ప్రకటించారు. మృతి చెందిన మేరాజ్యోత్ కృష్ణానాయక్ చిత్రపటానికి నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అదే విధంగా గ్రామంలో యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు మొదటి



బహుమతి రాంబాబునాయక్ రూ. 15000 అందజేశారు. ద్వితీయ బహుమతి రూ. 7000 ప్రణవి గ్రూప్స్ ఆఫ్ ఛైర్మన్ విష్ణుమూర్తి నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాంబాబునాయక్, విష్ణుమూర్తి నాయక్‌లు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు. క్రీడల్లో గెలుపోటములు సహజమైనవి క్రీడాస్ఫూర్తితో మెలగాలన్నారు. అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్, వినుకొండ టౌన్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావునాయక్, డాక్టర్ కోటేష్‌నాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ రంగానాయక్, గ్రామ పెద్దలు జాన్‌బాబునాయక్, బాణావత్ రవినాయక్, మూడావత్ రమేష్‌నాయక్, కాట్రవత్ నాగేశ్వరరావు నాయక్, టోర్నమెంట్ ఛైర్మన్ మూడావత్ శివానాయక్, హర్షవర్ధన్ నాయక్, కమిటీ సభ్యులు, గ్రామ యూత్, రాంబాబునాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలో రేషన్ పంపిణీ
### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**చేబ్రోలు(పొన్నూరు), జూన్ 1,ప్రభాతవార్త:** కార్డుదారులందరికీ సక్రమంగా రేషన్ పంపిణీ చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పాత పద్ధతిలో రేషన్ షాపుల వద్దే రేషన్‌ను అందజేస్తుందని ఎమ్మెల్యే



ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎండియు ఆపరేటర్ల ద్వారా రేషన్ పంపిణీ చేశారన్నారు. అయితే ఎక్కువ శాతం మంది రేషన్ షాపుల ద్వారా రేషన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఎండియు వాహనాల ద్వారా రెండు, మూడు రోజుల మాత్రమే రేషన్ తీసుకునే అవకాశం ఉండేదన్నారు. పాత పద్ధతిలో రేషన్‌ను 15రోజులపాటు అందజేస్తారన్నారు. ఎవరి వద్దనైనా రేషన్ తీసుకునేందుకు డబ్బులు లేకపోతే గతంలో ఇబ్బందులుండేవన్నారు. అయితే ప్రస్తుత టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత పద్ధతిని తీసుకుని రావడం ద్వారా కొంచెం ఆలస్యంగానైన కార్డుదారులు రేషన్ పొందే అవకాశం ఉండేదన్నారు. ప్రజలు కోరుకున్న విధంగా, వారికి ఏది అవసరమో తెలుసుకొని వారికి సేవ చేసేందుకు ఏర్పడ్డ ప్రభుత్వమే టిడిపి ప్రభుత్వమన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని పాతరెడ్డి పాలెం 36వ నెంబరు చౌక డిపోలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ రేషన్ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసశర్మ, టిడిపి చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, ప్రధాన కార్యదర్శి అనంతలక్ష్మి, జనసేన అధ్యక్షుడు చందు శ్రీరాములుత దితరులు పాల్గొన్నారు.

## నూతన హెచ్‌ఎంను అభినందించిన పూర్వఉపాధ్యాయులు

**కారంపూడి, జూన్ 1 ప్రభాతవార్త:** కారంపూడి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కొత్తగా నియమితులైన ప్రధానోపాధ్యాయులు శివశేషిరెడ్డిని పూర్వ ఉపాధ్యాయులు కలిసి అభినందనలు తెలిపారు. ఇదే పాఠశాలలో 2006 నుంచి 2008 వరకు



పనిచేసిన ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసి పేరు ప్రఖ్యాతులు తేవాలని వారు ఆకాంక్షించారు. తనను కలిసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విఆర్‌ఓ సంఘ రాష్ట్ర అధ్యక్షుడిని అని చెప్పుకుంటున్న భూపతిరాజు చౌకబారు మాటలు మానుకోవాలి
### -విఆర్‌ఓ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

**చిలకలూరిపేట, జూన్1,ప్రభాతవార్త:** గ్రామ రెవెన్యూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని అని చెప్పుకుంటూ తిరుగుతున్న భూపతిరాజు రవీంద్రరాజు చేస్తున్న చౌకబారు మాటలు మానుకోవాలని పల్నాడుజిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ రామారావు, నర్సింగ రావులు ఆదివారం మండిపడ్డారు. నోరు అదుపులో ఉంచుకొని మట్లాడటం నేర్చుకోవాలని, స్థాయిన మరిచి చౌకబారు విమర్శలను ఎపిజెఎసి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుపై చేస్తే ఊరుకోబోమని వారు హెచ్చరించారు. ఆయనను విమర్శించే స్థాయి భూపతిరాజుకు లేదని వారు తెలిపారు.



బొప్పరాజుకు, భూపతిరాజుకు నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అది తెలుసుకొని మాట్లాడాలని వారు తెలిపారు. బొప్పరాజు ఎదుగుదల చూసి ఓర్వలేక ఇలాంటి చౌకబారు మాటలు మానుకోవాలని, చెప్పుడు మాటలు విని తప్పుడు స్టేట్‌మెంట్లు ఇవ్వవద్దని తెలిపిన వారిలో జిల్లా సంఘ నాయకులు యువరాజు, జయరాజు, హుస్సేన్, పేరయ్య, సైదులు, జనయ్య, దేవదానం, ప్రతాపరెడ్డి, రాజు, ఆనందయ్య, ప్రేమయ్యలు ఉన్నారు.

## రాష్ట్రంలో ఎక్కడా చూసినా అధికార పార్టీ దోపిడి, ధౌర్జన్యాలే: మాజీ ఎమ్మెల్యే బొల్లా


**వినుకొండ, జూన్1,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడ చూసినా అధికార పార్టీ నాయకుల దోపిడి, ధౌర్జన్యాలు అధికమయ్యాయని, సీఎం పూర్తవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి విచ్చలవిడిగా అక్రమ మద్యం, అక్రమ



చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దారుణంగా వెన్నుపోటు పొడిచారని వినుకొండ వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు. ఆదివారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది ఇసుక, రేషన్ వ్యాపారాలు చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ నిరంకుశత్వాన్ని నిరసిస్తూ ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వైకాపా ఆధ్వర్యంలో జూన్ 4న చేపట్టిన వెన్నుపోటుదినం ర్యాలీలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు.

## నిబద్ధత గల ప్రజా సేవకుడు గుత్తికొండ ధనుంజయ

**మంగళగిరి, జూన్ 1, ప్రభాతవార్త :** మంగళగిరి సాహితీ కళా వేదిక కన్వీనర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర చేనేత నాయకులు గుత్తికొండ ధనుంజయ రావు ఒక నిబద్ధత గల



ప్రజాసేవకుడని ఆంధ్ర నాట కళా సమితి అధ్యక్షులు నాన్నపనేని నాగేశ్వరరావు కొనియాడారు. మంగళగిరి నాంచారమ్మ ప్రాంగణంలోని భావనారుషిస్వామి దేవస్థానం వద్ద మంగళగిరి సాహితీ కళావేదిక కో కన్వీనర్ గోలి మధు ఆధ్వర్యంలో జరిగిన ధనుంజయ పుట్టిన రోజు వేడుకల్లో ఆయన మాట్లాడారు. రాజకీయాలలో కూడా ధనుంజయ ఒకే పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారన్నారు. మంగళగిరి బుద్ద విహార వ్యవస్థాపక అధ్యక్షులు రేఖ కృష్ణార్జున రావు మాట్లాడుతూ, రాజకీయ సేవలో నాలుగు దశాబ్దాలకుపైగా నిబద్ధతగా, నిలకడగా సేవలందించటం అభినందనీయమన్నారు. పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు మాట్లాడుతూ, ధనుంజయ రావు మంగళగిరి నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉన్న చేనేత కమ్యూనిటీకి చెందిన పేదలను ఆదుకోవటంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. తను నమ్ముకున్న పార్టీకి అంకితభావంతో గత 43 సంవత్సరాలుగా సేవలందించడం అభినందనీయమన్నారు. ముందుగా గోలి మధు ఏర్పాటు చేసిన కేకును గుత్తికొండ ధనంజయ రావు, విజయ దంపతులు కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోలి మధు ప్రముఖ చిత్రకారుడు దాకోజు శివప్రసాద్ (తెలుగుదేశం పార్టీ లోగో సృష్టికర్త)తో గీసిన ఫొటోను ధనుంజయ రావు కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నాదుల వరప్రసాదరావు, మార్కండేయ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు జన్నాదుల బాబు శివప్రసాద్, మంగళగిరి పట్టణ పద్మశాలియ బహుతమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు చింతక్రింది కనకయ్య, దామర్ల కుబేర స్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, సహాయ కార్యదర్శి రామనాథం పూర్ణచంద్రరావు, వంగర పెద లక్ష్మయ్య, మంగళగిరి సాహితీ కళావేదిక సభ్యులు తాటిపాముల లక్ష్మీ పెరమాళ్ళు, పిరమిడ్ ధ్యాన గురువు ఆకురాతి శంకరరావు, గోలి మోహన రావు, అల్లక తాతారావు, భూపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం

**చిలకలూరిపేటటౌన్, జూన్1,ప్రభాతవార్త:** పట్టణ ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవీసేవాసంఘ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరి జ్ఞానమందిరం నందు ఆదివారం ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ కుప్పాల సాయిజగదీశ్వరి అన్నిరకాల వ్యాధులకు సంబందించి పరీక్షలు చేసి శిబిరంలో పాల్గొన్న వారందరికి ఉచితంగా మందులు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి జగదీశ్వరిని సంఘ



నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవీసేవాసంఘ అధ్యక్షులు కొత్త కోటేశ్వరరావు, కొత్తకుమారి, ప్రధాన కార్యదర్శి రాచమల్లు సూర్యారావు, కోశాధికారి భవనాశి కోటేశ్వరరావు, నాయకులు చేవూరి కృష్ణమూర్తి, ఆలపాటి కాలేషా, కొత్తూరి కృష్ణకుమార్, కుప్పాల గౌరిశంకర్, బి సాంబశివరావు, కె రాధాకృష్ణ, యం గోపాల్, సేవాసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్తు సరఫరా నిలిపివేయూ ప్రాంతాలు

**చిలకలూరిపేట, జూన్1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని యడవల్లి, కట్టుబడివారిపాలెం గ్రామాలలో విద్యుత్‌లైన్లు మరమ్మత్తుల కారణంగా సోమవారం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు గృహ, వ్యవసాయ, వాణిజ్య పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ ఆదివారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## డిపోల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ
### పెదవడ్లపూడిలో ప్రారంభమైన రేషన్ దుకాణం

**మంగళగిరి, జూన్ 1, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చేస్తోందని, కార్డుదారులు వారికి కుదిరిన సమయంలో వచ్చి సరుకులను అందుకోవచ్చునని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సూచించారు.



గ్రామంలో ఆదివారం రేషన్ డిపో ప్రారంభ కార్యక్రమంలో జవ్వాది కిరణ్ చంద్ తో పాటు మంగళగిరి తహసిల్దార్ దినేష్ రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్డుదారులు రేషన్ డిపోల వద్ద సరుకులను అందుకోవాలని తెలిపారు. దివ్యాంగులు, వృద్దులకు నేరుగా ఇంటికి వెళ్లి ప్రభుత్వం సరుకులు అందజేయాలని నిర్ణయించిందని తెలిపారు. 15వ తేదీ వరకు రేషన్ సరుకులను అందజేస్తారని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12:00 వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల మధ్య రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుందని తెలిపారు. కార్డుదారులు తమకు కుదిరిన వేళల్లో రేషన్ సరుకులు అందుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్యమాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో విద్యావ్యవస్థ వేగంగా అభివృద్ధి

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త :** భారతదేశంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 మార్గదర్శకత్వంలో విద్యావ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని నెక్ట్‌వేవ్, ఎన్‌ఐఏటి కో ఫౌండర్, సిఇఓ రాహుల్ అత్తులూరి అన్నారు. యుజిసి, ఏఐసిటిఇ లు విద్యా నైపుణ్యం కోసం పలు చర్యలు చేపట్టాయన్నారు. ఈ ఆశయాన్ని వేగంగా అమలు చేయడానికి నెక్ట్‌వేవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ టెక్నాలజీస్ ప్రారంభించిన యూనివర్శిటీ భాగస్వామ్య మోడలన/ పలు యుజిసి అప్రూవ్ యూనివర్శిటీలు అమలు చేస్తున్నాయన్నారు.

## రెటినోబ్లాస్టోమా కంటిక్యాన్సర్‌పై ఎల్‌విపిఈఐ అవగాహన పరుగు

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త :** ప్రపంచ రెటినోబ్లాస్టోమా అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని విజయవాడలోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో బిఆర్‌టిఎస్ రోడ్డులో వైటథాన్ పరుగును ఆదివారం నిర్వహించగా సిద్దార్ధ అకాడమి ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ విసి ప్రొ వెంకటేశ్వరరావు పరుచూరి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతే ఈ అవగాహన ర్యాలీలో పాల్గొనడం సంతోషంగా వుందన్నారు. ప్రతిఒక్కరు రెటినోబ్లాస్టోమా వ్యాధిపై అవగాహన కలిగి వుండాలన్నారు. ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల విజయవాడ హెడ్ డా అనసూయ గంగూలి మాట్లాడుతూ ప్రజలంతా రెటినోబ్లామా గురించి తెలుసుకుని తమ తల్లితండ్రులకు కూడా తెలపాలన్నారు.

## కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డి ప్రదానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్1, ప్రభాతవార్త: వర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన గ్రంథం సమర్పించినందుకు సింహాద్రి మల్లిఖార్జునరావుకు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు పరిశోధన పర్యవేక్షణలో ఇమ్‌ప్రూవ్‌డ్ మెథడాలజీస్ ఫర్ క్లౌడ్ వర్క్‌లోడ్ ప్రిడిక్షన్ యూజింగ్ మెషీన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ మెథడ్స్ అనే అంశంపై మల్లిఖార్జునరావు పరిశోధన చేశారు



## శేషిరెడ్డికి ఘనసత్కారం

**కారంపూడి, జూన్ 1 ప్రభాతవార్త:** కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులుగా నియమితులైన శేషిరెడ్డికి సత్యసాయి భజన సేవాసమితి సభ్యులు ఆదివారం ఘనంగా సత్కరించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి, ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొంది, జిల్లా సత్యసాయి సేవాసమితి బాలవికాస్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శేషిరెడ్డికి సన్మానం చేశారు. కార్యక్రమంలో వెచ్చా వరలక్ష్మణరావు, తుమ్మెపల్లి నాగేశ్వరరావు, ఆతుకూరి గోపి, ఎస్పీఆర్ కృష్ణ తదితరులు ఉన్నారు.



# లాభసాటి వ్యవసాయమే ప్రభుత్వ ధ్యేయం

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**చేబ్రోలు(పొన్నూరు), జూన్ 1,ప్రభాతవార్త:** రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే కూటమి ప్రభుత్వం



యొక్క ప్రధానోద్దేశమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండల టిడిపి కార్యాలయంలో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 80శాతం రాయితీతో బ్యాంకుల ద్వారా యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్లను అందజేస్తుందన్నారు. తద్వారా రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేయవచ్చన్నారు. గత ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందన్నారు. రైతు అవసరాలను గుర్తించి పనిచేసే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. శ్రీ స్కంద కిసాన్ డ్రోన్ సిహెచ్‌సి సభ్యుడు అద్దంకి శ్రీనివాసరావు, అద్దంకి శివరామయ్య, ఉయ్యూరు నాగరాజు, ఉయ్యూరు శ్రీనివాస్, బెల్లపు శ్రీనులకు కిసాన్ డ్రోన్‌లను పంపిణీ చేశారు. ఈ డ్రోన్ మొత్తం ఖరీదు రూ.9.80లక్షలు కాగా 80శాతం రాయితీతో రూ.7.84లక్షలు, రైతు వాటా రూ.4.90లక్షలు, బ్యాంకు లోను రూ.2.94లక్షలతో ఈ డ్రోన్‌ను లబ్దిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డ్రోన్ ఆపరేటింగ్ చేసే విధానాన్ని పరిశీలించారు. డ్రోన్‌ను నరేంద్రకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. వ్యవసాయశాఖ ఎడిఎ వి.రామకోటేశ్వరి, మండల వ్యవసాయాధికారి శ్రీనివాసనాయక్, నాయకులు మైలా వెంకట రామరాజు, చందు శ్రీరాములు, అనంతలక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్‌మైండ్స్ కాలేజిలో దేవీ అహల్యాబాయి త్రిశతాబ్ధి జయంతి వేడుకలు

**గుంటూరు విద్య,జూన్ 1,ప్రభాతవార్త :** గుంటూరులోని మాస్టర్‌మైండ్స్ కాలేజీలో లోకమాత,దేవీ అహల్యాబాయి త్రిశతాబ్ధి జయంతి వేడుకల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చివరిరోజు జ్యోతులను వెలిగించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాటా్లడుతూ లోకమాత అహలా్యబాయ్ నర్మదా నదీ తీరాన మహేశ్వర్ అనే ప్రదేశాన్ని రాజధానిగా చేసుకొని 30సంవత్సరాలు కరువు కాటకాలు లేకుండా ప్రజలకు సేవా,న్యాయం ఈ రెండింటి చేతనే చక్కటి సుపరిపాలన అందించారన్నారు.మహిళా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరీ మాట్లాడుతూ 300సంవత్సరాల క్రితమే మద్యపాలన



నిషేధాన్ని అమలుచేసిన ధీరోదాత్త వీర వనితి అని ప్రశంసించారు. ప్రధాన వక్త సీనియర్ నాయకులు తాడువాయి రామకృష్ణ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ అహల్యాబాయి స్ఫూర్తితో కాశీ, టఅయోధ్యలతోపాటు ఘృషే శ్వర్,కేదార్‌నాథ్,బద్రీనాథ్ ఆలయాల పునర్ వ్యవస్థీకరణకు కారకురాలు అదే విధమైన దేశానికి సుపరిపాలన,దేశ ఆధ్యాత్మికత పరంపరను కాపాడటం,సంస్కృతి సాంప్రదాయాలు పాటించే విధంగా ప్రజలను వాటి కార్యక్రమాల్లో అనుమతించడం వంటివి అన్ని కూడా మన నరేంద్రునికి నిజమైన స్ఫూర్తిదాత అని మాస్టర్‌మైండ్స్ కళాశాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన ప్రసంగం అందర్ని అబ్బుర పరిచింది.కార్యక్రమంలో బిజెపి నాయకులు పాలపాటి రవికుమార్ గౌడ్,వెలగలేటి గంగాధర్ రేణుకాదేవి, గంగాభవాని, మాధవరెడ్డి,తిరుపతి రాయుడు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరుతూర్పు, జూన్1,ప్రభాతవార్త:** నేటి తరానికి స్టడీ, స్పోర్ట్స్, స్కిల్స్ ప్రధానమని, అప్పుడే పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించగలరని .గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు.




గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో ఏపీ, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన షటిల్ టోర్నీ విజేతలకు ఆదివారం ఎమ్మె నసీర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు కేవలం వ్యాయామానికి మాత్రమే కాదని, ఇవి భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలని సూచించారు. క్రీడలతో టీమ్ వర్క్ అలవడుతుందని, ఇది విజయానికి దోహదం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రీడల కోటాను 3 శాతం పెంచారని వివరించారు. గుంటూరులో బ్రహ్మానంద రెడ్డి స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని రకాల క్రీడలను ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వెంకటేశ్వర రావు, కోచ్ అహ్మద్, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, కార్పొరేటర్ మీరావలి, జాగర్లమూడి శ్రీనివాసరావు, ఇత్రి సాయి, రియాజ్, గుడిపల్లి వాణి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టరు ఆవిష్కరణ

**మంగళగిరి, జూన్ 1, ప్రభాతవార్త :** చంద్రబాబు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూన్ 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఖివెన్నుపోటు దినంఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు



మంగళగిరి వైసీపీ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ప్రకటించారు. మంగళగిరి బైపాస్ రోడ్డు నందుగల వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి ఆదివారం ఖివెన్నుపోటు దినంఖి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు మాట్లాడుతూ, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ప్రజల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోని దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఇటువంటి పాలనను ఎప్పుడూ చూడలేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఈ వైఖరిని ప్రశ్నిస్తూ, వైసీపీ తలపెట్టిన ఖివెన్నుపోటు దినంఖి నిరసన కార్యక్రమాల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరిపిస్తామని చెప్పారు. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లోకి నెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోందని, ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను దారుణంగా మోసం చేయడం చరిత్రలో ఎన్నడూ జరగలేదని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకు రాష్ట్రంలో భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారని విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు పచ్చల రత్నకుమారి, ఈదులమూడి డేవిడ్ రాజు, మంగళగిరి మండలం రూరల్ అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడి బోయిన శివ గోపయ్య, తాడేపల్లి మండల అధ్యక్షుడు అమరా నాగయ్య, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మొహిద్దీన్, మంగళగిరి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు మాదాల గోపికృష్ణ, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి లేళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం

**గుంటూరు కల్చరల్, జూన్ 1,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రపంచ స్కిజోఫ్రేనియా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య సభలో ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ సురేష్ కుమార్ ప్రధాన వక్తగా పాల్గొన్నారు.ఈ వ్యాధి ఒక తీవ్రమైన మానసిక రుగ్మతను సూచిస్తుందని,ఈ వ్యాధితో బాధపడే వ్యక్తులు రియాలిటీని నిజమైనది మరియు ఏది కాదు అనే దాని మధ్య తేడాను గుర్తించడంలో ఇబ్బంది పడుతుంటారన్నారు.కాటూరి వైద్యశాల డాక్టర్ ఎన్.సంజయ్ మాట్లాడుతూ పెద్దవారిలో ఎక్కువగా కనబడే మరొక మానసిక సమస్య అల్జీమర్స్ అనే మతిమరుపు సమస్య అని,ఇది సాధారణంగా 60ఏళ్ళు పైబడిన వారిలో కనబడు తుందన్నారు.

# ప్రభుత్వ రేషన్ దుకాణాలు పునఃప్రారంభం

**మాచర్ల, జూన్ 1 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని 9, 13, 15 వార్డుల్లో ప్రభుత్వ రేషన్ దుకాణాలను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా తెదేపా సీనియర్



నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ వాహనాల పేరుతో భారీ కుంభకోణానికి పాల్పడిందని విమర్శించారు. ప్రతినెల వాహనాలతో రేషన్ పంపిణీ పేరుతో ఒకటి రెండు రోజులు హడావిడి చేసి పేదల బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. పేద ప్రజలకు తీవ్రస్థాయిలో అన్యాయం చేశారని తప్పుబట్టారు. గతంలో తెదేపా ప్రభుత్వం ప్రతినెలా సమయానుకూలంగా రేషన్ దుకాణాలు తెరచి ప్రజలకు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వంలో మూతపడిన రేషన్ దుకాణాలను తిరిగి తెరవడం సంతోషకరమని పేర్కొన్నారు. రేషన్ దుకాణాలకు రాలేని వృద్ధులు, వికలాంగులకు రేషన్ దుకాణ నిర్వాహకులే ఇంటికి వెళ్లి సరకులు ఇస్తారన్నారు. రేషన్ సరకులు వద్దన్నవారికి నేరుగా డబ్బులు ఇచ్చేవిధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గతంలో కాంగ్రెస్, వైకాపా ప్రభుత్వాలు అమలు చేయలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రతిపక్ష పార్టీ అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని వర్ణం చేశారు. మూడు వేలుగా ఉన్న పింఛను కాస్తా 4000కు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. త్వరలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. బడులు తెరిచేలోపే తల్లికి వందనం డబ్బులు తల్లుల ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు ప్రకటించిన విషయం గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆరిఅ అనిల్, పీఆర్వో నాగేశ్వరరావు, మంజుల వెంకటేశ్వర్లు, బండ్ల బ్రహ్మం, తిక్కా కొండలు, గోలి వెంకటేశ్వర్లు, భవానీబాయి, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు,వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటి వద్దకే పంపిణీ : తెనాలి సబ్ కలెక్టర్

కొల్లిపర,జూన్ 1 ప్రభాతవార్త: రేషన్ సరుకులు విషయంలో దివ్యాంగులు,వృద్ధులు ఆందోళన చెందవద్దని డీలర్లు మీ ఇంటి వద్దకే తెచ్చి అందజేస్తారని తెనాలి సబ్ కలెక్టర్ సంజనాసింహ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని తూములూరు గ్రామంలో రేషన్ షాపును ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఆమె సమస్యలు అడిగి



తెలుసుకున్నారు.ఈ పాస్ విషయంపై తంబు పడనివారికి ఐరిష్ ద్వారా రేషన్ సరుకులు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.తహశీల్దార్ వెంట గుమ్మడి సిద్ధార్థ,ఆర్ఐ వంశీకృష్ణ,విఆర్‌ఓలు ప్రకాష్,శాంతిరాజు,జనసేన నాయకులు అడపా నారాయణరెడ్డి,టీడీపీ నాయకులు కొల్లి కోటిరెడ్డి,భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు కొండా కిషోర్‌రెడ్డి ఉన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

## గురజాల శాసనసభ్యుడు యరపతినేని

**పిడుగురాళ్ల, జూన్ 1 ప్రభాతవార్త:** కడప జిల్లాలో ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించిన మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి





హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆనాడు అన్న నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే దేవుళ్లని అన్నారు. ఈనాడు ఏర్పడి కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా నడుస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని కులాలకు కమ్యూనిటి హాల్స్ నిర్మాణానికి రూ. 10.70 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పింఛన్ 31వ తారీఖున ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 అంటూ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారని, అయినా ఇంకా ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సిగ్గు రాలేదని అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన దౌర్జన్యాలు, దుర్మార్గాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసిన దుర్మార్గాలకు సపోర్ట్ చేసిన ఐఏఎస్ అధికారులు జైలు పాలయ్యారన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మీ జేబులు నింపుకోవడానికి చీప్ లిక్కర్ తయారు చేసి ఎన్నో కుటుంబాల ఆరోగ్యాలను సర్వనాశనం చేశారన్నారు. రాష్ట్రంలోని రోడ్లు పాడైపోయినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని, దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకటసుబ్బారావు, డాక్టర్ పొన్నం నాగమల్లికార్జునరావు, సయ్యద్ అమీర్ అలీ, కనిగిరి శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తురకా వీరస్వామి, పిల్లి చెన్నారావు, షేక్ బాబావలి, గండికోట వెంకటేశ్వర్లు, జనసేన నేత రమేష్, బీజేపీ నేత ఆత్మకూరు కాశి తదితరులు పాల్గొన్నారు.

**పేదల పాలిట సంజీవని సీఎం రిలీఫండ్**

సీఎం రిలీఫండ్ పేదల పాలిట సంజీవని అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకొని, ఆర్థిక స్థోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో పేద ప్రజలకు సీఎం రిలీఫండ్ బాసటగా నిల్తుందన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం 26 మంది లబ్దిదారులకు రూ. 43,80,552 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

**రేషన్ దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని:** రాష్ట్ర ప్రభుత్వం ఎండీయూ వాహన వ్యవస్థను రద్దు చేయడంతో ఆదివారం పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పునఃప్రారంభించారు. ఆంధ్రాబ్యాంకు ఎదురు బజారు 20వ వార్డులోని రేషన్‌షాపును ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించి నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిత్యావసర సరుకులు అందించాలని డీలర్లకు సూచించారు. అవకతవకలకు పాల్పడితే షాపులను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ మధుబాబు, మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్‌బాబు, సుతార్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బొప్పూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పదవీ విరమణ

**చిలకలూరిపేట, జూన్1, ప్రభాతవార్త :** మండలంలోని బొప్పూడి గ్రామంలో ఉన్న పూసల సుబ్బయ్య, గుంటు వెంకటప్పయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బొప్పూడి వెంకటేశ్వర్లు శనివారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, హైస్కూల్ స్థల దాతలు పూసల యోగేశ్వరరావు, పూసల మణిప్రసాద్, గుంటు మస్తానయ్య, మాజీ సర్పంచ్ పూసల హరిబాబు, అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు, యడ్లపాడు ఎఎస్ఐ



రవిచంద్రబాబు, ఎస్‌యంసి చైర్మన్ క్రాంతికుమార్,కుటుంబసభ్యులు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పదవి విరమణ చేసిన బొప్పూడి వెంకటేశ్వర్లు 2025 10వ తరగతి పరీక్షలలో 500 మార్కులకు పైగా సాధించిన 14మంది విద్యార్థిని, విద్యార్థులకు 25వేల రూపాయిల నగదు, జ్ఞాపికలను ఈ సందర్భంగా అంద చేశారు.

# జిడిసిసిబి మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లుకు మాతృవియోగం

**చిలకలూరిపేట, జూన్1, ప్రభాతవార్త:** జిడిసిసిబి మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మానం వెంకటేశ్వర్లు మాతృమూర్తి మానం మాణిక్యమ్మ (89) ఆదివారం స్వర్గస్తులయ్యారు. ఆమె అంతిమ యాత్ర సోమవారం ఉదయం గుంటూరు నగరంలోని ఎటుకూరి రోడ్డుకు సమీపంలోని హుడా రోడ్డులో కమ్మశేషయ్య గ్రౌండ్‌నందుగల మానం వెంకటేశ్వర్లు సోదరుడి నివాసం నుంచి బయలుదేరుతుందని వారి కుమారులు మానం కోటేశ్వరరావు, మానం నారాయణస్వామిలు ఆదివారం తెలిపారు. ఆమె మృతిపట్ల మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, టిడిపి



నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, బండారుపల్లి సత్యనారాయణ, గుర్రం నాగపూర్ణచంద్రరావు, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, పార్టీ నాయకులు సంతాపం వెలిబుచ్చారు.

# రేషన్ సరుకుల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ తోట శ్రీనివాసరావు

**రాజుపాలెం, జూన్ 1 ప్రభాతవార్త :** మండలంలోని చౌటపాపాయపాలెం ఆర్‌ఆర్ సెంటర్ గ్రామంలో రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఎండలో నిలబెట్టి సరుకులు ఇచ్చేవారన్నారు. వాహనం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజల బాధలను కూటమి ప్రభుత్వం గుర్తించిందన్నారు. ప్రతి నెల 1వతేదీ నుండి 15వ తేదీ వరకు



ఉదయం, సాయంత్రం వేళల్లో రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయన్నారు. లబ్దిదారులకు అనుకూలమైన సమయానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా రేషన్ తీసుకెళ్ళవచ్చన్నారు. 65 ఏళ్ళ పైబడిన వారికి ఇంటి వద్దకే రేషన్ సరుకులు తీసుకెళ్తారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, పౌరసరఫరాలశాఖామంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట నరసయ్య, తోట శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటస్వామి, రత్తయ్య, కావూరి కోటయ్య, పి.నాగరాజు, చట్ల దేవదాసు, అంజిరెడ్డి, శ్రీను, నరసింహారావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని మన్యం రెసిడెన్సీలో ఆదివారం జరిగిన జోరిగే వారి పుష్పాలంకరణ వేడుకకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా వెంట వివిధ హోదాలలో ఉన్న జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు ఉన్నారు.

# బ్రిటిష్ నేషనల్ యూనివర్సిటీ (డిఎస్సీ) డిగ్రీ అందుకున్న వీర రాఘవయ్య

**పెదనందిపాడు జూన్ 1 (ప్రభాతవార్త)** పెదనందిపాడు పి. ఏ.యస్ కళాశాల లో ఎమ్ సి ఎ హెచ్.ఓ.డి మరియు ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న డా.జి వీర రాఘవయ్య పోస్ట్ డాక్టరల్ రీసెర్చర్ గా హెల్త్ మెడికల్ ఆఫీసర్, మినిస్టర్ ఆఫ్ హెల్త్, గవర్నమెంట్ అఫ్ శ్రీలంక.,డా. చుభ అవో.,చైర్మన్, నాగాలాండ్ స్టేట్ కార్పొరేట్ మార్కెటింగ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్, గవర్నమెంట్ అఫ్ నాగాలాండ్. డా. జి వీర



క్వాంటుం క్రిప్టోగ్రఫీ మరియు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అప్లికేషన్ లో నేషనల్ మరియు ఇంటర్నేషనల్ లో ప్రచురించిన పరిశోధనా పత్రాల ద్వారా సబ్మిట్ చేసిన తీసిస్ కు లండన్ లోని ప్రతిష్టాత్మకమైన "బ్రిటిష్ నేషనల్ యూనివర్సిటీ అఫ్ క్వీన్ మేరీ" నుండి గౌరవ డాక్టర్ అఫ్ సైన్స్ ( డి.ఎస్సీ) డిగ్రీ ని అవార్డు చేయటం జరిగినది. ఈ సందర్భంగా తమిళనాడు లోని పెరంబలూరు జిల్లా "శ్రీరంగం" దగ్గర స్థాపించిన వారి అనుభంద సంస్థ "డి.కె ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్" లో జూన్ 1 ఆదివారం జరిగిన "గ్లోబల్ సమ్మిట్ ఆన్ ట్రాన్స్ఫర్ మేటివ్ మల్టీ డిసిప్లేనరీ డెవలప్మెంట్ కమ్ కాన్వకేషన్ ఫెస్ట్" లో పాల్గొన్న ముఖ్య అతిదులు డా. క్రిష్ నాద పతిరాజ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మినిస్టరీ అఫ్ ఫైనాన్స్ ఎకానమిక్ డెవలప్మెంట్, గవర్నమెంట్ అఫ్ శ్రీలంక., ప్రొఫెసర్ డా. రఘునాథ్ పరక్కల్., డీన్, కాలిఫోర్ నియా పబ్లిక్ యూనివర్సిటీ, డెలావర్, యు.ఎస్.ఎ., ప్రొఫెసర్ డా. ఎమ్ పాండ్యన్. ,డా. ఎమ్. ఎస్ స్వామినాధన్ అగ్రి కల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ తంజావూరు, తమిళనాడు.. డా. జె ఎ తరంగ చెండిమల్. జయసింగే.,కమ్యూనిటీ అఫ్ రాఘవయ్య కు హయ్యర్ డాక్టరల్ డిగ్రీ, "డాక్టర్ అఫ్ సైన్స్ (డి.ఎస్సీ)"ని అందించినారు. ఈ సందర్భం గా డా.జి వీరరాఘవయ్య మాట్లాడుతూ ఈ రోజు తన ఎకడమిక్ కెరియర్ లో ఎప్పటికీ మరచిజపోలేని రోజు అని,డాక్టర్ అఫ్ సైన్స్ డిగ్రీ అందుకోవటం పట్ల ఆనందాన్ని వ్యక్త పరుస్తూ, తన పోస్ట్ డాక్టరల్ రీసెర్చ్ జర్నీ లో సహకరించిన ఏ.ఎన్.యు ప్రొఫెసర్ ఆర్ శివరామ ప్రసాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె గంగాధర్. పి ఏ యస్ కళాశాల యాజ మాన్యానికి, కుటుంబ సభ్యులకు మరియు కాన్వకేషన్ ఫెస్ట్ లో పాల్గొన్న అతిధులకు ధన్యవాదములు తెలియ చేశారు. డి ఎస్సీ డిగ్రీ అందుకున్న వీర రాఘవయ్య కు .కళాశాల పాలక వర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ, సెక్రటరీ కరెస్పాండంట్. మరియు విజ్ఞాన సంస్థల అధినేత డా. లావు రత్తయ్య,జాయింట్ సెక్రటరి నర్రా బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ మండడి చలపతి రావు, ట్రెజరర్ లావు అదిశేషయ్య, పాలక వర్గ సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎమ్.సి.ఎ స్టాఫ్ మరియు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియ చేశారు.

# రేషన్ షాపును ప్రారంభించిన కన్నా నాగరాజు

**సత్తెనపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని రెంటపాళ్ళ, పాకాలపాడు గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తనయుడు కన్నా నాగరాజు రేషన్‌షాపులను ప్రారంభించారు. కార్యక్రమంలో వారి వెంట ఆళ్ళ అమరేశ్వరరావు, సత్యనారాయణ, కోమటినేని శ్రీనివాసరావు, వక్కంటి అజయ్, సదనం హరి, రవిచంద్ర, అంబిక, నన్నేసా పాల్గొన్నారు. కన్నా నాగరాజు మాట్లాడుతూ ప్రతి నెల 1వతేదీ నుండి 15వతేదీ వరకు ఉదయం,



సాయంత్రం వేళల్లో రేషన్ షాపులలో సరుకులను తీసుకోవచ్చన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొన్నారని తెలిపారు. అవినీతిని అరికట్టేందుకే ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జరుగుతుందని కన్నా నాగరాజు తెలియజేశారు. కార్యక్రమంలో కన్నా నాగరాజు వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# జూన్ 4 వెన్నుపోటు దినం : మాజీ ఎమ్మెల్యే కాసు

గురజాల, జూన్ 1 ప్రభాతవార్తః కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడాదవుతున్నా హామీలను నెరవేర్చకపోవడంతో వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినం కార్యక్రమం



నిర్వహిస్తున్నట్లు గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గురజాల నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వంలో రూ. 500 కోట్లతో మెడికల్ కళాశాల తీసుకొచ్చి 90 శాతం పూర్తి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అంగుళం ముందుకు కదల్లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇంత వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. గురజాలలో వైసీపీ హయాంలో దూబచెరువును అభివృద్ధి చేస్తే ఇప్పుడు గంజాయి విక్రయించడం, తాగడం వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. నియోజకవర్గంలో తాగునీరు ఇవ్వడంలో విఫలమై డయేరియా కారణంగా ఏడుగురు చనిపోయారన్నారు. పురుగుల మందు, సారా తాగి కాకుండా చనిపోలేదని, మంచినీరు తాగి చనిపోయారని ఎద్దేవా చేశారు. నియోజక వర్గంలో ఎక్కడ చూసినా మైనింగ్, పేకాట ఆడించడం, లాటరీ టిక్కెట్లు అమ్మడం, ఎదురు తిరిగితే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. యరపతినేని శ్రీనివాసరావు 16 యేళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి ఏ ఒక్క మంచి పని చేశారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు గాంధీ, పట్టణ కన్వీనర్ అన్నారావు, కర్రా చిన కోటేశ్వరరావు, మన్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**సత్తెనపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :** జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ కట్టా రమేష్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మూడు గ్రామాలలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్న సమయంలో మొక్కలు నాటడం



ద్వారా వాటిని సంరక్షించుకోవడం తేలిక అవుతుందన్నారు. అబ్బూరు, ఫణిదం, నందిగామ గ్రామాలలో సచివాలయాలతో పాటు ముఖ్యమైన ప్రాంతాలలో మొక్కలు నాటారు. మర్రి శ్రీనివాసరావు, పి.బ్రహ్మయ్య, రుద్రపోగు కృష్ణ, జోజి, గురవయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదివేలకు పైగా బ్రాండ్లతో మింత్రా ఈవోఆర్ఎస్ 22వ ఎడిషన్

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త :** ప్రముఖ ఫ్యాషన్స్ సౌందర్యం, జీవనశైలి ఉత్పత్తులందించే మింత్రా జూన్ 12 వరకు తమ ఫ్లాగ్‌షిప్ ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ 22వ ఎడిషన్ను కొనసాగిస్తున్నట్లు మి ంత్రా ప్రతిథులు తెలిపారు. 10వేలకన్న ఎక్కువ బ్రాండ్లనుండి నాలుగు మిలియన్లకు పైగా స్టైల్స్‌తో విస్తృత శ్రేణిలో ఎంపిక చేసుకోవాలన్నారు.

# వర్సిటీలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

**- వసతిగృహాలు, విభాగాలను తనిఖీ చేసిన ఇన్‌చార్జ్ వీసి - నిర్మాణంలో ఉన్న బాల బాలికల హాస్టల్‌ను పరిశీలన**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్1, (ప్రభాతవార్త):** వేసవి సెలవుల అనంతరం వర్సిటీకి వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేలా ఇన్‌చార్జ్ వీసి ప్రత్యేక దృష్టి సారించారు.



గడిచిన రెండు రోజులుగా వర్సిటీలో అన్ని విభాగాలను తనిఖీ చేశారు విభాగాల్లో తరగతిగదులు, ల్యాబ్‌లు, కంప్యూటర్ సెంటర్, టాయ్‌లెట్స్ రిపేరు పనులను పరిశీలించారు. ఇంజనీర్ కుమార్‌రాజాతో కలిసి వసతిగృహాలకు వెళ్ళారు. అక్కడ జరుగుతున్న పనులను ఆయా కాంట్రాక్టర్లతో మాట్లాడి అప్‌డేట్ చేశారు. ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కళాశాలలు, వసతిగృహాలపై ప్రత్యేక శ్రద్ధచూపి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పలు విభాగాల్లో పనుల్లో జాప్యం, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత వర్సిటీపై ఉందని పేర్కొన్నారు అలాగే నిర్మాణంలో బాల, బాలికల వసతిగృహాలను పరిశీలించారు. విభాగాల్లో, రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను యుద్ధప్రాతిపదికపై తొలగించాలని ఆదేశించారు. వర్షా కాలంలో రోడ్లపై నీరు నిలువకుండ చర్యలు తీసుకోవాలని, గుంతలు పూడ్చాలని సూచించారు. వర్సిటీలో ఉన్న భవనాలపై పిచ్చిమొక్కలు, మర్రి చెట్లు పెరగకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## హనుమాన్‌పాలెంలో ఘనంగా అంకమ్మతల్లి కొలుపులు

**కొల్లిపర,జూన్ 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని హనుమాన్‌పాలెంలో గ్రామ దేవత అంకమ్మతల్లి కొలుపులు అత్యంత వైభవంగా జరిపారు. 1856లో అంకమ్మతల్లిని హనుమాన్‌పాలెంలో ప్రతిష్ఠించిన



గ్రామస్తులు అప్పటి నుండి ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి కొలుపులు నిర్వహిస్తూ వస్తున్నారు. తెల్లవారు జామున 5 గంటలకు అమ్మవారికి అభిషేకాలు చేసిన అనంతరం జలాభివాసం నిర్వహించి ఊరేగింపుగా తీసుకెళ్ళి అమ్మవారిని ఆలయ పునః ప్రవేశం చేసారు.ఈ సందర్భంగా ఆడపడుసులు అమ్మవారికి పాల పొంగుళ్ళు పెట్టి మొక్కులు చెల్లించారు.

## పింఛనుదారుల కళ్లలో వెల్లివిరిసిన ఆనందం

**మాచర్ల, జూన్ 1 (ప్రభాతవార్త):** మాచర్ల పట్టణంలోని వార్డుల్లో పింఛన్లను శనివారం రోజునే పంపిణీ చేయడంతో పింఛనుదారుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. కూటమి ప్రభుత్వం సకాలంలో పింఛన్లు పంపిణీ చేస్తుండటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం రావడంతో శనివారం రోజే పింఛన్లను పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానిక 26 వ వార్డులో మాజీ కౌన్సిలర్ షేక్ జానీబాష లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు.



మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవడానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మైనార్టీ తెదేపా పట్టణ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రసూల్, షేక్ జాన్ అహ్మద్, పార్వతి, మణికంఠ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మదేవత కొలుపుల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**రొంపిచర్ల, జూన్ 1 ప్రభాతవార్త :** మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో ఆదివారం అంకాలమ్మదేవత కొలుపుల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, కార్యక్రమ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేశారు. ఆహ్వాన కార్యక్రమంలో కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామాలలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వం కల్పించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు కూరగంటి శ్రీనివాసరెడ్డి, అన్నెం పున్నారెడ్డి, పచ్చవ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)తోనే అభివృద్ధి సాధ్యం


**పిడుగురాళ్ల, జూన్ 1 ప్రభాతవార్త:** లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)తోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లోని పేదల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నగడ్డ విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గాంధీనగర్‌లో ఆయన పర్యటించి మాట్లాడారు. రామ్ విలాస్ పాశ్వాన్ పేరుకే బీహార్ అయినప్పటికీ దేశమంతా తన వాళ్లే అనుకుంటారన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ఆయన కుమారుడు కేంద్రమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్, రాష్ట్ర అధ్యక్షుడు చందోలు సత్యనారాయణ నడుచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండా బాబు, మహంకాళి వెంకటేష్, పాలపాటి చిట్టిబాబు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటనలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలీల్ దంపతులు

**మంగళగిరి, జూన్ 1, ప్రభాతవార్త :** నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ దంపతులు విదేశీ పర్యటనలో ఉన్నట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశీ పర్యటన భాగంగా అమెరికా రాజధాని వాషింగ్టన్ లోని పర్యటిస్తున్నామన్నారు. గత మాసంలో ఇండియా పాకిస్తాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని నివారించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన కృషిని షేక్ జలీల్ హర్షం వ్యక్తం చేశారు. యుద్ధం సంభవిస్తే ఇరుదేశాలు ఆస్తి, ప్రాణ నష్టం జరిగేదని దీనివలన ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందే తప్ప మరి ఏది సాధించేది లేదన్నారు. అన్ని దేశాలు సమన్వయముతో సోదర భావంతో పాటించి కలిసిమెలిసి శాంతియుతంగా ఉండాలని జలీల్ ఆకాంక్షించారు. అదేవిధంగా భారతదేశానికి పాకిస్తాన్ కు యుద్ధ నివారణకు అమెరికా ప్రభుత్వం చేసిన కృషిని అభినందిస్తూ అక్కడ ప్రజాప్రతినిధులకు జలీల్ ధన్యవాదాలు తెలియజేశారు. వాషింగ్టన్ లోని డిసి భవనంలో ఏర్పాటుచేసిన అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్, ఇతర ప్రముఖులక జలీల్ నివాళులర్పించారు.

# మత్తు పదార్థాలపై ఏఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల అవగాహన

తెనాలి, జూన్ 1 (ప్రభాతవార్త) : పట్టణంలో ఉన్న ఏఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల బిఎస్సీ కంప్యూటర్ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ కె.రామచంద్ ఆధ్వర్యంలో గంజాయి, మద్యం, దూమపానం మొదలకు మత్తు పదార్థాలపై టీం లీడర్ నూతక్కి స్వరాజ్‌వర్మ ఆధ్వర్యంలో వెంకట గోపి శ్రీనాథ్ శ్రీను కరుణాకర్‌తో కలిసి తెనాలి పరిసర ప్రాంతాలలో మద్యం సేవించే వారిని నుండి వివరాలు తెలుసుకోగా




ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేసి ఒళ్ళు నొప్పులకు సాయంత్రానికి మద్య సేవించక తప్పదని మందుబాబులు తెలిపారు. గంజాయి దూమపానం స్నేహితుల వల్ల అలవాటైన కొందరు అమ్మాయిలు ప్రేమలో విఫలమై దురవ్యసనాలకు బానిసైన కొందరు యువకులు ఉన్నారని ఈ ప్రాజెక్టు ద్వారా తెలుసుకున్నట్లు టీం లీడర్ స్వరాజ్‌వర్మ టీం ద్వారా తయారు చేసినటువంటి ప్రాజెక్టుని ఏఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామచంద్‌కి అందచేయగా వారు అభినందించారు.

## షాపుల వద్దనే రేషన్ పంపిణీ శుభ పరిణామం : కొమ్మాలపాటి

**నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త :** షాపుల వద్దనే రేషన్ పంపిణీ శుభ పరిణామం అని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయంతో పండుగ వాతావరణం నెలకొందన్నారు. లబ్దిదారులకు రేషన్ షాపుల వద్దనే రేషన్ అందించడం వలన వారికి అవకాశం ఉన్న సమయంలోనే వెళ్ళి సరుకులు తెచ్చుకునే సౌకర్యం కలుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పంపిణీ అంటూ మోసం చేసిందన్నారు. అక్రమాలను అరికట్టేందుకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీని నిలిపివేశామన్నారు. రేషన్ షాపులలో ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రెండు పూటలా రేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలకు మంచి చేసే విషయంలో అవినీతిని అరికట్టే అంశంలో కూటమి ప్రభుత్వం ముందుకువెళ్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

## పండుగ వాతావరణంలో రేషన్ షాపులు పునఃప్రారంభం

**కొల్లూరు,జూన్ 1 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని కిష్కిందపాలెం గ్రామంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన



రేషన్ షాపులు పునఃప్రారంభం కృష్ణ, పశ్చిమ డెల్టా కమిటీ మాజీ ఛైర్మన్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కొల్లూరు మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు రేషన్ షాపుల లబ్ధిదారులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. అదే విధంగా కొల్లూరులోని పలు షాపులను పునఃప్రారంభించి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొరికపూడి ప్రసాద్, పెదపూడి నాగేశ్వరరావు, గాదే చంటి, నాగుల శరత్, యడ్ల శ్రీనివాస్, మురాల వీరరాఘవయ్య, మార్గాన భద్రయ్య, గుమ్మడి రజని, లీలావతి, అమృతలూరు శరత్, సూర్యదేవర పసి, కమ్మెల వెంకటేష్, సుంకర పద్మశ్రీ, జోగి భీమయ్య, లంకోతు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఈమని మణికంఠ, ఈమని పవన్, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిపో దారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలి

**- జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

**గుంటూరుతూర్పు,జూన్1,ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల బియ్యాన్ని దళారుల ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తూ రేషన్ మాఫియా వేల కోట్లు దోచుకుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి విమర్శించారు. రేషన్ మాఫియాను కూకటి వేళ్ళతో పెకలించేందుకే కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని అయన ఆశాభవం వ్యక్తం చేశారు. ఆదివారం శ్రీనివాసరావుతోటలోని పలు డిపోల్లో సరుకుల పంపిణీని అయన ప్రారంభించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆకలి లేని ఆరోగ్యకరమైన సమాజమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇంటింటికి రేషన్ సరఫరా పేరుతో గత ప్రభుత్వం కోట్ల రూపాయలు దోచుకున్న విషయం ప్రజలందరికి తెలిసిందేనన్నారు. ఎం డి యు వాహనాలను అడ్డుపెట్టుకొని రేషన్ మాఫియా రెచ్చిపోయిందన్నారు. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం పేదల బియ్యం అక్రమరవాణాకు అడ్డుకట్ట వేసిందన్నారు. రేషన్ బియ్యం పై ప్రజల్లో కూడా మరింత అవగాహన తీసుకురావాలని , బియ్యం అమ్మినా , కొన్నా నేరమేనన్న విషయాన్ని బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే క్రమంలో డిపో దారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా



మెలగాలని , డిపోల దగ్గర మంచినీరు , కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. డిపోల దగ్గరే రేషన్ సరఫరాను పునః ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మెహబుబ్ బాషా , వడ్డే సుబ్బారావు, స్టూడియో బాలాజీ , నందూరి స్వామి , కోలా అంజి , వెంకటరమణ, మల్లేశ్వరి , మాధవి , పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జువ్వపాలెం 11కె.వి.విద్యుత్తు మరమ్మత్తులు

**కొల్లూరు,జూన్ 1 (ప్రభాతవార్త ) :** మండల పరిధిలో సోమవారం33-11 కె.వి.జువ్వలపాలెం సబ్‌స్టేషన్ నుండి వచ్చు11కెవి పోతార్లంక ఫీడర్ మీద మైంటెనెన్సు ఉన్నందున విద్యుత్ అంతరాయం కలుగుతుందని కొల్లూరు మండల విద్యుత్‌శాఖ అధికారి సుధాకర్‌బాబు ఆదివారం తెలియజేశారు. దీని వలన కిష్కిందపాలెం, తడికలపూడి, తోకలవారిపాలెం, తురకపాలెం గ్రామాలకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ అంతరాయంకు సహకరించాలని ఆయన కోరారు.

## రేషన్ సరుకుల పంపిణీని ప్రారంభించిన కనగాల

**కొల్లూరు,జూన్ 1 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని ఉత్తరపు వీధి, హరిజనవాడ, మండలంలోని పోతార్లంకలో ఆదివారం రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులను రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ ఎంపిపి డాక్టర్ కనగాల మధుసూధన్ ప్రసాద్ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ



రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూధన్ ప్రసాద్, కొల్లూరు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్లు, వీఆర్వోలు, మాజీ సర్పంచ్ కోగంటి వెంకటేశ్వరరావు, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ ప్రారంభం

**పెదనందిపాడు జూన్ 1 (ప్రభాతవార్త):** పెదనందిపాడు మండలంలో 28 చౌక ధర ల దుకాణాలు ఉన్నాయి .ప్రభుత్వాదేశాలు మేరకు ఆదివారం పెదనందిపాడులో చౌక ధర దుకాణాల ద్వారానే నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని పెదనందిపాడు తహసీల్దార్ వెంకట స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షేక్ కరిముల్లా.ఇన్చార్జి ఆర్ఐ. యెహోషావ. పలువురు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఇదేవిధంగా మండలంలోని అన్ని చౌక ధరల దుకాణాల్లో ఆయా గ్రామాల అధికార పార్టీ నాయకులు పలువురు ప్రముఖులు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సంగీతంతో సాయిశృతి మ్యూజిక్ అకాడమి 38వ వార్షికోత్సవాలు

**గుంటూరు కల్చరల్,జూన్ 1,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్ స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా సాయిశృతి మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు రామరాజు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో 38వ వార్షికోత్స వాలు ఉల్లాసంగా జరిగాయి. కార్యక్రమాలు ధర్మజ్యోతి,కళారత్న పురస్కార గ్రహీత ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్



మస్తానయ్య,ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు లు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.వల్లూరు కృష్ణకిషోర్,ఆర్.శశాంక్,జనార్దన్‌ల వేణుగాన కచేరీతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.అనంతరం విద్యార్థులు గాత్రం వేణుదు,వయోలిన్ మాండలిన్,తబల,మృదంగం,డోలక్,కీబోర్డు,హార్మోనియం,గిటార్ వంటి అనేక వాయిద్యాలపై శాస్త్రీయ పాశ్చాత్య పద్దతుల్లో విద్యార్థులు చక ్కటి ప్రదర్శనతో ఆహూతులకు వీనుల విందు కలిగించారు.వీరికి తబలపై ప్రేమ్‌కుమార్,వయోలిన్ పై శృతి వాయిద్య సహకారాన్ని అందించారు.ఆలయ పాలక మండలి వారు సాయిశృతి మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ దంపతులను సత్కరించారు.

## నరసరావుపేటలో రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు

**నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త :** నరసరావుపేటలోని ఎస్‌ఎస్‌ఎన్ కళాశాల ఆవరణలో ఉన్న స్విమ్మింగ్ ఫూల్‌లో ఆదివారం పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ ఆక్వాటెక్ అసోసియేషన్ ఛైర్మన్ డాక్టర్ రవికాంత్, అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, సెక్రటరీ మోహన్ వెంకట్‌రామ్, కోశాధికారి రమేష్,



జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ వై.వి.సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీ సురేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోటీలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 105 మంది ఈతగాళ్ళు పాల్గొన్నారు. సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలను నిర్వహించడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. నరసరావుపేటలో రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణకు తమవంతు ప్రోత్సాహం అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## కెఎస్ జవహర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బలుమూరి నాగపద్మ

**ఎ కొండూరు, జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్‌గా సోమవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేయనున్న మాజీమంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ (కెఎస్ జవహర్)ను తిరువూరు మండలం గానుగపాడు గ్రామంలో జవహర్ స్వగృహంలో నియోజకవర్గ టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి ఎ కొండూరు మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## చౌకధరల దుకాణంలో నిత్యవసర సరుకుల పంపిణీ

**ఎ కొండూరు, జూన్ 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామ శివారు మాన్‌సింగ్ తండా (డిపో నెం.21)లో ప్రభుత్వ ఆదేశాల మేరకు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాబా పార్టీ శ్రేణులతో నాయకులతో కలిసి ఆదివారం వైభవంగా ప్రారంభించారు. రేషన్‌షాపు డీలర్ వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వేళలు పాటిస్తూ



సక్రమంగా వినియోగదారులకు బియ్యం పంచదార నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని దివ్యాంగులకు వయోవృద్దుల ఇళ్లకు వెళ్లి సరుకులు పంపిణీ చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెదేపా బూత్ కన్వీనర్ భరోతు తిరుపతిరావు (తిరువూరు ఎఎంసి డైరెక్టర్) షేక్ కరీముల్లా అబ్దుల్ నబీ, రేషన్ షాపు డీలర్ భరోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హజ్‌హౌస్‌ల అభివృద్ధి పట్ల గత వైసిపి కపట ప్రేమ తీవ్ర నిర్లక్ష్యం : ఫైజాన్ ఫిరోజ్‌ల విమర్శ

**అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.26కోట్లతో కడపలో హజ్‌హౌస్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్దంగా ఉన్న సమయంలో 2019లో వైసిపి అధికారంలోకి రావడంతో అప్పటి సిఎం జగన్ రెడ్డి ఆ హజ్ హౌస్‌ను ప్రారంభించకుండా ఆ హజ్ హౌస్ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం వహించి కోవిడ్ రోగులకు కోవిడ్ సెంటర్‌గా వినియోగించుకొని ఆ హజ్ హౌస్ విధ్వంసం చేశారని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం ఫైజాన్, ఎస్ ఫిరోజ్‌లు శనివారం మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు. అప్పుడు గత వైసిపి



ప్రభుత్వంలో డిప్యూటి సిఎం వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా వున్నా కడపలో హజ్‌హౌస్ వినియోగంపై నోరు మెదపకపోవడం సిగ్గుచేటని ఫైజాన్, ఫిరోజ్‌లు ఆక్షేపణ చేశారు. కడపలో జరిగిన తెలుగుదేశం మహానాడు 3 రోజుల తెలుగుజాతి పసుపు పండుగలో భాగంగా కడప హజ్‌హౌస్‌ను సందర్శించామని ఆ సమయంలో హజ్ హౌస్ పూర్తిగా పాడైపోయి అందులో విద్యుత్ సరఫరా ఇంకా ఇతర సామాగ్రి అంతా మాయం చేశారని కోవిడ్ సెంటర్‌గా గత వైసిపి ప్రభుత్వం వినియోగించడం పట్ల జగన్‌రెడ్డి ముస్లీంల పక్షపాతి అని కొందరు వైసిపి మైనార్టీ సోదరులు నాయకులు పొగడటం పట్ల ఫైజాన్, ఫిరోజ్‌లు ఆక్షేపించారు. అలాగే విజయవాడ చిట్టినగర్‌లో నిర్మాణం కోసం గతంలో చంద్రబాబు శంకుస్థాపన చేయగా దాని నిర్మాణం నేటివరకు చేపట్టకుండా వదిలేయడం దారుణమని ఇదేనా ముస్లీంల పట్ల గత వైసిపి ప్రభుత్వానికి ఉన్న కపట ప్రేమ అని ఫైజాన్ ఫిరోజ్‌లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇకనైనా ముస్లీంల సంక్షేమం కోసం పాటుపడుతున్న సిఎం చంద్రబాబు హజ్ యాత్రీకులు రూ.1లక్ష అందచేయడం సంతోషదాయకమని అలాగే కడపలో హజ్ హౌస్‌ను వెంటనే ప్రారంభించాలని అలాగే విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ముస్లీం సోదరులకు హజ్ యాత్రీకులకు అందుబాటులోకి తెచ్చి ఆదుకోవాలని ఫైజాన్, ఫిరోజ్‌లు సిఎం చంద్రబాబుకు మంత్రి నారా లోకేష్‌బాబుకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎండి ఖలీల్, ఎంఎం బేగ్, మస్తాన్, గఫారీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ

**నరసరావుపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో కనుమూసిన కంజుల శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. శ్రీనివాసరెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. చిన్న వయస్సులోనే హఠాత్తుగా ఆయన చనిపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట గోల్డ్‌షాపుల వ్యాపారులు, వైకాపా నాయకులు ఉన్నారు.



## చౌక డిపో డీలర్లు సేవాభావంతో పనిచేయాలి

**తెదేపా మండల అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి**

**ఎ కొండూరు, జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తిరిగి చౌక ధరల డిపో డీలర్లు నుండి నిత్యవసర సరుకుల పంపిణీ వ్యవస్థను పునరుద్దరించడం ద్వారా రేషన్ డిపోలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎ కొండూరు మండలంలో ప్రభుత్వ చౌకధరల డిపోల ద్వారా ఆదివారం నుండి వినియోగదారులకు బియ్యం, పంచదార నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి డీలర్లతో కలిసి రామచంద్రాపురం గ్రామంలో 22, 23 నెంబర్ల దుకాణాలతో పాటు శివారు కోమటికుంట గ్రామంలోని 26 నెంబర్ చౌక డిపోను అట్టహాసంగా ప్రారంభించారు.



## పట్టణంలో సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం

**నరసరావుపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించినట్లు స్వచ్ఛంధ సేవా సంస్థ, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధులు తెలిపారు. డిఎస్‌డివో నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్, కోచ్ శ్రీనివాసరావు, సైదారావు, పిఈటి ఇస్రాయేలు మాట్లాడారు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు ర్యాలీ జరిగిందన్నారు. పర్యావరణకు అనుకూలమైన పద్ధతులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. పౌరులు తమ జీవనశైలిని ఆరోగ్యకరంగా ఉంచుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## పరిటాల సత్యనారాయణకు ఉత్తమ సేవా పురస్కారం

**నరసరావుపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :** డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్స్ పరిపాలన అధికారి డాక్టర్ పరిటాల సత్యనారాయణకు ఎన్టీఆర్ స్మారక అవార్డును అందించారు. విజయవాడలో ఆదివారం అవార్డు ప్రధాన కార్యక్రమం జరిగింది. వివరాలను అవార్డు గ్రహీత సత్యనారాయణ తెలియజేశారు. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ పేరు పై అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ సేవా పురస్కారం లభించడం జరిగిందన్నారు. కమిటీ నిర్వాహకులకు ఈ సందర్భంగా సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర సినిమా ఆటోగ్రఫీ మంత్రి దుర్గేష్, శాసనమండలి ఛైర్మన్ బుద్ధప్రసాద్, ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్‌రావు, సినీ ప్రముఖులు రాజేంద్రప్రసాద్ హాజరయ్యారని ఈ సందర్భంగా తెలియజేశారు.




2-6Pg5.qxd:2-6Pg5.qxd 01/01/01 9:17 AM Page 1



# 100 మంది మహిళల కిడ్నాప్, ఎగుమతి!

## కలకలం సృష్టించిన శివాలయం లేఖ




**హిస్సార్, జూన్ 1:** హరియాణాలోని శివాలయంలో దొరికిన ఓ రహస్య లేఖలో దేశవ్యాప్తంగా 100మందిని కిడ్నాప్ చేసి పాకిస్థాన్, దుబాయ్‌కి అక్రమ రవాణా చేసినట్లు ఉంది. హిస్సార్‌లోని రెడ్ స్క్వేర్ మార్కెట్‌లోని శివాలయం వద్ద ఆలయ పూజారి సురేశ్‌కు ఈ లెటర్ కనిపించింది. అతడు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. శివాలయం పూజారి సురేశ్ శనివారం ఉదయం 6గంటలకు ఆలయ ద్వారాలు తెరిచినప్పుడు గోధుమ రంగు కవరులో ఒక లేఖ కనిపించింది. దానిని తెరిచి చూశాడు. అందులో సంచనలన విషయాలు ఉన్నాయి. ఆ లెటర్‌పై తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన ఆలకుంట సంపత్ చిరునామా ఉంది. దీంతో పూజారి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు లేఖను స్వాధీనం చేసుకున్నారు. దానిలోని విషయాలను పరిశీలించారు. హిస్సార్, అంబాలా, గురుగ్రామ్, సిర్సా, రేవారి, గంగానగర్, అజ్మీర్, నర్వానా సహా దేశంలోని వివిధ నగరాల నుంచి 80 నుంచి 100 మందిని గుర్తుతెలియని వ్యక్తి కిడ్నాప్ చేసి దుబాయ్, పాకిస్థాన్ కు విక్రయించినట్లు లేఖలో ఉంది. ఘటన తీవ్రతను గమనించిన పోలీసులు లేఖను సీనియర్ అధికారులకు అందించారు. వెంటనే ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. మేము 2018 నుంచి ఈ అక్రమ రవాణా ప్రారంభించాం. ఫతేహాబాద్‌కు చెందిన ఒక కుటుంబం మాకు సహాయం చేసేది. వారు లక్ష్యాలను ఎంచుకుని ప్రేమ లేదా డబ్బు లావాదేవీల ద్వారా ప్రజలను వలలో వేసుకునేవారు." అని గుర్తుతెలియని వ్యక్తి లేఖ రాశారు. హిస్సార్ కు చెందిన సుమిత్ గార్గ్, అంబాలా వాసి దిగ్విజయ్, నర్వానాకు చెందిన నవీన్ రోహిలా, గురుగ్రామ్ వాసి అమర్‌నాథ్, ఎల్లనాబాద్ కు చెందిన వినోద్ కుమార్, అమిత్ బాగ్రి, రేవారీకి చెందిన అన్షు గులాటి, గంగానగర్‌కు చెందిన రోహిణి, సన్నీ, అజ్మీర్‌కు చెందిన అంకిత్ శర్మ, సిర్సాకు చెందిన అనూజ్, యాజ్‌పుర్‌కు చెందిన నరేశ్‌ను వేరే దేశాలకు అక్రమ రవాణా చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. ఇందులో ఒకరు పాకిస్థాన్ నుంచి పారిపోయారని కూడా లెటర్‌లో చెప్పారు. మహిళా ముఠా నాయకురాలు పారిపోయిన యువకుడిని పట్టుకుని చంపమని లేదా అతని కుటుంబం నుంచి ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయమని బెదిరిస్తోందన్నారు. ఈలేఖలో హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్ గురించి ప్రస్తావించడం వల్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇదే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హిస్సార్ లో సుమిత్ అనే పేరు ఉన్న నాలుగైదు మంది కనిపించకుండాపోయినట్లు తేలింది. వారిలో ఎవరు అక్రమ రవాణాకు గురయ్యారో తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో వారి కుటుంబాలను సంప్రదించారు. అలాగే అక్రమ రవాణాకు సాయం చేసిన ఫతేహాబాద్‌కు చెందిన కుటుంబం కోసం పోలీసులు వెతకడం ప్రారంభించారు. పాకిస్థాన్, దుబాయ్ వంటి ప్రదేశాలకు అక్రమ రవాణా జరుగుతుందని ప్రస్తావించడం వల్ల దర్యాప్తు సంస్థలు ఈ లేఖను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు చేపట్టడానికి హరియాణా పోలీసులు కేంద్ర సంస్థలను సంప్రదించారు.

అదే సమయంలో లేఖలో పేర్కొన్న వ్యక్తుల అదృశ్యాన్ని ధ్రువీకరించడానికి వారి కుటుంబాలను సంప్రదిస్తున్నారు. లేఖ కవరుపై పేరు ఉన్న వ్యక్తిని కనుగొనడానికి ఫోరెన్సిక్ విశ్లేషణ జరుగుతోందని హిస్సార్ పోలీసు సూపరింటెండెంట్ శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఈ లేఖపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. అతి త్వరలో నిజం అందరికీ తెలుస్తుందన్నారు.



## మాజీ ప్రియుడి లాటరీ డబ్బుతీసుకొని కొత్త బాయ్‌ఫ్రెండ్‌తో పరార్

**రోమ్, జూన్ 1:** ఓ ప్రేమికుడికి దరిద్రం లాటరీ రూపంలో తగిలింది. ప్రైజ్‌మనీ రూ.కోట్లు అందాక ప్రియురాలితో కలిసి హాయిగా ఉండొచ్చని ఊహా ప్రపంచంలో తేలియాడాడు. కానీ, డబ్బు చేతికి వచ్చాక ప్రియురాలి అసలు రంగు బయట పడింది. ఆ లాటరీ సొమ్ముతో సహా పరారై కొత్త ప్రియుడితో సెటిల్ అయింది. ఇప్పుడా భగ్నప్రేమికుడు తన సొమ్ము ఇప్పించాలని కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు. వివరాలిలా ఇన్నాయి.. కెనడాలోని విన్నిపెగ్‌కు చెందిన లారెన్స్ కాంపెల్ 2024లో ఒక లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. అయితే.. అందులో అతడు రూ. 30 కోట్లను గెలుచుకున్నాడు. కానీ, తన వద్ద సరైన ఐడి కార్డు, బ్యాంకు ఖాతా లేకపోవడంతో తన ప్రియురాలు క్రిస్టల్ ఆన్ మెక్‌కే వివరాలు సంబంధిత అధికారులకు అందించాడు. ప్రైజ్‌మనీని ఆమె ఖాతాలోకి బదలీ చేయించాడు. అప్పటివరకు అతడితో సన్నిహితంగా ఉన్న ఆమె డబ్బు చేతికి అందిన వెంటనే తన అసలు స్వరూపాన్ని బయటపెట్టింది. మొత్తం డబ్బుతో కొత్త ప్రియుడితో పరారైంది. దీంతో సొమ్ము ఒకడిది.. సోకు ఒకడిది అన్న చందంగా అతడి పరిస్థితి మారింది. ఏ మార్గంలోనూ మాజీ ప్రియుడు తనను సంప్రదించే వీలు లేకుండా జాగ్రత్త పడింది. ఆమె మోసాన్ని గ్రహించిన లారెన్స్ కాంపెల్ కోర్టును ఆశ్రయించాడు. తన డబ్బును తిరిగి ఇప్పించాలని కోరాడు. 'యేడాది నుంచి ఆమెతో రిలేషన్‌లో ఉన్నాను. జీవితమంతా క్రిస్టల్‌తోనే అని నిర్ణయించుకున్నా. కొంత కాలంగా లాటరీ కొనాలని ఆమె నన్ను ప్రోత్సహించింది. అందులో విజేతగా గెలవడంతో ఆమెపై పూర్తి విశ్వాసం ఉంచి తన వివరాలు అధికారులకు ఇచ్చా. ఆ తర్వాత కొంతకాలం నాతో సన్నిహితంగానే ఉంది. ఒకరోజు హోటల్‌కు వెళ్లగా బయటకు వెళ్లిన ఆమె మళ్లీ తిరిగి రాలేదు. డబ్బు చేతికి అందిన వెంటనే నన్ను వదిలి కొత్త ప్రియుడితో వెళ్లిపోయింది. ఎన్ని విధాలుగా ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. దీంతో వేరే దారి లేక న్యాయస్థానాన్ని ఆశ్రయించా' అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

# వాష్‌ఆన్ వీల్స్‌తో లక్షాధికారైన మహిళ

## ప్రత్యేకించి అభినందించిన ప్రధాని మోడీ



**చింద్వారా (ఎంపి), జూన్ 1:** మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక మహిళ టాయిలెట్లు శుభ్రం చేయడం ద్వారా 7 నెలల్లో లక్షాధికారి అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా ఆమెను కలిశారు. ఈ క్రమంలో ఆమె సంతోషపడింది. తన వృత్తి గురించి ప్రధాని మోదీకి వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోని మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచేందుకు మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లా యంత్రాంగం ఏడాది క్రితం వినూత్న ఆలోచన చేపట్టింది. టాయిలెట్లను శుభ్రంగా ఉంచేందుకు 'స్వచ్ఛతా సాథీ వాష్ ఆన్ వీల్' అనే కార్యక్రమం చేపట్టింది. స్వచ్ఛత సాథీ నేరుగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి మరుగుదొడ్లను శుభ్రం చేస్తారు. వారికి నెలకు రూ.250రూ.300 వరకు ప్రభుత్వ కార్యాలయాలు ఇస్తాయి. అయితే హరాయ్ గిరిజన బ్లాక్ లోని ధనోరాకు చెందిన అనామిక బెల్వంషి అనే మహిళ స్వచ్ఛతా సాథీ గా పనిచేస్తోంది. ఆమె గత 7 నెలలుగా ఇదే పనిచేస్తూ రూ.2,10,000 గౌరవ వేతనాన్ని పొందింది. భోపాల్‌లోని జంబోరి మైదానంలో లోక్ మాతా దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా సాధికారత మహా సమ్మేళనంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఛింద్వాడా జిల్లా యంత్రాంగం వినూత్న ఆలోచన 'వాష్ ఆన్ వీల్స్'ను మోదీ ప్రశంసించారు. అలాగే స్వచ్ఛతా సాథీగా పనిచేస్తూ లక్షాధికారైన అనామికను అభినందించారు. ఆమె అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పని పట్ల ఆమెకున్న ఉత్సాహం, అంకితభావాన్ని ప్రశంసించారు. 7నెలల్లోనే లక్షాధికారి అయిన అనామిక వాష్ ఆన్ వీల్స్ ఆవిష్కరణను మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ పటేల్ 2024 సెప్టెంబర్ 26న చిండి గ్రామ పంచాయతీలో ప్రారంభించారు. ఇప్పటివరకు ఈ ఆవిష్కరణ కింద మొత్తం 27,228 మరుగుదొడ్లను శుభ్రం చేశారు. వాటిలో 19,331 వ్యక్తిగత మరుగుదొడ్లు. స్వచ్ఛతా సాథీలు నెలకు రూ.25 వేల వరకు సంపాదిస్తున్నారు. అయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వాష్ ఆన్ వీల్స్ ఆవిష్కరణను అమలు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో ఛింద్వాడా జిల్లా అధికారి అగ్రిమ్ కుమార్ నేతృత్వంలో ఒక రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వాష్ ఆన్ వీల్స్ పనితీరును పరిశీలిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల మరుగుదొడ్ల క్రమం తప్పకుండా శుభ్రం చేసి ఉండవు. ఈ సమస్యను పరిష్కరించడానికి, మధ్యప్రదేశ్‌లోని ఛింద్వాడా జిల్లా యంత్రాంగం ఒక ఆవిష్కరణ చేసింది. స్వచ్ఛతా సాథీ వాష్ ఆన్ వీల్స్ ప్రచారాన్ని ప్రారంభించింది.

# నా బహిష్కరణకు కొందరి కుట్రలే కారణం: తేజ్‌ప్రతాప్ యాదవ్



**పాట్నా,జూన్ 1:** రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన పెద్ద కుమారుడు, మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ ను పార్టీ నుంచి ఆరేళ్లపాటు బహిష్కరించిన వైనంపై తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు. తన తల్లీదండ్రులు లాలూ ప్రసాద్, రబ్రీ దేవిని ఉద్దేశించి సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్ చేశారు. నా ప్రాణమైన అమ్మానాన్నా మీరే నా ప్రపంచం. దేవుడి కంటే మీరే గొప్ప నాకు. మీ ఆదేశాలే నాకు శిరోధార్యం. మీరుంటే నాకు అన్నీ ఉన్నట్లే లెక్క. మీ ప్రేమ, నమ్మకం మాత్రమే నాకు కావాలి. నాన్న లేకపోతే ఈ పార్టీయే (ఆర్జేడీ) లేదు. అమ్మానాన్న మీరు ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలి. పార్టీ, కుటుంబం రెండింటి నుంచి తనను బహిష్కరించడానికి కుట్రలు కూడా కారణమని తేజ్ ప్రతాప్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తమ కుమారుడు వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలను విస్మరించేలా చేస్తున్న చర్యలు, సామాజిక న్యాయం కోసం పార్టీ చేస్తున్న సమష్టి పోరాటాన్ని బలహీనపరుస్తున్నాయని లాలూ స్పష్టం చేశారు. తేజ్ ప్రతాప్ ప్రవర్తన కుటుంబ విలువలు, సంప్రదాయాలకు అనుగుణంగా లేదని పేర్కొన్నారు. ఈ కారణాల వల్ల అతడిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. ఇకపై తేజ్ ప్రతాప్‌కు పార్టీలో, తమ కుటుంబంలో స్థానం లేదని వెల్లడించారు. ఇటీవలే తేజ్‌ప్రతాప్ ఫేస్‌బుక్‌లో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నానంటూ పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో లాలూ ఈ చర్యలకు ఉపక్రమించారు. భార్యతోనూ విభేదాలుకాగా, ఈ నిర్ణయంతో తేజ్ ప్రతాప్‌కు సంబంధించిన గత వివాదాలు కూడా మళ్లీ తెరపైకి వచ్చాయి. మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యతో అతడి పెళ్లి జరిగింది.


కానీ పెళ్లైన కొన్ని నెలల్లోనే ఆమె విడాకులు కోరారు. కొన్నాళ్ల క్రితం తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు కనిపించింది. ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ఉంది ఆ పోస్టులో. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు తెలిపారు. ఇది కాస్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దీనిపై ఆయన ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు తేజ్ ప్రతాప్ యాదవ్. తన సోషల్ మీడియా ఖాతా హ్యాక్ అయ్యిందన్నారు. తన కుటుంబ గౌరవాన్ని దెబ్బతీసేందుకే ఎవరో ఇలాంటి పోస్టు చేశారని ఆరోపణలు గుప్పించారు. ఆ ఫొటో సైతం ఎడిట్ చేసిందని స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సిందూర్ వ్యాఖ్యలపై లాస్టూడెంట్ శర్మిష్ఠపనోలి అరెస్టు



**కోల్‌కత్తా, జూన్ 1:** ఆపరేషన్ సింధూర్ సమయంలో సోషల్‌మీడియాలో అభ్యంతరకరమైన వ్యాఖ్యలున్న విడియోను పోస్టుచేసిందన్న అభియోగాలతో 22 ఏళ్ల న్యాయవిద్యార్థిని శర్మిష్ఠ పనోలిని గురుగ్రామ్‌లో అరెస్టు చేసిన కోల్‌కత్తా పోలీసులు కోర్టులో హాజరుపరచగా 14 రోజులు జ్యూడిషియల్‌కస్టడీ విధించడంతో జైలుకు తరలించారు. కోల్‌కత్తాలోని ఆనంద పూర్‌ప్రాంతానికి చెందిన శర్మిష్ఠ పనోలి పూణెలో న్యాయ యూనివర్సిటీలో నాలుగో ఏడాది చదువుతోంది. లింక్డిన్‌ప్రొఫైల్‌లో ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 94 వేలమంది ఫాలో వర్లున్నారు. రాజకీయాలపై తనదైనశైలిలో వ్యాఖ్యలుజోడించి తన వ్యూస్ బలంగా చెపుతుడంతో పాపులర్ అయిపోయింది. ఆపరేషన్ సింధూర్‌పై బాలివుడ్ ప్రముఖుల మౌనం ఆమె ప్రశ్నించింది. ఈ విడియోపై భారీ ఎత్తున విమర్శలు రావడంతో ఆమె తన పోస్టులు, రీల్స్ ను తొలగించి క్షమాపణలు చెప్పింది. అయితే శర్మిష్ఠను అరెస్టుచేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు ఆమెను అరెస్టుచేసి కోర్టులోప్రవేశపెట్టారు. ఆమెకు నోటీసులు జారీచేసినా కుటుంబ సభ్యులకు లీగల్ నోటీసులు ఇచ్చినా హాజరు కాలేదని, కటుంబంతో కలిసి ఎక్కడికో వెళ్లిపోయారని పోలీసులు కోర్టుకు నివేదించారు. దీనితో కోల్‌కత్తాకోర్టు శర్మిష్ఠ అరెస్టుకు వారంట్ జారీచేయడంతో ఆమె గురుగ్రామ్‌లో ఉన్నట్లు ట్రాక్‌చేసిన పోలీసులు అరెస్టుచేసారు. అన్ని డిజిటల్ ఆధారాలు రికవరీచేసారని, కస్టడీ అవసరంలేదని శర్మిష్ఠ న్యాయవాది చేసిన వాదనను కోర్టు తిరస్క రించింది. కాగా ఈమె అరెస్టుపై డచ్ ఎంపి గీర్ట్ వైల్డర్స్ స్పందించారు. సోషల్‌మీడియా పోస్టుతో ఆమెను అరెస్టు చేయడం సరికాదన్నారు. వాక్ స్వేచ్ఛకు ఇది భంగం కలిగించడమే అన్నారు. శర్మిష్ఠను శిక్షించవద్దన్నారు. ఆమె విడుదలకు ఆదేశించాలని ఆయన ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసారు.

# జ్యోతి పాక్ పర్యటనకు సిఎం అల్లుడు స్పాన్సర్!




**తిరువనంతపురం, జూన్ 1 :** భారత సైన్యానికి చెందిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థలకు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అరెస్టు చేశారు. ఆమె కేరళ పర్యటనపై ఆ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె సురేంద్రన్ సంచలన ఆరోపణలు చేశారు. కేరళ పర్యాటక శాఖ మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ నేతృత్వంలో జ్యోతి మల్హోత్రా పర్యటనకు టూరిజం డిపార్ట్‌మెంట్ స్పాన్సర్ చేసిందని సురేంద్రన్ ఆరోపించారు. మహ్మద్ రియాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అల్లుడని, ఆయన నేతృత్వంలోని కేరళ పర్యాటక శాఖ పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కన్నూర్ ట్రిప్‌కు స్పాన్సర్ చేసిందని చెప్పారు. 'టూర్‌లో ఆమె ఎవరిని కలిసింది, ఎక్కడికి వెళ్లింది, అసలు ఆమె అజెండా ఏంటి, పాక్‌తో సంబంధాలు ఉన్న వ్యక్తికి కేరళలో రెడ్ కార్పెట్ ఎందుకు వేశారు?' అని సురేంద్రన్ తన సోషల్‌మీడియా హ్యాండిల్‌లో ప్రశ్నించారు.

## రైల్వేట్రాక్‌పై కూలిన వంతెన: ఏడుగురు మృతి, 30మందికి గాయాలు



**మాస్కో, జూన్ 1:** రష్యాలోని ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఘోరప్రమాదం జరిగింది. పశ్చిమ బ్రయాన్స్క్ ప్రాంతంలో రైల్వేట్రాక్‌పై వంతెన కూలిపోయింది. అదే సమయంలో మాస్కో నుంచి క్లిమోవ్‌కు వెళుతున్న ప్యాసింజర్‌రైలు పట్టాలు తప్పి ఏడుగురు మరణించారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో రైలు లోకోపైలట్‌కూడా ఉన్నట్లు ప్రాంతీయ గవర్నర్ అలెగ్జాండర్ జోగోమాజ్ తెలిపారు. ఎమర్జెన్సీ సర్వీసెస్ హుటాహుటిన ప్రమాద స్థలానికిచేరుకుని సహాయక చర్యలుచేపట్టాయన్నారు. ఫెడరల్ హైవే సమీపంలో రైలు పట్టాలు తప్పిందని అన్నారు. ప్రభుత్వ వర్గాలు షేర్‌చేసిన ఫోటోల్లో రైలుపై వంతెన కాంక్రీట్ ముక్కలు పడిపోవడంతో బోగీలు చెల్లాచెదురయ్యాయి. అయితే బ్రిడ్జి ప్రమాదవశాత్తూ కూలిందా లేక ఎవరైనా పేల్చివేసారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వంతెనను ఉద్దేశ్యపూర్వకంగా పేల్చివేసి ఉండవచ్చని స్థానిక మీడియా సంస్థలు వెల్లడించాయి. అయితే ఇప్పటివరకూ ఉక్రెయిన్ ఈ బ్రిడ్జి కూలిపోవడంపై స్పందించలేదు.



# గాజాపై అర నిమిషంలో 50 బాంబులు!

## మహమ్మద్ సిన్వర్ అంతానికి ఇజ్రాయెల్ పక్కా ప్లాన్

**గాజాసిటీ, జూన్ 1:** హమాస్ టాప్ కమాండర్ మహమ్మద్ సిన్వర్‌ను మట్టుబెట్టడానికి ఇజ్రాయెల్ పక్కా ప్రణాళికతో గత నెల 13న దాడి చేసింది. క్షణాల్లో పదుల సంఖ్యలో బాంబులు ప్రయోగించి హమాస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ధ్వంసం చేసింది. దీనికి సంబంధించిన 3డి విడియోను తాజాగా ఇజ్రాయెల్ బలగాలు విడుదల చేశాయి. ఖాన్ యూనిస్‌లోని యూరోపియన్ ఆస్పత్రి కింద ఈ కమాండ్ సెంటర్ ఉన్నట్లు ఇజ్రాయెల్ ఆరోపించింది. హమాస్ ఉద్దేశపూర్వకంగానే అక్కడ తమ స్థావరాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఆపరేషన్‌ను ఐడీఎఫ్ బలగాలు, ఇజ్రాయెల్ సెక్యూరిటీ అథారిటీ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ దాడికి అత్యంత కచ్చితత్వంతో పనిచేసే ఆయుధాలను వాడినట్లు పేర్కొన్నాయి. ఈ దాడి సమయంలో కేవలం 30 సెకన్లలో 50 బాంబులు హమాస్ కమాండ్ సెంటర్‌పై జారవిడిచారు. ఈ క్రమంలో ఆస్పత్రి భవనం తీవ్రంగా దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకొన్నారు. ఇందుకోసం భారీగా ఇంటెలిజెన్స్ సేకరించారు. మరోవైపు ఈ దాడి కారణంగా 30 మంది చనిపోగా. 70 మంది గాయపడినట్లు హమాస్ నేతృత్వంలోని ఆరోగ్య శాఖ వెల్లడించింది.

హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ సోదరుడే మహ్మద్ సిన్వర్. ఆ సంస్థ మిలటరీ వింగ్ సారథి డెయిఫ్ మృతి తర్వాత ఆ బాధ్యతలను మహ్మద్ చేపట్టాడు. తర్వాత తన సోదరుడు యాహ్యా మరణానంతరం హమాస్ టాప్ కమాండర్‌గా ఎదిగాడు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి సూత్రధారిగా ఉన్న యాహ్యాసిన్వర్ గతేడాది మృతి చెందగా.. తాజాగా ఇతడు కూడా హతమయ్యాడు. అంతకుముందు.. హమాస్ అధినేతగా ఉన్న ఇస్మాయెల్ హనియే గతేడాది జూలైలో ఇరాన్‌లోని టెహ్రాన్‌లో జరిగిన బాంబు పేలుడు ఘటనలో హతమైన విషయం తెలిసిందే.

**మానవతా సహాయ కేంద్రం వద్ద ఇజ్రాయెల్ దాడులు:30మంది మృతి:** గాజాపై ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేస్తోంది. తాజాగా ఆదివారం గాజాలోని రఫాపై టెల్‌అవీవ్ భీకర దాడులు చేసింది. ఈ ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రఫాలో గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్ఎఫ్) మానవతా సహాయ పంపిణీ కేంద్రం సమీపంలో ఈ దాడులు జరిగాయి. ఘటన సమయంలో వేలాది మంది పాలస్తీనియన్లు మానవతా సాయం తీసుకోవడం అక్కడ ఉన్నారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ దాడులు జరిపింది. ఇందులో 30 మంది మృతి చెందగా.. 115 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై హమాస్ స్పందిస్తూ.. మానవతా సాయం అందించే పేరుతో ఆకలితో అలమటిస్తున్న పౌరులపై ఇజ్రాయెల్ దళాలు సామూహిక హత్యలకు పాల్పడ్డాయని ఆరోపించింది. దీనిపై టెల్‌అవీవ్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా.. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణకు హమాస్ అంగీకరించిన కొద్ది గంటల్లోనే ఈ దాడులు చోటుచేసుకోవడం గమనార్హం.

2023 అక్టోబరు నుంచి ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య జరుగుతున్న పోరులో గాజాలో 54 వేల మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఇటీవల మానవతా సాయాన్ని పరిమితంగా అందించేందుకు ఇజ్రాయెల్ అనుమతిచ్చింది. అయితే, ఇది అక్కడి ప్రజలకు ఏమాత్రం సరిపోదనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అమెరికా 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రతిపాదించింది. దీనికి ఇజ్రాయెల్ ఇప్పటికే అంగీకరించగా హమాస్ కూడా ఒప్పుకుంది. అయితే, కాల్పుల విమరణకు సంబంధించి కొన్ని సవరణలను మాత్రం సూచించింది.

# బంగ్లా మాజీ పిఎంపై మరో నేరాభియోగం



**ఢాకా, జూన్ 1:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అక్కడి ప్రాసిక్యూటర్లు మరో నేరాభియోగాన్ని నమోదు చేశారు. 2024లో విద్యార్థుల ఉద్యమాన్ని ఆమె క్రూరంగా అణచివేయాలని చూసినట్లు పేర్కొన్నారు. భద్రతా దళాలు, తన పార్టీ సభ్యులు ఈ ఉద్యమాన్ని అణచివేసేందుకు చర్యలు తీసుకోవాలని హసీనా నేరుగా ఆదేశించినట్లు గుర్తించామన్నారు. ఇందుకు సంబంధించిన ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్లు, విడియో ఆధారాలున్నాయని చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం ఆదివారం పేర్కొన్నారు. దీనికి 81 మందిని సాక్షులుగా ఉన్నారని ఆయన చెప్పారు. దేశంలో సంక్షోభ సమస్యలో భద్రతా దళాలు తీసుకొన్న చర్య లకు నాటి దేశాధినేతగా హసీనాదే బాధ్యత అని తాజుల్ చెప్పారు. ఆమె చేపట్టిన అణచివేత కార్యక్రమంలో దాదాపు 1500 మంది మరణించగా 25,000 మంది గాయపడ్డారు. గతేడాది బంగ్లాదేశ్‌లో అల్లర్లు చెలరేగడంతో ఆ దేశ ప్రధాని పదవికి హసీనా రాజీనామా చేశారు. దాదాపు 15 యేళ్లపాటు ఆమె దేశాన్ని పాలించారు. గత ఆగస్టులో ఆమె ఢాకాను వీడి న్యూఢిల్లీకి చేరుకొన్నారు. నాటి నుంచి ఆమె అక్కడే ఆశ్రయం పొందారు. బంగ్లాదేశ్‌లో ప్రధాన సలహాదారుగా యూనస్ నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వం వరుసగా హసీనాపై కేసులను బనాయిస్తోంది. ఆమె కుటుంబసభ్యులపై పలు ఆరోపణలు వచ్చాయి. మరోవైపు ఆమెపై ఇప్పటికే 100కుపైగా కేసులున్నాయి. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ ఆమెపై అరెస్టు వారెంటు జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది.

# జగన్నాథ రథానికి సుఖోయ్ జెట్ టైర్లు



**పూరి, జూన్ 1:** భారత ప్రధాన ఫైటర్ జెట్ అయిన సుఖోయ్30 కోసం తయారు చేసిన యుద్ధ విమానం టైర్లను జగన్నాథుడి రథ చక్రాలుగా వాడనున్నారు. ఈ విషయాన్ని కోల్‌కతా లోని జగన్నాథ మందిరం నిర్వాహక సంస్థ అయిన ఇస్కాన్ వెల్లడించింది. గతంలో ఈ ఆలయంలోని స్వామివారి రథానికి బోయింగ్ విమానం టైర్లు వినియోగించేవారు. అయితే గత 15 ఏళ్లుగా వాటిని కొనుగోలు చేయడం ఇస్కాన్‌కు సాధ్యం కాలేదు. గత ఏడాది ఈ రథం టైర్‌లలో సమస్యలు మొదలయ్యాయి. దాంతో ఇస్కాన్ నిర్వాహకులు సుఖోయ్30 ఫైటర్ జెట్‌కు వినియోగించే టైర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని కోల్‌కతా ఇస్కాన్ ప్రతినిధి రాధారమన్ దాస్ వెల్లడించారు. తాము ఆ టైర్లకు ఆర్డర్ పెట్టడంతో యుద్ధ విమానం టైర్లతో అవసరం ఏంటని సదరు కంపెనీ కూడా ఆశ్చర్యపోయిందని రాధారమన్ దాస్ చెప్పారు. వారికి రథం సమస్యను వివరించి, ఆలయానికి ఆహ్వానించి పరిశీలించాలని కోరామని తెలిపారు. దాంతో వారు తమకు నాలుగు టైర్లు విక్రయించేందుకు అంగీకరించారని చెప్పారు. తాజాగా వాటిని రథానికి అమరుస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే స్వామివారు సుఖోయ్ కోసం తయారు చేసిన టైర్లు అమర్చిన వాహనంపై ఊరేగుతారని వెల్లడించారు. దాంతో స్వామివారికి దాదాపు 48 ఏళ్ల తర్వాత కొత్త చక్రాలు లభించినట్లైంది. జగన్నాథ రథం గంటకు 1.4 కిలోమీటర్ల వేగంతో నడుస్తుందని పేర్కొన్నారు. సుఖోయ్ టైర్లు గంటకు 280 కిలోమీటర్ల వేగాన్ని కూడా తట్టుకోగలవని ఆలయ నిర్వాహకులు చెప్పారు.

## బాలికపై ఆరుగురు వ్యక్తులు సామూహిక లైంగిక దాడి

**బెంగళూరు, జూన్ 1:** బాలికపై ఆరుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వీడియో రికార్డ్ చేసి ఆమెను బ్లాక్‌మెయిల్ చేశారు. మరోసారి ఆ బాలికపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. మళ్లీ బెదిరించడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కర్ణాటకలోని బెలగావిలో ఈ సంఘటన జరిగింది. 15 ఏళ్ల బాలికను ఆమె స్నేహితుడు ఆరు నెలల కిందట బెలగావి శివార్లలోని కొండ ప్రాంతానికి తీసుకెళ్లాడు. తన స్నేహితులతో కలిసి ఆ మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిని మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేశారు.కాగా, ఈ వీడియోతో బాలికను ఆ వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేశాడు. అక్కడకు రాకపోతే వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించాడు. మళ్లీ ఆ ప్రాంతానికి ఆమెను రప్పించాడు. తన స్నేహితులతో కలిసి గ్యాంగ్ రేప్‌నకు పాల్పడ్డాడు. మరోసారి దీనిని రికార్డ్ చేశాడు. పదేపదే ఆమెను బెదిరించసాగాడు. మరోవైపు విసిగిపోయిన ఆ బాలిక మే 31న పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆ వెంటనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మిగతా నలుగురు నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

2-6Pg6exHMNWJQEfffffffff.qxd:2-6Pg6exHMNWJQE.qxd 01/01/01 9:43 AM Page 1



# దేవాలయాల బదలీల్లో అందరికి అవకాశం కల్పించండి!

## రాష్ట్ర కార్యదర్శి సింగరాజు బాలసుబ్రమణ్యం శాస్త్రి



**శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో బదిలీలతో అందరికి అవకాశం కల్పించాలని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్రపౌరోహితం విభాగం కార్య దర్శి సింగరాజు బాలసుబ్రమణ్యం శాస్త్రి పిలుపు నిచ్చారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ సర్వసభ్యసమావేశం నిర్వహించినట్లు వివరించారు. ఈ అంశాలకు సంబంధించి ఆయన మీడియాకు వివరిస్తూ రాష్ట్రంలో ఎంతో ప్రాశస్త్యం కల్గిన దేవాలయాల్లో ఒక్కొక్క దేవాలయంలో ఒక్కొక్క సంప్రదాయం ఉంటుందన్నారు. అక్కడ పూజా విధానాలు భిన్నంగా ఉంటాయని వివరించారు. అయితే ఆచార వ్యవహారాలకు సంబంధించి అర్చకులు, పరిచారకులను భిన్న సంప్రదాయాలు, సంస్కృతులతో వారిని బదిలి చేయటానికి వీలుండదని కానీ దేవాలయాల్లో వేదపారాయణ చేయటానికి నియమింపబడ్డ వారిని ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేసేటటువంటి వారికి వర్తించే నియమని బంధనలు వీరికి వర్తింపజేయక పోవటం ఆశ్చర్యకరమన్నారు. ఒక దేవాల యంలో జీతభత్యాలు ఇవ్వలేక మరో దేవాలయానికి బదిలి చేస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ విషయాన్ని ఎందుకు గుర్తించలేక పోవటం ఏమిటని ప్రశ్నించారు. వేదపారాయణ దారులను ఒకే చోట సంవత్సరాల కొద్ది ఉండటంతో కొన్ని అవకతవకలు, అక్రమాలకు పాల్పడుతూ ఆయా దేవాలయాలకు క్షేత్రాలకు కళంకం తెస్తున్నారని కావున సిఎం, డెప్యూటీ సిఎం, దేవాదాయశాఖ మంత్రి, స్థానిక నాయకులు పరిశీలించాలన్నారు. వేదపండితులను బదిలీల ఉత్తర్వులను అమలు చేయాలన్నారు.

## జులై 9న నిర్వహించే ఆందోళనకు జర్నలిస్టు సంఘాల మద్దతు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** రద్దు చేసిన చట్టాలను తక్షణమే పునరుద్ధరించాలని జాతీయ కార్మిక సంఘాలు జులై 9న నిర్వహించే ఆందోళనలో జర్నలిస్టులు కూడా పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) పిలుపునిచ్చింది. ఈ మేరకు విశాఖపట్నంలో జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# భార్యపై భర్త హత్యాయత్నం

**నెల్లూరు క్రైమ్, జూన్ 1, ప్రభాతవార్త :** భార్యపై అనుమానం పెంచుకున్న ఓ దుర్మార్గుడు చివరకు ఆమెను కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాలాజీ నగర్ పోలీసుల కథనం మేరకు శ్రామిక్ నగర్‌కు చెందిన బండ్ల రమ, శ్రీనాథ్ దంపతులకు 2017లో వివాహమైంది. శ్రీనాథ్ ఆటో నడుపుతూ జీవనోపాధి సాగిస్తున్నాడు. రమ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్మూర్తి నగర్‌లో బ్యూటీ సెలూన్‌లో పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న శ్రీనాథ్ తరచు ఆమెతో గొడవ దిగుతుండేవాడు. దీనికి కొంత కాలం కిందట ఆమె నాలుగు దూరంగా జరిగి తమ ఇద్దరు పిల్లలతో జీవిస్తూ వచ్చింది. ఇటీవల పెద్దలు వారిద్దరికీ రాజీ కుదరచ్చడంతో తిరిగి భర్తతో కలిసి కాపురం చేస్తోంది. అయినప్పటికీ ఆమెపై ఉన్న అనుమానంతో రగిలిపోతున్న శ్రీనాథ్ ఆదివారం పనిచేసే సెలూన్ వద్దకు వచ్చిన రమ్య లోపలికి వెళ్లబోతుండగా ఆమెపై కత్తితో దాడి చేశాడు.

స్థానికులు గుర్తించి కేకలు వేయడంతో శ్రీనాథ్ పరారయ్యాడు. సంఘటన విషయం తెలుసుకున్న బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు సంఘటన స్థలాన్ని చేరుకుని తీవ్ర గాయాలు పాలైన రమ్యను ఆసుపత్రి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## సమిష్టి కృషితో మాదక ద్రవ్య రవహిత భారతావనిని సాధిద్దాం : జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్




**గుంటూరు తూర్పు, జూన్ 1 ప్రభాతవార్త :** సమిష్టి కృషితో మాదక ద్రవ్య రవహిత భారతావని ని సాధిద్దామని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ భార్గవ తేజ ఆధ్వర్యంలో జిల్లా ఈగల్ విభాగం, అబ్కారీశాఖ, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి డ్రగ్ డి ఎడిక్షన్ కేంద్రం వారు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ పౌరులు మాదక ద్రవ్యాల వాడకాన్ని వ్యతిరేకిస్తూ తలపెట్టిన నడక కార్యక్రమాన్ని కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క క్లిష్టమైన సవాలును గుర్తించి, భారత ప్రభుత్వం 2020 ఆగస్టు 15న "నాషాముక్త్ భారత అ భియాన్"ను ప్రారంభించింది. ఇది మాదకద్రవ్య డిమాండ్ తగ్గింపు కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక కింద ఒక కీలక చొరవ. ఈ కార్యక్రమ ప్రారంభంలో 272 మాదక ద్రవ్యాలు అధిక - ప్రమాదకరంగా ఉన్న జిల్లాలను ఎంపిక చేసి వాటిలో అమలు చేయబడింది. మాదకద్రవ్య వినియోగంపై జాతీయ సర్వే, మాదక ద్రవ్య నియంత్రణ బ్యూరో నుండి ఇన్‌పుట్‌ల ద్వారా గుర్తించబడింది. నాషా ముక్త భారత అభియాన్ అప్పటి నుండి దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించింది. పరివర్తన కలిగించే దేశ నిర్మాణ మిషన్‌గా ఊహించబడిన ఎన్‌ఎంబిఏ ఆరోగ్యకరమైన, క్రమశిక్షణ కలిగిన మాదకద్రవ్య రహిత యువత జనాభాను పెంపొందించడం ద్వారా జాతీయ అభివృద్ధి, సామాజిక శ్రేయస్సు మొకచ్క విస్తృత లక్ష్యానికి దోహదపడటం లక్ష్యంగా పెట్టుకుంది. కావున ప్రతి ఒక్కరూ ఈ మాదక ద్రవ్య రహిత భారత్ సాధనపై దృష్టి సారించి విశేష కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో ఎస్పీ, ఇన్‌ఛార్జి కలెక్టర్‌తో పాటు పలువురు పోలీస్, రెవిన్యూ, ఇతరశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో అన్ని ప్రాంతాల్లో యోగా కేంద్రాలు

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్

గుంటూరుతూర్పు, జూన్1, ప్రభాతవార్త: గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రానున్న కాలంలో నలువైపులా యోగా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని



ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయ సాధనలో భాగంగా యోగాంధ్రప్రదేశ్2025 లక్ష్యంగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తులసి రామచంద్ర ప్రభు హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగా గురువు జుజ్జూరు శ్రీనివాసరావు యోగాసనాలు వేయించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, అనారోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని, అందుకే యోగాకు ప్రాముఖ్యత మరింతగా పెరుగుతోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆరోగ్య నిపుణులు, వైద్యులు యోగాను ఒక సమగ్ర ఆరోగ్య సాధనంగా చెబుతున్నారని అన్నారు. యోగా అనేది కేవలం ఆరోగ్యానికే కాదని, మానసిక ప్రశాంతతకూ మార్గమని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, ఆనందం అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. రోజుకు కనీసం 30 నిమిషాలు యోగా చేయడం వల్ల నిద్రలేమి, మానసిక ఒత్తిడి, అధిక రక్తపోటు వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందన్నారు. ఇటీవల కాలంలో యువత కూడా యోగాపై ఆసక్తి చూపుతున్నారని, ఇది సంతోషకరమని పేర్కొన్నారు.

## శ్రీరామనామక్షేత్రంలో సమ్మర్ క్యాంపు ముగింపు సభ



గుంటూరు కల్చరల్, జూన్ 1, ప్రభాతవార్త : స్థానిక సంపత్‌నగర్ శ్రీ రామనామక్షేత్రంలో గత నెలరోజులుగా జరుగుతున్న సమ్మర్ క్యాంప్ ముగింపు సభ ఆదివారం సాయంత్రం జరిగింది. సద్గురు కళానిలయం నిర్వహణలో సభాధ్యక్షులుగా నంది అవార్డు గ్రహీత బసవరాజు జయశంకర్, ఆత్మీయ అతిధిగా ఎస్. వి. రమణ రవిబాబు, నడింపల్లి హనుమంత రావు, ముఖ్యఅతిధి, సన్మాన గ్రహీత ప్రముఖ నాట్యాచార్యులు, కళారత్న పురస్కార గ్రహీత కాజా సుబ్రహ్మణ్యం దంపతులు, శిక్షణాచార్యులు బసవరావు జయశంకర్, పి. వి. లక్ష్మి తేజస్వి, వై. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీకిన్నెర, బి. రామకృష్ణారావు, పి. హేమలతా నారాయణ పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు శ్రీమాన్ రాఘవాచారి వేదస్వస్థి ప్రార్ధనతో ప్రారంభించారు. ముఖ్యఅతిధి మాట్లాడుతూ నెలరోజుల పాటు సాంప్రదాయ కళల్లో ఉచిత శిక్షణా శిబిరాన్ని నిర్వహించిన జయశంకర్ మరియు వారి బృందం అభినందనీయులన్నారు. ప్రత్యేకంగా చిన్నారుల తల్లిదండ్రులు అందించిన సహకారం ప్రశంసనీయమన్నారు. అనంతరం అతిధులు కళారత్న గ్రహీత కాజా సుబ్రహ్మణ్యం దంపతులను ఘనంగా సత్కరించారు. చిన్నారులకు శిక్షణ నిచ్చిన గురువులను సన్మానించి, చిన్నారులకు ప్రశంసాపత్రాలను అందించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు అద్భుత ప్రదర్శనలిచ్చారు.

# ఉద్యోగుల హక్కుల సాధనే ధ్యేయం

## ఎపి ఎన్జీవోస్ నూతన అధ్యక్షుడు విద్యాసాగర్



ఏపీ ఎన్జీవోస్ నూతన అధ్యక్షునిగా విద్యాసాగర్ ప్రమాణం చేస్తున్న దృశ్యం


**విజయవాడ, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా మూడు దశాబ్దాలకు పైగా వివిధ పదవులు నిర్వహించిన నన్ను ఏపీఎన్జీవో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడాన్ని జీవితంలో మరచిపోలేనని ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం వారి వెన్నంటే ఉంటానన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి. సామరస్యంగా చర్చించి, పరిష్కారం కోసం కృషిచేస్తా అని విజయవాడలోని ఏపీఎన్జీవో హోమ్‌లో నిర్వహించిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యాసాగర్‌ను ఆమోదిస్తూ కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. తరువాత ఏపీఎన్జీవో కార్యాలయం నుంచి ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగిన మహాత్మాగాంధీ రోడ్డులోని కల్యాణ మండపం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. సభలో విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా తన కార్యాచరణ ఉంటుందన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు రూ.27500 కోట్ల బకాయిలు పెట్టిందని గుర్తుచేశారు. ప్రస్తుత పాలకుల దృష్టికి ఆయా అంశాలను ఇప్పటికే తీసుకెళ్లామని, ప్రభుత్వం పీఆర్సీ ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు, సరెండర్ లీవ్ మంజూరు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చాక ఉద్యోగులకు రూ.7500 కోట్ల బకాయిలు చెల్లించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసుకుంటున్నారని పేర్కొన్నారు. అంతకు ముందు విద్యాసాగర్‌తో ఏపీఎన్జీవో పూర్వ అధ్యక్షుడు కేవీ శివారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. ఎపి ఎన్జిఒ పూర్వ అధ్యక్షులు కెవి శివారెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో ఎంతో పేరు ప్రతిష్టలు కలిగిన ఎపి ఎన్జిఒ సంఘానికి విద్యాసాగర్ వంటి నాయకుల అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రతి ఒక్క ప్రయోజనాన్ని ఉద్యోగులకు విద్యాసాగర్ అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పాల్గొని నూతన నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ బొండా ఉమామహేశ్వరరావు 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తలకు కూడా బెల్ట్‌షాపులు

## బ్రాంది షాపులన్నీ ఎంఎల్ఎలవే..సీసాకు పది రూపాయల కమీషన్

### రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజం



పోస్టర్లను విడుదల చేస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో:** మద్యం షాపులన్నీ టిడిపి ఎమ్మెల్యేలవే అని, మద్యం షాపుల్లో సీసాకు 10 రూపాయలు చొప్పున కమిషన్లు పెట్టుకున్నారని, బెల్ట్ షాపులు మాత్రం టిడిపి కార్యకర్తలకు ఇచ్చారని రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. వైసిపి కార్యకర్తలు, నాయకులను వేధించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతోందని, రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్కును అమలు చేస్తూ పోతే వైసీపీ కార్యకర్తలు కూడా ఎక్కడికక్కడ బుక్కులు రాసుకుంటారని ఆయన హెచ్చరించారు. వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టే వెన్నుపోటు దినంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం జిల్లాలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసగించారనే బాధ, వెన్నుపోటుకు గురవుతున్నామని భావిస్తున్న తరుణంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెన్నుపోటు దినంకు పిలుపునిచ్చారన్నారు. ఆరోజు రాప్తాడులో నియోజకవర్గ వ్యాప్తంగా బాధితులు, ప్రజలను కలుపుకొని కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. గతేడాది కాలంలో రాష్ట్రంలో 390 మంది వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలను హత్య చేశారని పేర్కొన్నారు. మరో 376 మందిపై హత్యాయత్నాలు చేశారన్నారు. అరాచకంగా బీహార్‌ను తలదన్నేలా పరిపాలన సాగుతోందంటూ డిల్లీలో కూడా గళం ఇప్పే పరిస్థితి దాపురించిందన్నారు. వైఎస్సార్‌సిపి కార్యకర్తలపై 2466 అక్రమ కేసులు బనాయించి, అలాగే 500 మందిని జైల్లో పెట్టారన్నారు. 440 మంది సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి, వీరిలో 79 మందిని జైళ్లకు పంపారని, మొన్న జరిగిన దగానాడులో వికాటహాసాలతో లోకేష్ బాబు ఇవే చెప్పాడన్నారు.

# స్విమ్మింగ్ టోర్నీలో జగ్గయ్యపేట బాలుర ప్రతిభ




హైదరాబాద్‌లో జరిగిన ఈతల పోటీల్లో 14 పతకాలు సాధించిన జగ్గయ్యపేట ముగ్గురు బాలురు పొలది వివేక్, కూచిపూడి సుబ్రహ్మణ్య కృష్ణ, కూచిపూడి రేవంత్‌లతో కోచ్ పొట్టాబత్తిన సందీప్.

**జగ్గయ్యపేట, జూన్ 1, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో జరిగిన ఈతల పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ముగ్గురు బాలురు విశేష ప్రతిభ ప్రదర్శించి 14 పతకాలు కొల్లగొట్టారు. హైదరాబాద్ నల్లగండ్ల ఎపిస్టెమో వికాస్ లీడర్‌షిప్ స్కూలు ప్రతినిధులు అండర్ 16 బాలలకు ఆదివారం టోర్నీ నిర్వహించారు. ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు పర్యవేక్షణలో యువకోచ్ పొట్టాబత్తిన సందీప్ ద్వారా కేవలం నెల రోజుల వేసవి శిక్షణలను పొందిన జగ్గయ్యపేట, మణుగూరు బాలురు పొలది వివేక్, కూచిపూడి సుబ్రహ్మణ్య కృష్ణ, కూచిపూడి రేవంత్ 2 స్వర్ణ, 7 రజిత, 5 కాంస్య పతకాలు కైవశం చేసుకుని ఈఘనత సాధించారు. అండర్ 14 విభాగంలో వివేక్ కిక్‌బోర్డ్, ఫ్రీ స్టైల్, బ్యాక్‌స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, ఫ్రీ స్టైల్ రిలేలో 5 పతకాలు అలాగే అండర్ 12 విభాగంలో సుబ్రహ్మణ్యకృష్ణ 4 పతకాలు, అదే విభాగంలో రేవంత్ 5 పతకాలు సొంతం చేసుకున్నారు. విజేతలను స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డ్రీమర్స్ స్విమ్మర్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి దంపతులు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, డిఎస్‌పి మోటపోతుల కిషోర్‌బాబు, డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్, ట్రెజరర్ పి రమాదేవి, కోచ్ సహాయకులు ఏ రమేష్‌బాబు, డాక్టర్ సామినేని దీపక్‌కుమార్, సీనియర్ జర్నలిస్ట్-స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్ యలదండి శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె కరుణాకర్, పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, పి పాండురంగారావు, టీచర్ స్విమ్మర్ పర్చా లక్ష్మణరావు, కుర్ర శ్రీనివాస్, గంధం రాంబాబు, తుమ్మడపు నారాయణ తదితరులు అభినందించారు. బాలల తలిదండ్రులు కూచిపూడి శ్రీనివాసరావు, పొలాది వెంకటఅప్పారావు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా సుబ్రహ్మణ్య స్వామివార్ల కల్యాణం

## జూన్ 5 నుండి స్మార్త వేదపాఠశాల ప్రవేశాలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 1, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో జేష్ఠమాసం శుద్ధ షష్ఠి సందర్భంగా ఆదివారం శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను నూతన వధూవరులుగా పలురకాల వర్ణమయ పుష్పాలంకరణ చేసి ప్రత్యేకంగా రూపొందించిన వేదికపై వేంచేపు చేశారు. అనంతరం కళ్యాణాన్ని వేడుకగా నిర్వహించారు.

**జూన్ 3 నుండి నవగ్రహ మండపం పునప్రతిష్ట:** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో జూన్ 3 నుండి 5 వరకు నవగ్రహ మండపం పున:ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తామని ఇఒ వికే శీనా నాయక్ తెలిపారు. ఆలయ వైదిక కమిటీ సూచనల మేరకు జరిగే ఈ కార్యక్రమాలు జూన్ 3న ఉదయం 7.30లకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, అంకురార్పణ, క్షీరాధివాసం, ఉదయం 8.30 గంటలకు మంటప పూజలు, మూలమంత్ర హవనములు, అధివాసములు, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన, అధివాసములు, హారతి, మంత్రపుష్పము, ప్రసాద వితరణ జరుగుతాయన్నారు. 4వ తేదీ ఉదయం మంటప పూజలు, మూలమంత్ర హవనములు, అధివాసములు, సాయంత్రం 4 గంటలకు మూలమంత్ర హవనములు, మంటప పూజలు, హారతి, మంత్రపుష్పము, ప్రసాద వితరణ, 5వ తేదీ ఉదయం 7.52లకు నవగ్రహ ప్రతిష్ట, యంత్ర ప్రతిష్ట, పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణ, కార్యక్రమ స్వస్తి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులవ్వాలన్నారు.

**జూన్ 5నుండి స్మార్త వేదపాఠశాల ప్రవేశాలు:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నిర్వహణలో పోరంకి నిర్వహిస్తున్న స్మార్త వేదపాఠశాలలో జూన్ 5 నుండి స్మార్త వేదవిద్యాభ్యాసానికి ప్రవేశాలు పున:ప్రారంభం అవుతాయని ఇఒ వికె శీనానాయక్ తెలిపారు.

**దుర్గమ్మవారి సేవలో విజయవాడ సిపి :** దుర్గమ్మవారిని ఆదివారం విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు సతీ సమేతంగా దర్శించు కున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశ్వీరచనాలు పలికారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం:** దుర్గమ్మవారికి ఆదివారం హైదరబాద్‌కు చెందిన శ్రీ చినజీయర్ స్వామి నృత్య కళాక్షేత్రం ఆచార్యులు జి పవన్ కుమార్ నేతృత్వంలో పలు కీర్తనలకు అనుగుణంగా విద్యార్థులు అద్భుతంగా నృత్య నీరాజనాలర్పించి భక్తుల మన్ననలందుకున్నారు.



శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని



కళ్యాణోత్సవం సిపి రాజశేఖర్ దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



# విద్యుత్ రెగ్యులేటరీ నిబంధనలకు సవరణ ప్రకటించిన ఎపి ఇఆర్‌సి

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగదారులు కోరిన విధంగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేసినప్పుడు అయ్యే ఖర్చుల రికవరీకి సంబంధించి విద్యుత్ రెగ్యులేటరీ చట్టంలోని నిబంధనలకు నాలుగో ముసాయిదా సవరణను ఏపీఈఆర్సీ ప్రకటించింది. 150 కిలోవాట్లు, అంతకు మించిన లోడ్‌కు కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు డిస్కంలు వసూలు చేయాల్సిన ఛార్జీలను నిర్దేశించే అధికారాన్ని కమిషన్‌కు కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ కట్టబెట్టింది. దీనికి అనుగుణంగా 2023-24, 2024-25 లో 150 కిలో వాట్‌ల వరకు కొత్త కలెక్షన్ ఇచ్చేందుకు డిస్కంలు వసూలు చేసిన ఛార్జీలను పరిగణనలోకి తీసుకుని ముసాయిదా మార్గదర్శకాలను కమిషన్ ప్రతిపాదించింది. డిస్కంల వసూలు చేసినల ఛార్జీలను పరిగణ నలోకి తీసుకుని ముసాయిదా మార్గదర్శకాలను కమిషన్ ప్రతిపాదించింది. డిస్కంల నెట్‌వర్క్ నుంచి కి.మీ పరిధి వరకు 150 కిలోవాట్ల లోడ్ వరకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో డెవలప్‌మెంట్ ఛార్జీలను కమిషన్ నిర్దేశించింది. వినియోగదారుడు తమ లోడ్ 100 హెచ్‌పీ/75 కిలోవాట్లకు మించినట్లయితే వారం తట వారే 150 కిలోవాట్ల వరకు ఎల్‌టీ /హెచ్‌టీ ఎంచుకోవచ్చు, ఈ ఛార్జీలతో పాటు అప్లికేషన్ ఫీజు సెక్యూరిటీ డిపాజిట్‌ను రెగ్యులేటరీ నిబంధనల మేరకు చెల్లించాలి. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త అదనపు లోడ్ సేవలకు సంబంధించి సర్వీస్ లైన్ ఛార్జీల షెడ్యూల్‌ను పంపిణీ సంస్థలు కమిషన్‌కు ప్రతి పాదన సమర్పించవచ్చు. గత ఆర్థిక సంవత్స రంలో 150 కిలోవాట్ల వరకు జారీ చేసిన కొత్త సర్వీసలకు అయిన వాస్తవ ఖర్చుల వివరాలతో డిస్కంలు వాఖలు చేసిన వివరాలను పరిశీలించి 120 రోజుల్లో కమిషన్ ఉత్తర్వులు ఇస్తుంది. డిస్కంల నుంచి ఎలాంటి నరపతిపాదనలూ రానట్లయితే రివజ్డ్ ఛార్జీలను ఖరారు చేసే వరకు 2025-26 ఆర్థిక సంవత్స రంలో పేర్కొన్న ఛార్జీలనే కమిషన్ పరిగణనలోకి తీసకుంటుంది.

## నల్లపాడు ఎస్సీకాలనీలో రేషన్ పంపిణీ పండుగ

**గుంటూరు కల్చరల్, జూన్ 1, ప్రభాతవార్త :** నల్లపాడు ఎస్సీకాలనీలో ఆదివారం రేషన్ పంపిణీ పండుగ చౌక డిపో నెంబర్ 228 లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 27వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి విచ్చేసి ఆమె చేతుల మీదుగా కార్డుదారులకు రేషన్ పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి డివిజన్ అధ్యక్షులు గుంటూరు ప్రఖ్యాత్, షేక్ షుకూర్, నల్లపాడు జనసేన డివిజన్ అధ్యక్షులు చల్లా ఉషారెడ్డి, సమాజ చైతన్య సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు, టిడిపినాయకులు మెట్టు ప్రసాద్‌రెడ్డి, మల్లికార్జునరావు గ్రామ టిడిపి జనసేన బిజేపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు కార్డుదారులు తదితరులు రేషన్ పంపిణీ పండుగ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర భంగా స్థానిక కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ డీలర్లు సక్రమంగా కార్డుదారులకు బియ్యం తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. సరుకులు పంపిణీలో సమయపాలన పాటిస్తూ కార్డుదారులకు ఇబ్బంది లేకుండా వారికి నూరు శాతం సరుకులు అందేలా డీలర్ చర్యలు తీసుకోవాలని రాజ్యలక్ష్మి సూచించారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఇంటింటికి రేషన్ సరుకులు పంపిణీ అంటూ వాహనాలను ఏర్పాటుచేసి, ఇంటింటికి ఇవ్వకుండా ఒక నిర్దిష్ట ప్రాంతంలో వాహనాన్ని పెట్టి కార్డుదారులను అక్కడికి పిలిపించి ఇవ్వటంతో సంవత్సరాల తరబడి కార్డుదారులు ఇబ్బందులు పడ్డారని పలువురు కార్డుదారుల వాపోయారు. తెలుగుదేశం ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకొని పాత విధానం మాదిరి చౌక డిపో డీలర్ దగ్గర సరుకులు పంపిణీ చేయడం మంచి నిర్ణయమని పలువురు కార్డుదారులు ప్రజలు చంద్రబాబు నిర్ణయాన్ని హర్షించాలి, రేషన్ డీలర్లు సైతం ఈ నిర్ణయం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. రేషన్ సరుకుల పంపిణీలో ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొస్తామని డీలర్ జె. హైమావతి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సమాజ చైతన్య సంఘం కార్యకర్తలు, నాయకులు రేషన్ పంపిణీ పండుగకు విచ్చేసిన అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. రేషన్‌కార్డుదారులైన దివ్యాంగులకు 65సంవత్సరాలు దాటిన వృద్ధులకు వారి ఇంటివద్దనే వెళ్ళి డీలర్ జె. హైమావతి రేషన్ సరుకులను పంపిణీ చేశారు.

# నేటి నుంచి అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

## స్లాట్‌తో పెరిగిన రిజిస్ట్రేషన్లు, సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్‌బాట్

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ (ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రక టించారు. రాష్ట్రవ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం స్టాంప్స్ రిజిస్ట్రేషన్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతిరహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానంతో తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు,2వ దశలో 25 సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో మే12నుంచి నేటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని,స్లాట్ బుకింగ్‌తో 3 డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు,మనోభీష్టంమేరకే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తుందన్నారు. అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలందించడవే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్-ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ మేధ 82476 23578 వాట్సాప్ నెంబర్‌ను అందుబాటులోకి తీసు కువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియతో రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని, రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్,స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు,సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు.గిఫ్ట్ డీడ్,సేల్ డీడ్‌పై రిజిస్ట్రేషన్ ఛార్జీలుమార్కెట్ ధరలు తదితర అంశాలపై ఎఐ చాట్‌బాట్ మేధ ద్వారా సమాచారం తెలుసు కోవచ్చన్నారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్‌లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు,పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌ను త్వరలో తీసుకువస్తా మన్నారు. ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి.స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోపని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట,గండిపేట, ఇబ్రహీం పట్నం, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమించినట్లు చెప్పారు.

ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చునని, ప్రతి కార్యాలయంలో రోజుకు 48స్లాట్‌లు బుక్ అవుతాయన్నారు.

స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం5 నుంచి 5.30గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్లాట్ బుకింగ్‌తో పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్‌ఈ సంతకం ప్రవేశపెడు తున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో ప్రయోగాత్మక అమలు చేస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

# టిజిసిఎస్‌బి మరో ఘనత.. సైబర్ నేరాల్లో భారీగా తగ్గుదల

## కీలక కేసుల్లో పురోగతి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** సైబర్ నేరాల నివారణలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) మరో ఘనతను అందుకుంది. సైబర్ నేరాల కట్టడి, కీలక కేసుల్లో నిందితుల అరెస్టు, నేరగాళ్ల కాజేసిన సొత్తు రికవరీలో ఇప్పటికే దేశంలోనే మొదటి స్థానంలో వున్న టిజిసిఎస్‌బి తాజాగా ఈ ఏడాది మొదటి నాలుగు నెలల వ్యవధిలో అనేక అంశాలలో నేరాలను భారీగా తగ్గేలా చేసింది. జాతీయ స్థాయిలో నమోదైన గణాంకాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాల కట్టడి అగ్రభాగానా వుందని టిజిసిఎస్‌బి డిజి శిఖా గోయల్ తెలిపారు. ఈ మేరకు ఆమె ఆదివారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థిక నే రాలకు సంబంధించిన సైబర్ నేరాలు ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు గత ఏడాదితో పోలిస్తే 11 శాతం తగ్గాయి. గత ఏడాది సెప్టెంబర్ నుంచి డిసెం బర్ నెలతో పోలిస్తే 5.5 శాతం తగ్గాయి. ఇక ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ నెల వరకు సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొత్తు గత ఏడాది తో పోలిస్తే 19 శా తం తగ్గాయి. గత ఏడాది సెప్టెంబర్, డిసెంబర్ నెలలతో పోలిస్తే ఇది 30 శాతం తగ్గుదలగా వుంది. జాతీయ స్థాయిలో ఈ తరహా నేరాలలో 12 శాతం పెరు గుదల వుంది. ఇక రాష్ట్రంలో ఈ ఏడాది మొదటి నాలుగు నెలల వ్యవధిలో రికవరీ 16 శాతం వుంది. గత ఏడాది ఇది 13 శాతంగా నమోదయ్యింది. గత ఏడా దిలో సైబర్ నేరాలకు సంబంధించి 6,763 కేసులు నమోదవగా ఈ ఏడాది ఇప్పటి వరకు ఈ సంఖ్య 7525గా వుంది. గత ఏడాది 234 మంది సైబర్ నేర గాళ్లను అరెస్టు చేయగా ఈ ఏడాది ఇప్పటి వరకు 626 మందిని అరెస్టు చేశారు. సైబర్ నేరగాళ్లపై 89 పిటి వారంట్లు జారీ చేశారు. సైబర్ నేరాల నివారణలో టిజిసిఎస్‌బి చేబట్టిన చైతన్య కార్యక్రమాల వల్ల ఈ ఫలితాలు సాధించగలిగామని డిజి శిఖా గోయల్ తెలిపారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.



ప్రసంగిస్తున్న పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

# శాంతి చర్చలపై ముఖ్యమంత్రితో చర్చిస్తా

## పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని,కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలకు పూనుకోవాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం కమిటీ ఛైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఖనిజ సంపదను దోచిపెట్టడానికి అమాయకులైన గిరిజనులను చంపడం దారుణమని అన్నారు.మావోయిస్టుల పేరుతో సాధారణ ప్రజలను కాల్చి చంపుతున్నారని తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేసి కాల్పుల విరమణ ప్రకటించి సీపీఐ(మావోయిస్టు) పార్టీతో శాంతి చర్చలకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులపై జరుగుతున్న దాడులు నిలిపివేసేందుకు చర్చలు జరగాలన్నారు. సామాజిక, ఆర్థిక అవసరాల నేపథ్యంలో జరుగుతున్న పోరాటాలను శాంతి చర్చలతో పరిష్కరించుకోవాలని సూచించారు.

సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు చర్చలు జరపాలని అన్నారు. కేంద్రం, మావోయిస్టులు శాంతియుతంగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. మావోయిస్టులతో శాంతి చర్చల కోసం పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం దండకారణ్యంలో జరుగుతున్న ఆపరే షన్ కగార్ ఆపి కాల్పుల విరమణ ప్రకటించి.. కేంద్రం, మావోయిస్టులు శాంతి చర్చలు జరపడానికి మద్దతిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు కందిమల్ల ప్రతాప్‌రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, న్యూడెమోక్రసీ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య, పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ అన్వర్‌హుస్సేన్, ఆర్‌ఎస్‌పి నేత జానకీరాములు, పశ్య పద్మ, కె.గోవర్ధన్, ఎంసిపి(యు) నేత గాదగోని రవి పాల్గొన్నారు.

# తెలంగాణలో స్ట్రాటజిక్ రోడ్స్ పాలసీ మేరకు నిర్మాణాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణలో స్ట్రాటజిక్ రోడ్స్ పాలసీ25.07.2024 ప్రకటించారు. ఆదిలాబాద్ లో జాతీయ రహదారుల అభివృద్ధి కి శంకుస్థాపన చేశారు. బంజారాహిల్స్ లో బాబు జగజీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవం చేశారు. ఎన్ హెచ్ 44 పై రూ.15 కోట్ల వ్యయంతో 5.320 కిలోమీటర్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రీజినల్ రింగ్ రోడ్ వరకు హెచ్‌ఎండిఏ పరిధి విస్తరింపు, ఆర్‌ఆర్‌ఆర్ నుంచి ఓఆర్‌ఆర్ కు అనుసంధానం ఉండేలా రేడియల్ రోడ్లు. కృష్ణా గోదావరితో పాటు కొత్త ప్రాజెక్టుల వినియోగం. రోడ్లు లేని 422 గ్రామాలు, 3177 ఆవాసాలకు తారు రోడ్లు. సికింద్రాబాద్ అల్వాల్ సమీపంలో రాజీవ్ రహదారిపై రూ.2232 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనులకు శంకుస్థాపన. రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం) నిర్మాణం చేపట్టనున్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో రహదారుల నిర్మాణానికి దాదాపు రూ.8,996 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. రూ.52.76 కోట్లతో మెదక్ నియోజకవర్గంలో వివిధ గిరిజన గ్రామాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం చేయనున్నారు. రూ.35 కోట్లతో ఏడుపాయల వద్ద రోడ్డు విస్తరణ. అల్వాల్ సమీపంలో రాజీవ్ రహదారిపై రూ.2232 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన. చేశారు.

హైదరాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారిపై రూ.1580 కోట్లతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు భూమిపూజ చేశారు. ఎల్‌బీనగర్ సమీపంలో బైరామల్ గూడ ఫ్లైఓవర్ ప్రారంభించారు. ఆరంఘర్ నుంచి జూ పార్క్ వరకు ఫ్లైఓవర్ 9.03.2024న ప్రారంభించారు. మీర్ ఆలం చెరువు సమీపంలో దాదాపు రూ.360 కోట్ల అంచనా వ్యయంతో 4లేన్ వంతెన నిర్మాణం చేపట్టారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేషన్ అండ్ ట్రాన్స్ ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ ద్వారా జీహెచ్‌ఎంసీలో రూ. 5,942 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు.

వాన పడితే నీళ్లు నిలిచి ట్రాఫిక్ స్తంభించిపోతున్న సమస్యను పరిష్కరించేందుకు సిటీలో నీళ్లు నిల్వ ఉండే జంక్షన్లన్నింటా వాటర్ ఇన్ టేక్ వెల్స్ ఏర్పాటు చేస్తున్నారు. కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ రద్దీని అధిగమించేలా రూ.826 కోట్లతో అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టారు. రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం). సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు 189 కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టారు. రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లతో పాటు ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫీల్డ్ రహదారికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.



# బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, జూన్ 1,ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రిజర్వేషన్ల పెంపు కోసం సిఎం నేతృత్వంలో అఖిలపక్షంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఢిల్లీకి వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కలింగభవన్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంఘాలు చేసిన పోరాటం పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి త్వరలోనే దేశవ్యాప్తంగా సమగ్ర కులగలను చేపడతామని ప్రకటించడం అభినందనీయమని కానీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లు కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి కల్పించాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వాన్ని బీసీలు విశ్వసిస్తారని అన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలను రాజకీయంగా చైతన్యం చేయడానికి జూన్, జూలై రెండు నెలల్లో రాష్ట్రంలోని 33 జిల్లాలు పర్యటించి సభలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్ చారి కన్వీనర్, బాలగోని బాలరాజుగౌడ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, ప్రొఫెసర్ భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేసేదాకా పోరాడుతాం



ధర్నాలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఒవైసీ

## ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మౌలానా నయిపుల్లా రహమాన్

## బోర్డు చేసే పోరాటానికి పూర్తి మద్దతిస్తాం

## ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 1, ప్రభాతవార్త:** వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాటం ఆగదని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు మౌలానా నయిపుల్లా రహమాన్ స్పష్టం చేశారు. ఆదివారం వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఛలో ఇందిరాపార్కు పేరుతో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ, ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు అధ్య క్షుడు మౌలానా నయిపుల్లా రహమాన్, ఎమ్మెల్యేలు అహ్మద్ బలాలా, జాఫర్ హుస్సేన్ మేరాజ్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొయినుద్దీన్, మహ్మద్ ముబీబ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం రద్దు కోసం రాజకీయాలకు అతీతంగా ముస్లిం సంఘాలన్నీ ఐకమత్యంగా పోరాటం చేసి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు చేస్తున్న పోరాటం అభినందనీయమని, ఈ పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు చేస్తున్న పోరాటానికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, అదే విధంగా ముస్లిం సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు మౌలానా నయిపుల్లా రహమాన్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ సిఏఏ, ఎన్ఆర్‌సీ, వక్ఫ్ సవరణ చట్టం వంటి నల్ల చట్టాలను తీసుకువచ్చి, ముస్లింల వ్యక్తిగత హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటోందని, దీనిపై అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి, కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో ముస్లిం సంఘాల నాయకులు, ముస్లింలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జూనియర్ లెక్చరర్లకు రెండో వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వాలి

## వివక్ష చూపుతున్న ప్రిన్సిపాళ్లు

## మూల్యాంకన కేంద్రాల్లో నల్లబ్యాడ్జిలతో

## గెజిటెడ్ లెక్చరర్ల అసోసియేషన్ నిరసన

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్స్ (జెఎల్)కి రెండో వార్షిక ఇంక్రిమెంట్ చేయ డంలో ప్రిన్సిపల్స్ వివక్ష చూపుతున్నారని గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ మండిపడింది. రెండో ఇంక్రిమెంట్‌ను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రంలో భోజన విరామ సమయంలో అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్స్, అధికారుల మొండి వైఖరి నశించాలని.. రెండో ఇంక్రిమెంట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రెగ్యులర్ అయిన అధ్యాపకులకు మే నెలతో రెండు సంవత్సరాలు పూర్తయిందన్నారు. మొదటి సంవత్సరం ఇంక్రిమెంట్ చేసిన ప్రిన్సిపల్స్.. రెండో సంవత్సరం కావాలనే కొంతమంది తప్పుదు సూచనలతో ఇంక్రిమెంట్ నిలిపివేయడం దారుణమన్నారు. పలు కళాశాలల ప్రిన్సిపల్స్ మే నెల వేతనం సైతం చేయలేదన్నారు. న్యాయంగా సహజంగా రావాల్సిన ఇంక్రిమెంట్స్‌పై ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలు ఉన్నాయంటూ ప్రొబిషనరీ క్లియర్ కాలేదంటూ అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. గతంలో రెగ్యులర్ అయిన ఎంటిఎస్ 2008, 2012లో నియా మకమైన అధ్యా పకులకు ప్రొఫెషనరీ పీరియడ్ డిక్లేర్ కాకుండా ఇంక్రిమెంట్ చేశార న్నారు. కేవలం కాంట్రాక్ట్ నుంచి రెగ్యులర్ అయిన అధ్యాపకులకు మాత్రమే కుంటి సాకులు చూపుతూ ఇంక్రిమెంట్ చేయకుండా వివక్ష పూరితంగా వ్యవ హరిస్తున్నారని కనకచంద్రం మండిపడ్డారు. 20 సంవత్సరాలు కాంట్రాక్ట్ అధ్యా పకులుగా పనిచేస్తూ ప్రభుత్వ కాలేజీలను కాపాడుతున్న అధ్యాపకుల పట్ల ఈ విధమైన ధోరణి సరికాదన్నారు. ఇంక్రిమెంట్ వేతనాలు చేయని ప్రిన్సిపల్స్‌పై న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ తమ దోరణినీ మార్చుకోకుంటే కళాశాలలోని ప్రశాంత వాతా వరణము చెడిపోవడానికి వారే కారకులవు తారన్నారు. కొంతమంది అధ్యా పక, ప్రిన్సిపల్ సంఘాల రాష్ట్ర నాయకుల సూచనలతో ఇంక్రి మెంట్ చేయకుండా మాకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు.

# ఎడ్‌సెట్ పరీక్షకు 82 శాతం హాజరు

## 74 కేంద్రాల్లో కొనసాగిన పరీక్ష

## 38,758 మంది దరఖాస్తు.. 32,106 మంది హాజరు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఈడీ కాలేల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2025 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. పరీక్షకి 82.84 శాతం మంది హాజరయ్యారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 74 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎడ్‌సెట్-2025కి 38,758 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 32,106 మంది పరీక్షకు హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 82.84 శాతం మంది హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. జరిగిన సెషన్‌లో 19,538 మందికి గానూ 16,117 మంది(82.49శాతం) హాజరయ్యారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరిగిన సెషన్‌కి 19,220 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 15,989 మంది(83.19 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షను సిబిటి విధానంలో నిర్వహించారు. ఎడ్ సెట్-2025 పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించింది. పరీక్ష సందర్భంగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, కాకతీయ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ కె ప్రతాప్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ మహమూద్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్‌తోపాటు ఎడ్‌సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వెంకట్రామ్‌రెడ్డి పరీక్షల తీరును పర్యవేక్షించారు.

# మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క భేటీ



**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో మర్యాద పూర్వకంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తనకు పొలిటికల్ అఫైర్స్ కమిటీలో స్థానం కల్పించి నందుకు మీనాక్షి నటరాజన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# మిస్‌వరల్డ్ ఆతిథ్యంతో పెట్టుబడులకు రెడ్‌కార్పెట్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** నగరంలో మే 7 నుంచి 31 వరకు జరిగిన 72వ మిస్‌వరల్డ్-2025 పోటీలు తెలంగాణకు ప్రపంచ గుర్తింపు తెచ్చి పెట్టాయి. ఈ ఈవెంట్ ద్వారా తెలంగాణ సంస్కృతి, పర్యాటక ప్రదేశాలు ప్రపంచానికి పరిచయమయ్యాయి. హోటళ్లు, రవాణా, వ్యాపార రంగాలకు ఆర్థికంగా లాభం చేకూరింది. ఈ పోటీలు తెలంగాణకు బ్రాండింగ్, పర్యాటక, ఆర్థిక, సాంస్కృతిక ప్రచారానికి గొప్ప అవకాశంగా నిలిచాయి. 72వ మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం వేదికగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక అందాల పోటీలు గత నెల 7న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కాగా.. మే 31న హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేతో ముగిశాయి. దాదాపు 20 రోజులపాటు సాగిన ఈ పోటీలోల్ల 108 దేశాల నుంచి సుందరీమణులు పాల్గొన్నారు. గ్రాండ్ ఫినాలేలో థాయిలాండ్‌కు చెందిన ఓపల్ సుచాతా చువాంగ్‌శ్రీ 72వ మిస్ వరల్డ్-2025 కిరీటాన్ని గెలుచుకున్నారు. ఆమెకు మిస్‌వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిజ్‌కోవా (చెక్ రిపబ్లిక్) కిరీటధారణ చేశారు. ఈ పోటీల నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వం, మిస్‌వరల్డ్ ఆర్గనైజేషన్ భారీ ఏర్పాట్లు చేశాయి. ఈ వేడుకను ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేశారు.

హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 72వ మిస్‌వరల్డ్-2025 అందాల పోటీలు తెలంగాణ రాష్ట్రానికి అనేక విధాలుగా లాభాలను చేకూర్చాయి. 'తెలంగాణ జరూర్ ఆనా' అనే నినాదంతో ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రపంచ వేదికపై తనదైన ముద్ర వేసింది. మిస్ వరల్డ్ వంటి ప్రపంచస్థాయి ఈవెంట్‌తో హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. 108 దేశాల నుంచి వచ్చిన పోటీదారులు అంతర్జాతీయ మీడియా, ప్రము ఖులు తెలంగాణ సంస్కృతి, పర్యాటక ప్రదేశాలు, మౌలిక సదుపాయాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం కలిగింది. ఇది తెలంగాణకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకురావడంతో బ్రాండింగ్ చేసుకోవడానికి దోహదపడింది.

మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ పర్యాటక రంగానికి గొప్ప ప్రోత్సాహాన్ని అందిం చాయి.

ప్రపంచ సుందరీమణులు చార్మినార్, వరంగల్ కోట,

## తెలంగాణకు గ్లోబల్ బ్రాండింగ్ లభించిందంటున్న ప్రభుత్వం

యాదాద్రి ఆలయం, బుద్ధవనం వంటి ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్శనలకు సంబం ధించిన విడియోలు, ఫొటోలు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం అయ్యాయి. దీంతో తెలంగాణ పర్యాటక ప్రదేశాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరిగి, భవిష్యత్తులో విదేశీ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. తెలంగాణలోని గ్రామీణ పర్యాటక ప్రాంతాలను కూడా మిస్‌వరల్డ్ సుందరీ మణుల చేత ప్రచారం చేయించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. ఈవెంట్ నిర్వహణతో హోటళ్లు, రవాణా, ఆహార రంగాల్లో తాత్కాలికంగా వ్యాపారం పుంజుకుంది. స్థానిక వ్యాపారాలు, హస్తకళల దుకాణాలకు కూడా ప్రయోజనం చేకూరింది. పోటీలకు హాజరైన అతిథులు, మీడియా, ఇతర సిబ్బంది ద్వారా పెద్దఎత్తున ఖర్చు చేశారు. ఇది ఒకరకంగా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చింది.

మిస్‌వరల్డ్ ప్రారంభ వేడుకల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పేరిణి నృత్య ప్రదర్శనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. 250 మంది కళాకారుల ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో తెలంగాణ కళలు, సంస్కృతి ప్రపంచానికి పరిచయం అయ్యాయి. మిస్‌వరల్డ్ పోటీలు తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని ప్రపంచవ్యాప్తంగా తెలియజేశాయి. సురక్షితమైన, అభివృద్ధి చెందిన ప్రాంతాలకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారు.

ఈ ఈవెంట్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడిదారులకు తెలంగాణ మౌలిక వసతులు, భద్రత, అభివృద్ధి సామర్థ్యంపై అవగాహన కల్పించింది. మిస్‌వరల్డ్ పోటీలు తెలంగాణకు కేవలం అందాల పోటీలుగా కాకుండా, ఒక బ్రాండింగ్, పర్యా టక, ఆర్థిక, సాంస్కృతిక ప్రచార అవకాశంగా నిలిచాయి. ఈ పోటీల్లో భాగంగా అందగత్తెలు వివిధరౌండ్లలో తమ ప్రతిభను ప్రదర్శించడంతోపాటు, తెలంగాణలోని అనేక చారిత్రక కట్టడాలు, ఆలయాలను సందర్శించారు. ఈ పోటీలతో తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, వారసత్వం, పర్యాటక ప్రదేశాలు ప్రపంచానికి తెలిశాయి.

02-06pg10.qxd:02-06pg10.qxd 01/01/01 9:14 AM Page 1



# యుఇఎఫ్ఎ ఛాంపియన్స్‌గా జర్మన్ క్లబ్

## 5-0తో ఇంటర్ మిలాన్ ఓటమి



**న్యూఢిల్లీ:** యూనియన్ ఆఫ్ యూరోపియన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (యుఇఎఫ్ఎ) ఛాంపియన్స్‌గా ప్యారిస్ సెయింట్ జెర్మన్ ఫుట్‌బాల్ క్లబ్ (ఫ్రెంచ్ క్లబ్) అవతరించింది. ఛాంపియన్స్ లీగ్ చరిత్రలో ఫైనల్‌లో ఏ జట్టూ సాధించని అతి పెద్ద విజయాన్ని ఫ్రెంచ్ క్లబ్ నమోదు చేసింది. ఇంటర్ మిలాన్‌ను 5-0 తేడాతో ఓడించి లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఆదివారం జరిగిన అత్యంత ఏకపక్ష ఫైనల్స్‌లో లూయిస్ ఎన్రిక్ నేతృత్వంలోని యువ జట్టు ఇంటర్ మిలన్‌ను ఓడించి పారిస్ సెయింట్-జర్మైన్ చరిత్రలో తొలిసారి ఛాంపియన్స్ లీగ్‌ను కైవసం చేసుకుంది. టీనేజర్ డిజౌర్ డౌ 5-0 తేడాతో రెండు సార్లు గోల్ చేసి అద్భుతమైన విజయాన్ని చేకూర్చాడు. తన మాజీ క్లబ్‌తో ఆడుతున్న అచ్రాఫ్ హకీమి జర్మన్ ఫుట్‌బాల్ క్లబ్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. 20వ నిమిషంలో అతని డిఫ్లెక్ట్ షాట్ వారి ఆధిక్యాన్ని రెట్టింపు చేయడంతో డౌ ప్రొవైడర్ నుండి ఫినిషర్‌గా మారాడు. గంట సమయం తర్వాత డౌ మళ్ళీ గోల్ చేశాడు. ఖ్విచా క్వారత్స్ లియా నాల్గవ గోల్ సాధించడానికి పరిగెత్తగా, ప్రత్యామ్నాయంగా వచ్చిన సెన్నీ మయులు దాన్ని అడ్డుకున్న ఐదు గోల్స్ చేశాడు. ఫ్రెంచ్ క్లబ్ ఆటగాడు అలియాంజ్ అరీనా తన ప్రత్యర్థికి ఆట ప్రారంభం నుండి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. ఫలితంగా 12వ నిమిషంలో ఆధిక్యంలో ఉంది. 63వ నిమిషంలో ఫ్రెంచ్ క్లబ్ స్కోరును 3-0తో సాధించడంతో వారి బ్యాక్ లైన్ సిక్సర్లు మరియు సెవెన్లుగా ఉంది. ఆ తర్వాత 73వ నిమిషంలో డెంబెలే క్వారత్స్ఖెలియాను 4-0తో పంపి ఆటను ముందుకు తీసుకెళ్లాడు. మరియు 19 ఏళ్ల మయులు బార్కోలాతో వన్‌టూ ఆడి 86 నిమిషాల్లో ఐదవ గోల్ చేశాడు. దీంతో 5-0తో ఫ్రెంచ్ క్లబ్ విజయం సాధించింది.

# ప్రొ కబడ్డీ లీగ్ వేలంలో.. రూ.కోట్లు పలికిన ఆటగాళ్లు

## అత్యధిక రేటుకు అమ్ముడైన చియానెహ్

## రూ.2.23 కోట్లతో గుజరాత్ జెయింట్స్



**న్యూఢిల్లీ:** ఆ ప్రొ కబడ్డీ లీగ్‌కు (పీకేఎల్) సీజన్ 12కు సంబంధించి వేలంలో ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోట్ల రూపాయలు కురిపించాయి. ముంబైలో శని, ఆదివారాల్లో జరిగిన వేలంలో అత్యధికంగా మొహమ్మద్ జాషాద్లౌయ్ చియానెహ్ అనే ఆటగాడిని 2.23 కోట్ల రూపాయలతో గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. ప్రొ కబడ్డీ లీగ్ వేలంలో 500 మందికి పైగా ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ పూల్‌లో సీజన్ 11 తర్వాత ఫ్రాంచైజీలు విడుదల చేసిన ఆటగాళ్లతో పాటు, ఇతర దేశీయ ఆటగాళ్లు కూడా ఉన్నారు. అదనంగా, ప్లేయర్ పూల్‌లో ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్-2024 యొక్క ఇద్దరు ఫైనలిస్టుల నుండి 24 మంది ఆటగాళ్లు కూడా వేలంలో పాల్గొన్నారు. వేలంపాటను వారి మూల ధరలు మరియు పాత్రల ఆధారంగా నాలుగు గ్రూపులుగా వర్గీకరించారు. ఎ, బి, సి, డి కేటగిరీగా విభజించి రేటును నిర్ణయించారు. కేటగిరి ఎ లోని ఆటగాళ్ల బేస్ ధర రూ.30 లక్షలు, కేటగిరి బి లోని ప్లేయర్లన బేస్ ధర రూ.20 లక్షలు, సి కేటగిరిలోని ప్లేయర్లకు రూ.13 లక్షలు, కేటగిరి డి జాబితాలో ఉన్న ఆటగాళ్ల బేస్ ధర రూ.9 లక్షలుగా నిర్ణయించారు. ఆటగాళ్లను వారి నైపుణ్యాల ప్రకారం ఆల్ రౌండర్లు, రైడర్లు మరియు డిఫెండర్లుగా విభజించారు. కాగా ఈ వేలంలో దేవంక్‌ను బెంగాల్ వారియర్జ్ రూ.2.20 కోట్లకు, అంకిత్ జగ్లాన్‌ను పాట్నా పైరేట్స్ రూ.1.573 కోట్లకు, అర్జున్ దేశ్వాల్‌ను తమిళ్ తలైవాస్ రూ.1.405 కోట్లకు, అషు మాలిక్‌ను దబాంగ్ ఢిల్లీ రూ.1.90 కోట్లకు. యోగేష్‌ను బెంగుళూరు బుల్స్ రూ.1.125 కోట్లకు, గుమాన్ సింగ్‌ను యూపీ యోధస్ రూ.1.725 కోట్లకు, నితిన్ కుమార్ దంఖల్‌ను జైపూర్ పింక్ పాంథర్స్ రూ.1.0025 కోట్లకు, సచిన్ తన్వర్‌ను పుణెరి పల్టాన్ రూ.1.0575 కోట్లకు ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాయి.



# ఆరెంజ్ క్యాప్‌కు టఫ్ ఫైట్

## పర్పుల్ క్యాప్‌కూ మంచి డిమాండ్

## ప్లేయర్ల పోటా పోటీ

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్, 18వ సీజన్ ముగింపు దశకు చేరుకుంది. రెండో క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లు ముగిశాయి. ఇక ఫైనల్ మాత్రమే జరగాల్సి ఉంది. అయితే అత్యధిక పరుగులు చేసే బ్యాటర్లకు ఇచ్చే ఆరెంజ్ క్యాప్, ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్‌కు ఇచ్చే పర్పుల్ క్యాప్‌కు మంచి డిమాండ్ ఏర్పడింది. దక్కించుకునేందుకు పలువురు ప్లేయర్లు పోటీ పడుతుండటంతో ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్‌లకు టఫ్ ఫైట్ చేయాల్సి న పరిస్థితి ఏర్పడింది. గుజరాత్ టైటాన్స్ ఆటగాడు సాయి సుదర్శన్ (80) కీలక ఇన్నింగ్స్ తో ఆరెంజ్ క్యాప్ రేస్‌లో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం 759 పరుగులు చేసిన సాయి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఇక పర్పువల్ క్యాప్‌ను దక్కించుకునేందుకు గుజరాత్ టైటాన్స్ బౌలరే రేసులో ఉండటం విశేషం. ప్రసిద్ధ్ కృష్ణ 25 వికెట్లతో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అత్యధిక పరుగుల జాబితాలో సాయి సుదర్శన్ టాప్‌లో ఉండగా, ఆ తర్వాత ముంబై ఇండియన్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ (673), శుభ్‌మన్ గిల్ (650), మిచెల్ మార్ష్ 627), విరాట్ కోహ్లీ (614), యశస్వీ జైస్వాల్ (559), కెఎల్ రాహుల్ (539), జోష్ బట్లర్ (538), నికోలస్ పూరన్ (524), సిమ్రాన్ సింగ్ (517) టాప్-10లో ఉన్నారు. ఇందులో గుజరాత్ కెప్టెన్ గిల్, లక్నో సూపర్ జైయింట్ ప్లేయర్ మిచెల్ మార్ష్ రేసు నుండి వైదొలగారు. సాయికి సూర్యకు మధ్య 86 పరుగుల వ్యత్యాసం మాత్రమే ఉంది. అయితే సాయి సుదర్శన్ చేసిన 759 పరుగులను అధిగమించేందుకు సూర్యకు ఇంకా అవకాశం ఉంది. అలాగే ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫైనల్స్ కు దూసుకెళ్లింది. ఆ జట్టు ప్లేయర్ విరాట్ కోహ్లీ టాప్ స్కోరర్‌గా మారాలంటే మాత్రం భారీ శతకం చేయాల్సి ఉంది. ఎందుకంటే సాయి కంటే విరాట్ 145 పరుగులు వెనుకబడి ఉన్నాడు. సూర్య, కోహ్లీ సాధించలేకపోత మాత్రం సాయి సుదర్శనదే ఆరెంజ్ క్యాప్ అవుతుంది. ఇక పర్పుల్ క్యాప్ రేస్‌లో నలుగురు పోటీ పడుతున్నారు. గుజరాత్ ఆటగాడు ప్రసిద్ధ్ కృషన 15 మ్యాచ్‌ల్లో 25 వికెట్లు తీశాడు. గుజరాత్ ఎలిమినేట్ అయిపోయింది. ప్రసిద్ధ్ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్ నూర్ అహ్మద్ (24) ఉన్నాడు. ఈ జట్టు లీగ్ స్టేజ్‌కే పరిమితమైంది. వీరి తర్వాత జోష్ హేజిల్ వుడ్ (21), ట్రెంట్ బౌల్ట్ (21), సాయి కిషోర్ (19), జస్‌ప్రీత్ బుమ్రా (18), అర్షదీప్ (18) ఉన్నారు. కిషోర్ గుజరాత్ బౌలర్ కావడంతో అతడికి అవకాశాలు లేవు. రాయల్ ఛాలెంజర్స్‌కు ఫైనల్స్ ఉంది. జోష్ మరో నాలుగు వికెట్లు తీస్తే ముందుకు దూసుకెళతాడు.

# నార్వే చెస్‌లో గుకేష్ ఓటమి

## ముందంజలో అర్జున్, హంపీ, వైశాలి

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్-2025లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ టై బ్రేక్‌లో ఓడిపోయాడు. ఎరిగైసి అర్జున్ నకమురాను చిత్తు చేయగా, మహిళల విభాగంలో కోనేరు హంపి ముందంజలో ఉంది. టోర్నమెంట్‌లోని అన్ని బోర్డుల్లో ఆదివారం జరిగిన అన్ని బోర్డుల్లో ఉత్కంఠ భరితమైన ఆటను ప్రదర్శించిన నేపథ్యంలో ఓపెన్ విభాగంలోని మూడు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. అయితే ఒక దశలో ప్రతిష్టంభన ఏర్పడిన పరిస్థితుల్లో దాన్ని ఛేదించడానికి ఆర్మగెడాన్ టై బ్రేక్‌ను వర్తింప చేశారు.



భారత్ మాస్టర్ గుకేష్ రోలర్-కోస్టర్ రైడ్ కొనసాగగా, ఆర్మగెడాన్ టై బ్రేక్‌లో ఓటమి పాలయ్యాడు. దీంతో అతడు టై 5వ స్థానానికి పడిపోయాడు. ఆ మ్యాచ్‌లో, చైనా గ్రాండ్ మాస్టర్ వీ యి మిడిల్ గేమ్‌లో గెలుస్తుండగా, నల్ల పావులతో ఆడుతున్న గుకేష్ ఎండ్ గేమ్‌లో ఆధిక్యంలో ఉన్నాడు. కానీ చాలా అనిశ్చితి తర్వాత క్లాసికల్ గేమ్ చివరికి ప్రతిష్టంభనలో ముగిసింది. చైనాకు చెందిన వెయ్ యి 5.5 పాయింట్లు సాధించగా, గుకేష్ 5.5 పాయింట్లతో సమం చేసినా, టై బ్రేక్‌లో ఓటమి చెందాడు. ఇక మరో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ అమెరికన్ ప్రపంచ నంబర్ 2 హికారు నకమురాను ఓడించి నార్వే చెస్ టోర్నమెంట్‌లో తన నాల్గవ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ కూడా తన ప్రతిభను కొనసాగించాడు, మరో అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాపై టైబ్రేక్ విజయం సాధించిన తర్వాత అతని పాయింట్ల సంఖ్య 9.5కి చేరుకుంది. ఇక మహిళల విభాగంలో, రెండుసార్లు ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చైనాకు చెందిన లీ టింగ్జీపై టైబ్రేక్ విజయం తర్వాత 8.5 పాయింట్లతో ఆధిక్యంలోకి వెళ్లగా, ఆర్. వైశాలి ఇరానియన్‌స్పానిష్ క్రీడాకారిణి సారా ఖాడెమ్‌పై నిర్ణయాత్మక విజయం సాధించి మూడు పాయింట్లు సాధించి 6.5 పాయింట్లతో నాల్గవ స్థానానికి చేరుకుంది.

# భారత్ భారీ స్కోరు

## ఇంగ్లండ్‌పై 557 పరుగులు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన అనధికారిక టెస్ట్‌లో రెండో రోజు భారత్ ఎ తొలి ఇన్నింగ్స్‌లో 125.1 ఓవర్లలో 557 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. సెయింట్ లారెన్స్ మైదానంలో తొలి రోజు ప్రారంభంలో, భారత ఎ జట్టు కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ (8) ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ జోష్ హల్ చేతిలో చిక్కుకున్నాడు. యశస్వి జైస్వాల్ (24) కూడా పెవిలియన్ వైపు వెళుతుండగా లైన్ దాటడానికి ప్రయత్నిస్తూ ఎడ్డీ జాక్ బౌలింగ్‌లో క్యాచ్ పట్టాడు. సర్ఫరాజ్ 119 బంతుల్లో 92 పరుగులు చేసి రాణించాడు. ఇక రెండవ రోజు వికెట్ కీపర్ బ్యాటర్ అజీత్ సింగ్ డేల్ చేతిలో పరాజయం పాలయ్యే ముందు, 120 బంతుల్లో 94 పరుగులు చేసిన వైస్ కెప్టెన్ ధ్రువ్ జురెల్ తో కలిసి నాయర్ 195 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా పంచుకున్నాడు. నితీష్ కుమార్ (5) షార్ట్ డెలివరీని డ్రైవ్ చేయడానికి



ప్రయత్నిస్తూ విఫలమై జాక్ ఇన్నింగ్స్‌లో రెండవ వికెట్ అయ్యాడు. ఇక 186 పరుగులతో నాటౌట్ గా తిరిగి బ్యాటింగ్ ప్రారంభించిన నాయర్, ఎడ్డీ జాక్ ను లెగ్‌సైడ్ ద్వారా స్వివెల్ పుల్ చేసి తన నాల్గవ ఫస్ట్ క్లాస్ డబుల్ సెంచరీని సాధించాడు, జమాన్ అఖ్తర్ బంతిని తన ఇన్సైడ్ ఎడ్జ్ ద్వారా క్లిప్ చేయడంతో అతను వెంటనే నిష్క్రమించాడు. శార్దూల్ ఠాకూర్ నాలుగు బౌండరీలతో 27 పరుగులు చేసి అఖ్తర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. హర్ష్ దుబే (32), అన్షుల్ కాంబోజ్ (23) లంచ్ సమయానికి భారత స్కోరును 7 వికెట్లకు 533 పరుగులకు చేర్చారు. జోష్ హల్‌ను జేమ్స్ రెవ్ బౌలింగ్‌లో బౌలింగ్‌లో బౌలింగ్‌లో పడగొట్టే ముందు హర్ష్ దుబే (32) భారత్ స్కోరును 533 పరుగులకు పెంచాడు. హర్షిత్ రాణా (16) కొన్ని ట్రిక్కులు చేసి రెహాన్ అహ్మద్‌ను రెండు సిక్సర్లు కొట్టాడు, కాంబోజ్ కూడా ఒక సిక్సర్ కొట్టి రెహాన్ బౌలింగ్‌లో చిక్కుకున్నాడు. అఖ్తర్ తన మూడో వికెట్‌తో భారత ఇన్నింగ్స్‌ను ముగించాడు.



# వచ్చే ఐదేళ్లలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## అదానీ చైర్మన్ గౌతమ్ అదానీ వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఆదానిగ్రూప్ రానున్న ఐదేళ్లలో విభిన్న రంగాల్లో 15 నుంచి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులుపెట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే పటిష్టమైన బ్యాలెన్స్ షీట్ కొనసాగిస్తుండటంతో మరిన్ని రంగాల్లో పెట్టుబడులు పెంచాలని ఛైర్మన్ గౌతమ్ ఆదాని వెల్లడించారు. సమగ్రపరిశీలన తర్వాత కొనుగోళ్లు చేస్తున్నప్పటికీ ఎలాంటి అడ్డంకులు లేకుండా మరింత ముందుకువెళతామన్నారు. గ్రూప్‌ఫ్లాగ్‌షిప్ కంపెనీ ఆదాని ఎంటర్‌ప్రైజెస్ వార్షిక నివేదిక విడుదలసందర్భంగా గౌతమ్ ఆదాని ప్రసంగించారు. వాటాదారులే మాకు బలమని వారి అభ్యున్నతి శ్రేయస్సుతోనే గ్రూప్‌ముందుకు పోతుందన్నారు. అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్, యుఎస్‌ఎస్ఇసిసంస్థల ఆదాని గ్రీన్ ఎనర్జీపై చేసిన ఆరోపణలపై స్పందించిన గౌతమ్ ఆదాని ఇదేమీ కొత్తకాదని, ఇదే చివరి సమస్యకూడా కాదని, తరచూగా ఇలాంటి ఆరోపణలు వస్తూనే ఉన్నాయన్నారు. సవాల్లు ఎదురవుతున్నకొద్దీ మరింత బలవంతులవుతామని, ఆదానిగ్రూప్‌లో ఏ ఒక్కటికూడా విదేశీ అవినీతి కార్యాకలాపాల చట్టాన్ని ఉల్లంఘించలేదని, న్యాయవ్యవస్థను ఉల్లంఘించలేదని ఆదాని స్పష్టంచేసారు. మా ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా ఉంటాయని, ఎలాంటి ఉల్లంఘనలకు తావులేదన్నారు. నౌకాశ్రయాలనుంచి ఎయిర్‌పోర్టులు, పునరుత్పత్తి విద్యుత్, డేటా సెంటర్లు, రక్షణరంగ ఉత్పత్తి, సిటీగ్యాస్‌లవరకూ విస్తరించిన కంపెనీ రానున్న రెండేళ్లలో మరింత విస్తరణ జరుగుతుందన్నారు.

# టాప్‌గేర్‌లో మహీంద్ర ఎస్‌యువి సేల్స్

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఆటోమొబైల్ విక్రయాలు కొన్ని కంపెనీలు తగ్గితే మరికొన్ని కంపెనీలుమేనెలలో సేల్స్ పెంచుకోగలిగాయి. మహీంద్ర ఎస్‌యువి సేల్స్ 21శాతంపెరిగితే టాటా మోటార్స్ 10శాతం క్షీణించింది. అలాగే కియా సేల్స్ మేనెలలో పెరిగాయి. కారెన్స్ క్లావిస్ లాంచింగ్‌తో 22,315 యూనిట్లు విక్రయించింది. ఇక టివిఎస్ మోటార్‌కంపెనీ సేల్స్ 50శాతంపెరిగాయి. ఈవి సేల్స్ గణనీయంగా పెరిగినట్లుచెన్నై కంపెనీ ప్రకటించింది. టూవీలర్లు, త్రీవీలర్లు పెట్రోడీజిల్‌తో పాటు ఈవీలు కూడా పెరిగాయి. మొత్తం 4,31,275 యూనిట్లు అమ్మకాలు జరిగాయి. భారత్‌లో 3.13 లక్షలు విక్రయిస్తే ఎగుమతులు 1,18,437 యూనిట్లవరకూ పెరిగాయి. టూవీలర్లపరంగా మొత్తం 16శాతంపెరిగింది. 4,16,166 యూనిట్లు విక్రయించింది. 1,06,879 యూనిట్లు ఎగుమ తులు జరిగాయి. టయోటా కిర్లోస్కర్ యూనిట్లు22%పెరిగాయి. 30,864యూనిట్లు విక్రయిం చింది. ఇన్నోవ తయారీ కంపెనీ డీలర్‌షిప్‌లకు 29,280 యూనిట్లు పంపిణీచేసింది. ఇక టాటా సేల్స్ చూస్తే పడిపోయాయి. 8.6శాతం క్షీణించి 70,187 యూనిట్లకు చేరాయి. మొత్తంభారత్‌లో పదిశాతం తగ్గి 67,429 యూనిట్లు అమ్ముడుపోయాయి. సివి సేల్స్ ఐదుశాతం తగ్గి 28,147 యూనిట్లుకాగా మొత్తం ప్యాసింజర్‌వాహనాలు11శాతం క్షీణించి 42,040 యూనిట్లకుపడిపోయిం ది. మొత్తం ఈవీ అమ్మకాలు రెండుశాం క్షీణించి 5685 యూనిట్లకు క్షీణించింది. ఇక వమీంద్ర ఆటోమొబైల్స్ ఎస్‌యువిలు 21శాతంపెరిగి 52,431 యూనిట్లు విక్రయిస్తే ఎల్‌సీవీ వాహనాలు 8శాతంపెరిగి 21,391 యూనిట్లకు చేరింది.



# రూ.2.01 లక్షలకోట్లకు చేరిన జిఎస్టీ వసూళ్లు

**న్యూఢిల్లీ, జూన్ 1:** జీఎస్టీ స్థూల వసూళ్లు 16.4 శాతం పెరిగి మే నెలలో రూ.2.01 ట్రిలియన్లకు చేరుకున్నాయి. ఆదివారం విడుదల చేసిన ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు తర్వాత ఇది జరిగింది, ఆ ఆదాయం రూ.2.37 ట్రిలియన్లకు చేరుకుంది. మే నెలలో, దేశీయ లావాదేవీల నుండి స్థూల ఆదాయం 13.7 శాతం పెరిగి దాదాపు రూ.1.50 ట్రిలియన్లకు చేరుకుంది, దిగుమతుల నుండి జీఎస్టీ ఆదాయం 25.2 శాతం పెరిగి రూ.51,266 కోట్లకు చేరుకుంది. మే నెలలో, స్థూల కేంద్ర జీఎస్టీ ఆదాయాలు రూ.35,434 కోట్లు, రాష్ట్ర జీఎస్టీఆదాయాలు రూ.43,902 కోట్లు మరియు ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ దాదాపు రూ.1.09 ట్రిలియన్లు. సెస్ నుండి ఆదాయం రూ.12,879 కోట్లు. మే, 2024లో, వసూళ్లు రూ.1,72,739 కోట్లు. వస్తువులు మరియు సేవల పన్ను, జీఎస్టీ కౌన్సిల్ తదుపరి సమావేశంలో రేటు హేతుబద్ధీకరణ అంశాన్ని చేపట్టనుంది ప్రభుత్వానికి జీవితేతర బీమా సంస్థలుఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు లెవీని కాకుండా, రెట్రోస్పెక్టివ్ 28!! బిలీగిని వ్యతిరేకిస్తున్నాయి. ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు లెవీని కాకుండా, రెట్రోస్పెక్టివ్ 28% జీఎస్టీని వ్యతిరేకిస్తున్నాయి జీఎస్టీ రిజిస్ట్రేషన్‌ను సరళీకృతం చేయడానికి, అధికారిక ఓవర్‌రీచ్‌ను





అరికట్టడానికి కొత్త నియమాలను జారీ చేసింది. అదే సమయంలో, ఈ నెలలో మొత్తం వాపసులు 4 శాతం తగ్గి రూ. 27,210 కోట్లకు చేరుకున్నాయి. నికర జీఎస్టీ మాప్అప్ దాదాపు రూ. 1.74 ట్రిలియన్లు, ఇది సంవత్సరానికి 20.4 శాతం వృద్ధి. రాష్ట్రాల వారీగా జీఎస్టీ వసూళ్ల పెరుగుదలలో విస్తృత వైవిధ్యాలకు ప్రతి రాష్ట్రంలో ముఖ్యమైన రంగాలలో సమగ్ర విశ్లేషణ అవసరమని డెలాయిట్ ఇండియా భాగస్వామి మణి అన్నారు. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తమిళనాడు వంటి పెద్ద రాష్ట్రాలు 17 శాతం నుండి 25 శాతం వరకు వసూళ్ల పెరుగుదలను నివేదించగా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి పెద్ద రాష్ట్రాలు 6 శాతం వరకు వసూళ్ల పెరుగుదలను నివేదించాయి.





# పది భారీ కంపెనీల్లో ఎల్ఐసి ఎంక్యాప్ టాప్!

**ముంబయి,జూన్ 1:** దేశంలోని టాప్ పది కంపెనీల టర్నోవర్ గత వారంలో భారీగా పెరిగింది. మొత్తం పది కంపెనీల టర్నోవర్ 1,01,369.5 కోట్లకు పెరిగినట్లు మార్కెట్‌నిపుణుల అంచనా. వీటిలోజీవితభీమా కార్పొరేషన్ అత్యంత భారీ ఎత్తున లాభపడింది. ఈక్విటీమార్కెట్లలో మందగమనం ఉన్నప్పటికీ కంపెనీలు మాత్రం టర్నోవర్ పెంచుకోగలిగాయి. గత వారం బిఎస్ఇ బెంచ్‌మార్క్ సూచీ 270.7 పాయింట్లు క్షీణించిన సంగతి తెలిసిందే. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్; భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎల్ఐసిలు తమ మార్కెట్ విలువలపరంగా భారీగాపెరిగాయి. ఇక పోతే రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఐసిఐసిఐబ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్‌ఫైనాన్స్, హిందూస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సంస్థలు సమిష్టిగా 34,852.35 కోట్ల రూపాయలు నష్టపోయాయి. టాప్ పదికంపెనీల్లో ఎల్ఐసి టర్నోవర్ 59,233.61 కోట్లుపెరిగి 6,03,120.16 కోట్లకు చేరింది. భారతీయ స్టేట్‌బ్యాంకు 19,589 కోట్లుపెరిగి 7,25,036.13కోట్లకు చేరింది. ఇక భారతి ఎయిర్‌టెల్ ఎంకాప్ 14,084.2 కోట్లుపెరిగి 10,58,766.92 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు 8462.15కోట్లుపెరిగి 14,89,185.62 కోట్లకు చేరింది. ఇక క్షీణించిన మార్కెట్ విలువల్లో కంపెనీలు టిసిఎస్ ఎంకాప్ 17,909.53కోట్లు క్షీణించి 12,53,486.42కోట్లకు తగ్గింది. రిలయన్స్ 7645.85 కోట్లు క్షీణించి 19,22,693.71 కోట్లుగా నిలిచింది. బజాజ్‌ఫైనాన్స్ 4061.05 కోట్లు క్షీణించి 5,70,146.49 కోట్లకు చేరుకుంది. అలాగే ఐసిఐసిఐబ్యాంకు 2605.81 కోట్లు క్షీణించి 10,31,262.20 కోట్లకు ఎంకాప్‌చేరినట్లు తేలింది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్‌సంస్థ 1973.66కోట్లు క్షీణించి 5,52,001.22కోట్లకు ఎంకాప్ నమోదయింది. ఇక ఇన్ఫోసిస్ కూడా 656.45కోట్లు తగ్గి 6,49,220.46 కోట్లకు చేరింది. ఇక అత్యంత విలువైన కంపెనీలుగా రిలయన్స్ ఇప్పటికీ టాప్‌లోనే ఉంది.

# మూడు విదేశీ ఏజెన్సీలతో 'ఇండిగో' ఒప్పందం





**ముంబయి, జూన్ 1:** భారత్ అతిపెద్ద ఎయిర్‌లైన్స్ సంస్థ ఇండిగో ఆదివారం ఎయిర్‌ఫ్రాన్స్ అలయన్స్ తో ఒప్పందంచేసుకున్నట్లు ప్రకటించింది. వీటితోపాటే వర్జిన్ అట్లాంటిక్, డెల్టా ఎయిర్‌లైన్స్ తో కూడా ఒప్పందాలుచేసుకున్నట్లు తెలిపింది. ఉత్తర అమెరికా, యూరోప్, బ్రిటన్ ప్రాంతాల్లో లాంగ్ హాల్ సేవలకోసం ఈ ఒప్పందాలుచేసుకున్నామని వివరించింది. దేశంలో ఇప్పటికే విస్తృత నెట్‌వర్క్ ఉన్న ఇండిగో ఇపుడు విదేశీ ఒప్పందాలతో మరింత విస్తరణదిశగా వెళుతోంది. భాగస్వామ్యం పూర్తయితే ఇండిగో తన సొంతపేరుపైనే విమానాలు అమ్మేస్థితికి వస్తుంది. విదేశాల్లో తమ భాగస్వాములు నిర్వహించే వాటిని తన సొంతబ్రాండ్‌పేరుపైనే లావాదేవీలు నిర్వహించేందుకు వీలు కలుగుతుంది. ఆమ్‌స్టర్‌డామ్, మాంచెస్టర్‌లతోపాటు యూరోప్, ఉత్తర అమెరికాలకు ఎంపికచేసిన విమానసర్వీసులు కూడా కొనసాగుతాయి. ప్రస్తుతం ఎయిర్‌ఫ్రాన్స్ కెఎల్‌ఎం, వర్జిన్ అట్లాంటిక్, డెల్టా భాగస్వామ్యంతో కొనసాగుతోంది. అమెరికా విమానసంస్థ డెల్టా కరోనా మహమ్మారి కాలంనుంచి కూడా భారత్‌కు సర్వీసులు నడపడంలేదు. కంపెనీ సిఇఒ ఇటీవల ఢిల్లీలోజరిగిన సదస్సులో మాట్లాడుతూ డెల్టా డైరెక్ట్ సర్వీసులును భారత్‌కు ప్రారంభిస్తుందని, వచ్చే రెండేళ్లలోనే అమెరికానుంచి నేరుగాభారత్‌కు విమానసర్వీసులు నడుపుతామని ప్రకటించారు. అంతేకాకుండా డెల్టా నాన్‌స్టాప్ విమానసర్వీసులను అట్లాంటానుంచి ఢిల్లీకి నడిపేందుకు యోచనచేస్తోంది. అయితే ఇందుకు భారత్ ప్రభుత్వం ఆమోదం రావాల్సి ఉంది. ఎయిర్‌ప్యాసింజర్ల మార్కెట్‌లో భారత్‌మూడో అతిపెద్ద దేశంగా ఉంది. దేశంలోకూడా తన ఏవియేషన్‌రంగాన్ని శరవేగంగా విస్తరిస్తోంది.





# భారత్ మార్కెట్‌పైనే బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఫోకస్

**న్యూఢిల్లీ, జూన్ 1:** వందేళ్లనుంచి భారత్‌కు సర్వీసులు నడుపుతున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ మరింత విస్తరణదిశగా వెళుతోంది. అలాగే భారత్‌నుంచి కార్గో రంగంలో కూడా మరింత విస్తరించేందుకు నిర్ణయించింది. భారత్ బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంద్వారా బ్రిటిష్ ఎయిర్‌లైన్స్ భారత్‌లోని అవకాశాలను అందిపుచ్చుకోవాలనిచూస్తోంది. కంపెనీ సిఇఒ సీన్ డోయెల్ మాట్లాడుతూ ప్రస్తుతం వారంలో 56 సర్వీసులు నేరుగా బ్రిటన్‌కు నడుపుతోంది. ఐదు భారత్‌నగరాలనుంచి నడుస్తున్నాయి. వారానికి మూడు సర్వీసులు ముంబయినుంచి, ఢిల్లీనుంచి రెండు రోజువారి సర్వీసులు నడుపుతుండగా చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లనుంచి ప్రతిరోజూ విమానసర్వీసులు వెళుతున్నాయి. బ్రిటిష్ ఎయిర్‌వేస్‌కు భారత్ అతిముఖ్యమైన మార్కెట్ అన్నారు. రానున్నరోజుల్లో మరిన్ని రూట్లు పెంచుకుంటామని, విమానసర్వీసులు కూడా పెంచుకుంటామని ధీమా వ్యక్తంచేసారు. ముంబయి లండన్ హీత్రో రూట్‌లో ఫస్ట్‌క్లాస్ సీట్లను ఈ ఏడాది అక్టోబరునుంచి ప్రారంభిస్తోంది. ఐదేళ్ల విరామం తర్వాత మళ్లీప్రారంభించనున్నది. బ్రిటిష్ ఎయిర్‌వేస్ తరపున భారత్‌లో 2500 మందిపనిచేస్తున్నారని, అమెరికా బయట మాకు భారత్ అతిపెద్ద మార్కెట్ అని డోయెల్ అన్నారు. వచ్చే దశాబ్దకాలంలో ట్రావెల్ డిమాండ్ రెట్టింపు అవుతుందని, భారత్‌లో మరింత వేగంగా పెరుగుతోందని ఆయన అంచనావేసారు. మధ్యతరగతి ప్రజలు కూడా విమానప్రయాణాలవైపే ఎక్కువ మొగ్గుచూపుతున్నందున విమానయాన మార్కెట్ టర్నోవర్ మరింత విస్తరిస్తుందని అన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14